www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
మంగళవారం
26-11-2024
సంపుటి : 01 | సంచిక : 204 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

V3 NEWS

డా॥ కాచం సత్యనారాయణ
CMD

మేం కేసీఆర్ తయారు చేసిన దళం..

## భయపడే ప్రసక్తే లేదు

- బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు..
- కొడంగల్ రైతుల బాధలు వినే ఓపిక, తీరిక సీఎంకు లేవు
- మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు
- రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారు
- తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడు
- మానుకోట మహాధర్నాలో సీఎం రేవంత్ పై కేటీఆర్ విమర్శలు



2

రూ.100 కోట్ల విరాళాన్ని

## తిరస్కరిస్తున్నాం

- ఇప్పటికే వద్దని లేఖ రాశాం
- అదానీ వివాదంతో మాకు సంబంధం లేదు
- అనవసర వివాదాల్లోకి ప్రభుత్వాన్ని లాగొద్దు
- అవసరమైతే ఢిల్లీకి ఎన్నిసార్లైనా వెళ్తాం
- జైలుకెళ్లాలని కేటీఆర్ తహతహలాడుతున్నారు..
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

2





భారత రాజ్యాంగం

# @75 ఏళ్లు

## ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు

- ఏడాదంతా 'హమారా సంవిధాన్, హమారా సమ్మాన్ వేడుకలు..
- వేడుకల్లో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం నిర్వహించనున్నాం
- నగరాలు, గ్రామాలు, పాఠశాలల్లో రాజ్యాంగ ప్రవేశికను సామూహికంగా చదివించే కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నాం
- కేంద్ర సాంస్కృతిక శాఖ వెల్లడి
- రాజ్యాంగ దినోత్సవం పార్లమెంటులో జరుపుకునే వేడుక మాత్రమే కాదు
- దేశం మొత్తం జరుపుకోవాల్సిన పండుగః కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు
- సంవిధాన్ యాత్ర ప్రారంభించిన కేంద్రమంత్రి కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్
- రాజ్యాంగంలోని ప్రాథమిక స్ఫూర్తి, శక్తి ప్రజలకు చేరేలా
- రాష్ట్రపతి రాజ్యాంగ పీఠికను పఠిస్తారుః లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా
- రాజ్యాంగం ప్రవేశిక అంశంపై కీలక తీర్పునిచ్చిన సుప్రీం కోర్టు

2

ప్రజాస్వామ్య విలువలు పాటిస్తూ సామాజిక న్యాయం, సమానత్వాలే మూల స్తంభాలుగా భారత రాజ్యాంగం ఎంతో కీర్తి గడించింది. భిన్నత్వంలో ఏకత్వం సాధించేందుకు రాజ్యాంగ నిర్మాతలు అనుసరించిన మార్గాలు ప్రజాస్వామ్య విలువల పట్ల చూపిన విశ్వాసమే అందుకు నిదర్శనం. పరిపాలన విధానాన్ని సులభతరం చేయడంలో దీనిదే కీలక భూమిక. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏడాదంతా 'హమారా సంవిధాన్, హమారా సమ్మాన్ వేడుకలు కేంద్రం ప్రకటించింది. నేడు పార్లమెంటులో జరిగే వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్నారు.ఈ సందర్భంగా స్మారక నాణం, పోస్టల్ స్టాంప్‌తో పాటు 'మేకింగ్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్: ఏ గ్లింప్స్', 'మేకింగ్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ అండ్ ఇట్స్ గ్లోరియెస్ జర్నీ' అనే రెండు పుస్తకాలను విడుదల చేయనున్నారు.

ఈ పార్లమెంట్ సమావేశాలు

## ఎంతో కీలకం

- ఫలవంతమైన చర్చలు జరగాలి
- కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు
- గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి
- ప్రధాని నరేంద్ర మోదీ


9



## రూ.1435 కోట్లతో పాన్ 2.0 ప్రాజెక్టు..

- రూ.2750 కోట్లతో అటల్ ఇన్నోవేషన్ మిషన్
- రూ.2481 కోట్లతో 'ప్రకృతి వ్యవసాయంపై జాతీయ మిషన్'
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు
- వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

3



## జీహెచ్‌ఎంసీలో హౌసింగ్ సొసైటీలకు షాక్..

భూకేటాయింపులు రద్దు చేసిన సుప్రీంకోర్టు

ప్రభుత్వానికి సొసైటీలు కట్టిన డబ్బులు వెనక్కి ఇవ్వాలని ఆదేశం

**విశ్వంభర, హైదరాబాద్:**

అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇళ్ల స్థలాలు కేటాయించింది. అయితే, తాజాగా జీహెచ్ఎంసీ పరిధిలోని ఫఅన్ని సొసైటీల భూ కేటాయింపులను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా తీర్పునిచ్చింది.

మిగతా2లో...



ఆర్థిక క్రమశిక్షణతో

## ఒక్కో హామీ నెరవేరుస్తున్నాం

- ప్రతిదీ రాజకీయంగా ఆలోచిస్తే ప్రజాస్వామ్యం మనుగడకే ప్రమాదం
- బీఆర్ఎస్, బీజేపీ ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీలా వ్యవహరిస్తున్నాయి
- మంత్రి పొన్నం ప్రభాకర్

2



మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 107 | ₹ 129 |
| స్కిన్‌తో | స్కిన్‌లెస్ |
| ₹ 187 | ₹ 213 |

అదానీతో కుమ్మక్కైన

## జగన్‌పై చర్యలేవీ?

- విద్యుత్ ఒప్పందాల్లో ముడుపుల వ్యవహారం అతిపెద్ద కుంభకోణం
- వాటిని రద్దు చేయాలి
- సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

3




కాళేశ్వరం ప్రాజెక్టు పనుల

## రికార్డులు స్వాధీనం..

ఇంజినీర్లను విచారించిన కమిషన్

అసంతృప్తి వ్యక్తం చేసిన జస్టిస్ పీసీఘోష్ కమిషన్

2



పట్నం నరేందర్‌రెడ్డి పిటిషన్‌పై

## ముగిసిన వాదనలు..

తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు



**విశ్వంభర, హైదరాబాద్:** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. లగచర్ల దాడి ఘటనలో బొంరాస్‌పేట పోలీసులు 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని నరేందర్ రెడ్డి ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో వాదనల సందర్భంగా ఒకే సంఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయొద్దన్న సుప్రీంకోర్టు తీర్పులను పిటిషనర్ తరపు న్యాయవాది ప్రస్తావించారు. కేసులకు సంబంధించిన వివరాలను ఏఏజీ రజనీకాంత్ కోర్టుకు తెలిపారు. దాడి ఆధారంగా పోలీసులు వేర్వేరు కేసులు నమోదు చేశారని చెప్పారు. ఇరువైపుల వాదనలు ముగియడంతో.. హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

## జీహెచ్ఎంసీలో హౌసింగ్ సొసైటీలకు షాక్..

(మొదటి పేజీ తరువాయి)

**ప్రభుత్వానికి సొసైటీలు కట్టిన డబ్బులు వెనక్కి ఇవ్వాలి..**

జీహెచ్ఎంసీ పరిధిలోని హౌసింగ్ సొసైటీలకు ప్రస్తుత, గత ప్రభుత్వాలు భూ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఆ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. భూ కేటాయింపులను రద్దు చేస్తూ తుది తీర్పును వెలువరించింది. ప్రభుత్వానికి సొసైటీలు కట్టిన డబ్బులు వెనక్కి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో భూకేటాయింపులపై సందిగ్ధత నెలకొంది.

**హౌసింగ్ సొసైటీలు పొందిన భూముల విషయమై సందిగ్ధత..**

జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ (మ్యాక్) హౌసింగ్ సొసైటీ ప్రతినిధులకు పేట్‌బషీరాబాద్‌లోని 38 ఎకరాల భూమికి రేవంత్ ప్రభుత్వం కేటాయించింది. సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్ అందజేశారు. ఉమ్మడి ఏపీలో సీఎం వైఎస్సార్ హయాంలో జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టుల మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీకి ఇళ్ల స్థలాల కోసం 70 ఎకరాల భూమిని కేటాయించారు. అయితే 2008 మార్చిలో నిజాంపేట్‌లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్‌లో 38 ఎకరాలను జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయించారు. కాగా నిజాంపేటలోని 32 ఎకరాల స్థలం సొసైటీ ఆధీనంలో ఉండగా.. పేట్‌బషీరాబాద్‌లోని 38 ఎకరాలకు సంబంధించిన ఇండ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి అర్హులైన వారికి అందజేశారు. అయితే తాజాగా వెలువడిన సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హౌసింగ్ సొసైటీలు పొందిన ఈ భూముల విషయమై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## భారత రాజ్యాంగం@75 ఏళ్లు

**ఢిల్లీ:** భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసింది కేంద్రం. అందులో రాజ్యాంగ పరిషత్ చర్చలు, నివేదికలు అందుబాటులో ఉంటాయని కేంద్ర సాంస్కృతిక శాఖ పేర్కొంది. నవంబర్ 26 నుంచి ఏడాది పొడవునా వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. అయితే మంగళవారం పాత పార్లమెంటు భవనంలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో జరిగే 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షత వహించనున్నట్లు తెలిపింది.మంగళవారం నుంచి ఏడాది పొడవునా జరిగే వేడుకల్లో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కేంద్ర సాంస్కృతిక శాఖ వెల్లడించింది. ఈ మేరకు నగరాలు, గ్రామాలు, పాఠశాలల్లో రాజ్యాంగ ప్రవేశికను సామూహికంగా చదివించే కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది.

**దేశం మొత్తం జరుపుకోవాల్సిన పండుగ..**

నవంబర్ 26న జరిగే రాజ్యాంగ దినోత్సవం కేవలం పార్లమెంటులో జరుపుకునే వేడుక మాత్రమే కాదని, ఇది దేశం మొత్తం జరుపుకోవాల్సిన పండుగని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవించే వ్యక్తులుగా అందులోని విషయాలను దేశ ప్రజల ముందుకు తీసుకువస్తున్నామన్నారు. మంగళవారం రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించనున్నట్లు కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

**స్మారక నాణం, పోస్టల్ స్టాంప్ విడుదల..**

పాత పార్లమెంట్ (సంవిధాన్ సదన్) భవనంలోని సెంట్రల్ హాల్‌లో జరగనున్న ఈ వేడుకకు రాష్ట్రపతి ముర్ము, ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా స్మారక నాణం, పోస్టల్ స్టాంప్‌తో పాటు 'మేకింగ్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్: ఏ గ్లింప్స్', 'మేకింగ్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ అండ్ ఇట్స్ గ్లోరియెస్ జర్నీ' అనే రెండు పుస్తకాలను విడుదల చేయనున్నారు.

**రాజ్యాంగం ప్రవేశిక అంశంపై సుప్రీం కోర్టు కీలక తీర్పు..**


మరోవైపు, రాజ్యాంగ ప్రవేశిక అంశంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలగించాలని దాఖలైన పిటిషన్లను సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం కొట్టివేసింది. రాజ్యాంగ పీఠికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాల్ చేస్తూ బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి తదితరులు పిటిషన్లు వేశారు. ఆ సవరణపై పార్లమెంట్‌లో చర్చ జరగలేదని వాదించారు. ఎమర్జెన్సీ సమయంలో చేసిన ఆ సవరణల చట్టబద్ధతను పిటిషన్‌లో ప్రశ్నించారు. వాదనలు విన్న సుప్రీంకోర్టు నవంబర్ 22న తీర్పు రిజర్వ్ చేసి, తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేసింది. ఆ పదాలకు వివిధ వివరణలు న్నాయని, వేర్వేరుగా అన్వయించుకుంటున్నారని గత విచారణలో సుప్రీం అభిప్రాయపడింది. సోషలిజం అంటే అందరికీ సమాన అవకాశాలు ఉండాలని. సమానత్వాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపింది. దాన్ని మరో రకంగా చూడకూడదని హితవు పలికింది. సెక్యులర్ అనే పదం అంతేనని పేర్కొంది.

**ఘనంగా 'హమారా సంవిధాన్, హమారా సమ్మాన్ వేడుకలు..**

భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర మంత్రులు సోమవారం "సంవిధాన్ యాత్ర" ప్రారంభించారు.రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్లు పూర్తవుతుందని, అందుకే 'హమారా సంవిధాన్, హమారా సమ్మాన్' వేడుకలు జరుపుకుంటున్నామని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. "జాతి అభివృద్ధి కోసం యువత ఏకం కావాలని నేను కోరుకుంటున్నాను" అని ఆయన అన్నారు."మేము 75 సంవత్సరాలు (రాజ్యాంగం ఏర్పడి) పూర్తి చేసుకుంటున్నందున మేము ఈ సంవిధాన్ యాత్రను చేపడుతున్నాము" అని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఓ జాతీయ మీడియా కి చెప్పారు.

**భారతదేశ ప్రజాస్వామ్యం కూడా బలపడింది:**
**లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా**

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, "మేము నవంబర్ 26న మన రాజ్యాంగాన్ని ఆమోదించాము, బాబాసాహెబ్ అంబేద్కర్ , మన రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తుల త్యాగం ,అంకితభావాన్ని స్మరించుకునే రోజు. ప్రజాస్వామ్యం యొక్క 75 ఏళ్ల ప్రయాణంలో, భారతదేశ ప్రజాస్వామ్యం కూడా బలపడింది ,రాజ్యాంగం యొక్క ప్రాథమిక స్ఫూర్తి నుండి ప్రజాస్వామ్యం మనకు వచ్చింది.రాష్ట్రపతి నేతృత్వంలో నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, రాజ్యాంగం పట్ల మన కృతజ్ఞతలు తెలిపేందుకు, రాజ్యాంగంలోని ప్రాథమిక స్ఫూర్తి, శక్తి ప్రజలకు చేరేలా రాష్ట్రపతి రాజ్యాంగ పీఠికను పఠిస్తారని ఆయన తెలిపారు. . ఈ రాజ్యాంగ దినోత్సవం ఒక సామూహిక ఉద్యమంగా మారుతుందని, మనమందరం రాజ్యాంగానికి మరియు దానికి సహకరించిన వ్యక్తులకు మా కృతజ్ఞతలు తెలుపుతామని నేను ఆశిస్తున్నాను. రాజ్యాంగం యొక్క ప్రాథమిక విధులు మరియు బాధ్యతలను ముందుకు తీసుకువెళ్లడం ద్వారా, మన కల 'విక్షిత్ భారత్'ను కూడా సాకారం చేస్తాం..."




---

### మేం కేసీఆర్ తయారు చేసిన దళం..

# భయపడే ప్రసక్తే లేదు

**విశ్వంభర, మానుకోట:** ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు.





**బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు**
**ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు..**

లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు.

ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మేం కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదు.. కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు కరెంట్ టైమ్ వస్తుండే అని కేటీఆర్ తెలిపారు. అదే రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొట్టిండని.. పింఛన్ పెంచలేదని.. బోనస్ బోగస్ అయ్యిందని తెలిపారు. ఆడబిడ్డలకు మహాలక్ష్మి స్కీం రాలేదని అన్నారు. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు.నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే...లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.

**తెలంగాణ భవిష్యత్ ఆశాజ్యోతి కేటీఆర్ ..**

తెలంగాణ భవిష్యత్ ఆశాజ్యోతి కేటీఆర్ అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గిరిజనుల్లో ధైర్యం, భరోసా కల్పించడానికే కేటీఆర్ మానుకోటకు వచ్చారని తెలిపారు. కేసీఆర్ పోడు భూములకు పట్టాలు ఇచ్చారని అన్నారు. మనం ధర్నా చేస్తుంటే రేవంత్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని చెప్పారు. కేటీఆర్ బయటకు వస్తేనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.

**పదేళ్లలో దేశానికే ఆదర్శంగా**
**తెలంగాణను కేసీఆర్ తీర్చిదిద్దారు..**

శాసనమండలి విపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ.. పదేళ్లలో దేశానికే ఆదర్శంగా తెలంగాణను కేసీఆర్ తీర్చిదిద్దారని అన్నారు. పదేళ్లు కేసీఆర్ అద్భుతమైన పాలన కొనసాగించారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ప్రజా జీవనాన్ని అతలాకుతలం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలకు నరకం చూపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.

**మహాధర్నాకు అడ్డుకునేందుకు సీఎం కుట్ర**

బీఆర్ఎస్ మహాధర్నాకు అడ్డుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి భూములు లాక్కోవడమే పనిగా పనిచేస్తున్నారని అన్నారు. అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేయడమే మరో ఎజెండా పెట్టుకున్నారని మండిపడ్డారు. ఇది మానుకోట మాత్రమే కాదు.. మొత్తం తెలంగాణ గర్జన అని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ పాలకుల్లో వణుకు..**

బీఆర్ఎస్ మహాధర్నాతో కాంగ్రెస్ పాలకుల్లో వణుకు మొదలైందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గిరిజన జాతి మొత్తం బీఆర్ఎస్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు.

**మన బిడ్డలకు మద్దతుగా నిలుద్దాం..**

లగచర్లలో తమ భూముల కోసం పోరాడుతున్న మన బిడ్డలకు మద్దతుగా నిలుద్దామని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. పేద, దళిత, గిరిజన రైతన్నలను అక్రమ కేసులు పెట్టి జైల్లో వేస్తే వారి భర్తల కోసం మన ఆడబిడ్డలు పోరాటం చేస్తున్నారని చెప్పారు. వారికి సంఘీభావంగా తెలంగాణ బిడ్డలుగా మనం కూడా చేయి చేయి కలుపుదామని.. పోరాడుదామని అన్నారు.



---

# రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నాం

**మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**



**విశ్వంభర, హైదరాబాద్:** అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ ఇస్తానన్న రూ. 100 కోట్ల ఫండ్ తీసుకోవటానికి తమ ప్రభుత్వం సిద్ధంగా లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత నాలుగైదు రోజులుగా అదానీ వ్యవహారంపై తీవ్ర చర్చ జరుగుతోందని.. అదానీ నుంచి రూ. 100 కోట్లు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ రూ. 100 కోట్లు ఇస్తానని లేఖ రాసినా.. ప్రస్తుత పరిస్థితుల్లో తాము ఆ డబ్బులు తీసుకోవటానికి సిద్ధంగా లేమని చెప్పారు. ఈ మేరకు అదానీ గ్రూప్‌కు లేఖ రాసినట్లు వెల్లడించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించిన రేవంత్ పలు విషయాలను వెల్లడించారు.

**అదానీ వివాదంతో మాకు సంబంధం లేదు..**

'అదానీ వ్యవహారానికి తెలంగాణ ప్రభుత్వానికి ఏ సంబంధం లేదు. మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా అదానీ నుంచి రూ. 100 కోట్లు నిధులు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. అదానీ నుంచి డబ్బులు తీసుకున్న మీరు వారి తప్పులను ఏ విధంగా ప్రశ్నిస్తారని రాహుల్ గాంధీని అడిగారు. చాలా సందర్భాల్లో దీనిపై వివరణ ఇచ్చాం. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా టెండర్లు పిలిస్తే.. అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని మా నేత రాహుల్ చెప్పారు. నిబంధనల మేరకు టెండర్లు నిర్వహిస్తాం. ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదు.

**అదానీ గ్రూప్‌కు లేఖ రాశాం...**

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి చాలా మంది నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద అదానీ రూ.100 కోట్లు ఇస్తామని లేఖ ఇచ్చారు. అదానీ గ్రూప్ 100 కోట్లు మాకు అప్పనంగా ఇవ్వలేదు. ఇప్పటి వరకు ఏ సంస్థ నుంచి తెలంగాణ ప్రభుత్వం ఒక్క రూపాయి తీసుకోలేదు. తెలంగాణ ప్రతిష్ఠ దెబ్బ తీయకూడదు. అదానీ ఇస్తానన్న రూ.100 కోట్లు తీసుకోవటానికి మేం సిద్ధంగా లేం. ఇప్పటికే అదానీ గ్రూప్‌కు లేఖ రాశాం. ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాలకు తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు.' అని రేవంత్ స్పష్టం చేశారు.

**అనవసర వివాదాల్లోకి ప్రభుత్వాన్ని లాగొద్దు..**

"అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది. అంబానీ, అదానీ, టాటా.. ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు.అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరుతూ ఆ గ్రూప్‌నకు లేఖ పంపాం. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు'' అని సీఎం అన్నారు.

**అవసరమైతే ఢిల్లీకి ఎన్నిసార్లైనా వెళ్తాం..**

"నేటి ఢిల్లీ పర్యటనకు రాజకీయాలతో సంబంధంలేదు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఢిల్లీకి వెళ్తున్నాం. పార్లమెంటు సమావేశాలపై ఎంపీలతో మంగళవారం చర్చిస్తాం. అందుబాటులో ఉన్న కేంద్ర మంత్రులను రేపు కలిసి రాష్ట్ర సమస్యల్ని వివరిస్తాం. 28 సార్లు ఢిల్లీ వెళ్లానని కొందరు విమర్శిస్తున్నారు. నేను వారిలా పైరవీలు చేయడానికో.. బెయిల్ కోసం ఢిల్లీకి వెళ్లలేదు. కేంద్రం నుంచి మనకు రావాల్సినవి రాబట్టుకోవాలి. అవసరమైతే ఢిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తాం'' అన్నారు.

**జైలుకెళ్లాలని కేటీఆర్ తహతహలాడుతున్నారు..**

"బీఆర్ఎస్ సర్కారు అదానీకి గతంలో ఎన్నో ప్రాజెక్టులు ఇచ్చింది. అదానీతో బీఆర్ఎస్ సర్కారు అంటకాగింది. అదానీ వద్ద వాళ్లు కమీషన్లు తిన్నారు. కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతున్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని అనుకొంటున్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారు. జైలుకెళ్లిన వారు సీఎం అయ్యేదుంటే ముందు కవిత అవుతారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉంది'' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

---

## కాళేశ్వరం ప్రాజెక్టు పనుల రికార్డులు స్వాధీనం..

**విశ్వంభర, హైదరాబాద్:** మేడిగడ్డ సహా కాళేశ్వరం ఆనకట్టలకు సంబంధించిన పనుల రికార్డులను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ క్షేత్రస్థాయి ఇంజినీర్ల నుంచి స్వాధీనం చేసుకుంది. మేడిగడ్డ ఏఈఈ, డీఈలను కమిషన్ సోమవారం విచారించింది. ఆనకట్టల నిర్మాణం, పనులు, వివరాలపై జస్టిస్ పీసీఘోష్ ఆరా తీశారు. ఇంజినీర్లపై అసంతృప్తి వ్యక్తం చేసిన జస్టిస్..అడిగిన ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు చెప్పాలని, ముందే అనుకొని వచ్చి అసంబద్ధమైన సమాధానాలు చెప్పొద్దన్నారు. క్షేత్రస్థాయిలో జరిగిన పనులకు సంబంధించిన రిజిస్టర్లను స్వాధీనం చేసుకున్న కమిషన్.. వాటిపై ఇంజినీర్ల చేత సంతకాలు తీసుకొంది. కాళేశ్వరంలో జరిగిన పనులపై ప్లేస్‌మెంట్ రికార్డులు రోజువారీగా చేశారా? లేదా ఒకరోజు పనిని మరొక రోజు నమోదు చేశారా? అని ప్రశ్నించింది. 2020లోని కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజీ వద్ద డ్యామేజీని గుర్తించి ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థలకు లేఖలు రాసినట్లు ఇంజినీర్లు తెలిపారు. క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి కొన్ని రిజిస్టర్లు గల్లంతు అయినట్లు కమిషన్ గుర్తించింది.

## ఆర్థిక క్రమశిక్షణతో ఒక్కో హామీ నెరవేరుస్తున్నాం

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**విశ్వంభర, హుజూరాబాద్:** మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమిపాలైందని మాజీ మంత్రి హరీశ్‌రావు \సంబర పడుతున్నారా? బీజేపీ గెలిచిందని సంతోషపడుతున్నారా? అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడారు.

"టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా పేరు మార్చారు. మహారాష్ట్రకు వందల కార్లలో వెళ్లి కనీసం పోటీ కూడా చేయలేకపోయారు. మేం మొదటి నుంచీ చెబుతున్నాం. బీఆర్ఎస్, బీజేపీ ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీలా వ్యవహరిస్తున్నాయి. ఇది మరోసారి నిరూపణ అయింది. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. ప్రతిదీ రాజకీయంగా ఆలోచిస్తే ప్రజాస్వామ్యం మనుగడకే ప్రమాదం. మొన్నటి వరకు పంట మొత్తం కాళేశ్వరం వల్లే అన్నారు. కాళేశ్వరం లేకున్నా ఎల్లంపల్లి నుంచి పొదుపుగా నీరు వాడుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాని పంట ఇప్పుడు వచ్చింది.. ప్రకృతి సహకరించింది.రూ.20 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని రైస్ మిల్లర్లకు చెప్పాం. ఇంకా ఎవరైనా ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి బకాయిలు చెల్లించాలి. ధాన్యం కొనుగోళ్లలో కొంత ఆలస్యం అయినందుకు కల్లాల వద్దకు వచ్చి ప్రతిపక్ష నాయకులు ఇష్టారీతిన మాట్లాడారు. సన్న వడ్లకి రూ.500 బోనస్ ఇస్తున్నాం.. రాష్ట్రంలో ఎవరికైనా రాకపోతే చెప్పాలి. మాట మీద నిలబడి రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేశాం. ఎవరికైనా రుణమాఫీ కాకపోతే వ్యవసాయ అధికారుల ద్వారా కుటుంబ నిర్ధరణ జరుగుతోంది. ప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది. వారికి కూడా తప్పకుండా రుణమాఫీ చేసే బాధ్యత మా ప్రభుత్వానిదే.

ప్రజా పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలను ప్రజలు స్వేచ్ఛగా కలవగలుగుతున్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చూస్తే రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉంది. అయినా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఒక్కో హామీని నెరవేరుస్తున్నాం. ఎన్నో ఇబ్బందులు ఉన్నా ఒకటో తేదీనే జీతాలు వస్తున్నాయి. 11 నెలల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. గత పదేళ్లలో బీజేపీ, బీఆర్ఎస్ ఏం చేసిందో ప్రజలు గమనించాలి''అని మంత్రి పొన్నం అన్నారు.

# అరుణోదయ 50 వసంతాల సభలు

**200 మందితో ఏర్పడ్డ ఆహ్వాన సంఘం**




**విశ్వంభర, హైదరాబాద్:** నేడు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఏసీఎఫ్) గా పిలువబడుతున్న అరుణోదయ 1974 ఆగస్టు 16న ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో అమరుడు కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ నేతృత్వంలో ఏర్పడి 50 ఏళ్ళు పూర్తవుతుంది. ఈ సందర్భంగా అరుణోదయ 50 వసంతాల ప్రస్థానాన్ని ఎత్తి పడుతూ డిసెంబర్ 14, 15 తేదీల్లో హైదరాబాదులోనే మహా సభలు జరగనున్నాయి. మొదటి రోజు వి.ఎస్.టి హాలులో రెండవ రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న ఈ సభలో విజయవంతానికి నవంబర్ 24, 2024 (ఆదివారం) న మధ్యాహ్నం 2 గంటలకు ఆహ్వాన సంఘం సమావేశం జరిగింది. ఉభయ రాష్ట్రాల నుండి సుమారు 200 మందితో ఏర్పడ్డ ఆహ్వాన సంఘానికి ప్రొఫెసర్ జయదేవ్ తిరుమలరావు అధ్యక్షులుగా, అరుణోదయ పూర్వ నాయకుడు ప్రొఫెసర్ వినయ్ బాబు ఉపాధ్యక్షులుగా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా విమలక్క, ఆచార్య కట్టా భగవంత రెడ్డి కోశాధికారిగా, పోతుల రమేష్ మీడియా ఇన్చార్జిగా ఎన్నికైనారు. ఉభయ రాష్ట్రాలకు చెందిన 200 మంది సభ్యులుగా ఏర్పడ్డ ఈ సంఘం సభల విజయవంతానికి సహకరించాలని, ప్రజా కళాకారులు, సాహితీవేత్తలతో పాటు ప్రజలందరికీ అప్పీల్ చేసింది. సభల విజయవంతానికి ఇతోదిక ఆర్థిక హార్థిక సహకారం అందించాలని వ్యాపారవేత్తలకు, ఉద్యోగులకు విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశానికి విమలక్కతో సహా రెండు రాష్ట్రాల అరుణోదయ కార్యకర్తలు హాజరైనారు. ఇంకా ఒకే రాష్ట్రాల మానవ హక్కుల వేదిక (హెచ్ఆర్ఎఫ్) నాయకులు ఎస్ జీవన్ కుమార్, ఆచార్య కట్టా భగవంత రెడ్డి, ప్రొఫెసర్ వినయ్ బాబు, సామాజిక కార్యకర్త అంబికా, అనంతుడు ఫౌండేషన్ నేత మోతుకూరి శ్రీనివాస్, లోక్ సత్తా నేత మన్నారం నాగరాజు, ఏఐఎఫ్టీయూ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కరీం బాషా, అరుణోదయ ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు ఏపూరి మల్సూర్,కృష్ణలు, మిత్ర సాహిత్య పరిశోధక విద్యార్థిని అనిత, రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ నుండి వెంకట్, పీ.డీ.ఎస్.యూ (విజృంభణ) ప్రధాన కార్యదర్శి అల్లూరి విజయ్, వరంగల్ బుల్లెట్ వెంకన్న, తదితరులు హాజరయ్యారు. అలాగే 'అరుణోదయం' అంటూ అరుణోదయ 50 ఏళ్ల ప్రస్థానాన్ని ప్రతిబింబించే విధంగా వెలువరించే సావనీర్ కమిటీకి ప్రొఫెసర్ వినయ్ బాబు, అనిత, కట్టా భగవంత రెడ్డి, రఘునందన్, ఎనిశెట్టి శంకర్లను ఎంపిక చేశారు. నవంబర్ 30 వరకు రచయితలు తమ రచనలన్నిటిని arunodayam50years@gmail.com కు పంపాలని సూచించారు.

కామ్రేడ్ విమలక్క నాయకత్వం 15 మందితో నిర్వహణ కమిటీ ఏర్పరిచారు. 14వ తేదీ ఉదయం 10గం.లకు ర్యాలీగా వీఎస్టీ హాలుకు బయలుదేరుతారు. ప్రొఫెసర్ రామస్వామి (చెన్నై), ఇస్లాం (ఢిల్లీ), డాక్టర్ బుర్ర రమేష్ (బోపాల్) లతో పాటు ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, సతీష్ చందర్, ప్రొఫెసర్ హరగోపాల్ , కే.శ్రీనివాస్, ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ కొల్లాపురం విమల, ప్రొఫెసర్ జయదీర్ తిరుమల రావు తదితరులను సభలకు ఆహ్వానిస్తామని నిర్వహణ కమిటీ ప్రకటించింది. అన్ని అరుణోదయలతో పాటు, విప్లవ సాంస్కృతిక సంఘాలన్నింటినీ సౌహార్ధ ప్రతినిధులుగా ఆహ్వానించి, అంతిమంగా అరుణోదయలన్ని ఏకం కావాలనే ఐక్యత తీర్మానాన్ని ప్రవేశపెడతారని ఆహ్వాన సంఘంలో స్పష్టం చేశారు. ఆధిపత్య మత చాందసవాదం సాంస్కృతిక సామ్రాజ్యవాదంలో కేంద్ర బిందువుగా సాగుతున్న తరుణంలో ఈ సభలను విప్లవ ప్రజాస్వామిక, లౌకిక శక్తులన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తెన్నేటి కతలు పుస్తకావిష్కరణ



**విశ్వంభర, భీమవరం:** ఆంధ్రప్రదేశ్ కు చెందిన సాహితీవేత్త, అక్షరకిరీటి తెన్నేటి మాష్టారు"" తెన్నేటి కతలు"" అనే స్వీయ కథల సంపుటి ఆవిష్కరణ ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రథమ శ్రేణి జిల్లా శాఖా గ్రంథాలయంలో జరిగినది. విశ్రాంత ప్రధానోపాధ్యాయులుసాహితీవేత్త కలిగొట్ల గోపాల శర్మ ఆవిష్కరిస్తూ అక్షర కిరీటి తెన్నేటి మాష్టారి రచనలలో భాగంగా ఇది పదిహేడవ పుస్తకం అని ఇందులో తెలుగు దనం, మన పల్లెలు, పెద్దల ఆలోచనా విధానాల ఇతివృత్తంగా సుమారు ముప్పైమూడు కథలు వున్నాయని ఇంత మంచి పుస్తకాన్ని ప్రచురించిన తెన్నేటి మాష్టారుకు అభినందనలు అన్నారు. గోదావరి సాహితీ ప్రభ ప్రధాన కార్యదర్శి చిర్రావూరి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ పల్లెటూరి వాతావరణ పరిస్థితులకు ప్రతిబింబంగా, కనుమరుగైపోతున్న మానవ విలువలకు ప్రాధాన్యత, ఉమ్మడి కుటుంబాల భావనలు, ప్రకృతి పరంగా వచ్చే ఇబ్బందులకు, సమస్యలకు సాముహికంగా పరిష్కారాలు వెతకటమే కాకుండా, అందరూ బాధ్యత వహించాలనే మంచి సందేశాలతో కూడిన కథలను తెన్నేటి మాష్టారు ఈ తెన్నేటి కతలులో పొందుపరిచారని, ఇటువంటి సందేశాలతో కూడిన మరిన్ని మంచి రచనలు తెన్నేటి మాష్టారు రాయాలని అభిలషించారు. రామనాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు,అప్పన్న, శ్రీనివాస్, పులిదిండి సత్యం, తదితర కవులు, తెలుగు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. అనంతరం అక్షర కిరీటి తెన్నేటి మాష్టారు మానవ జీవితం పలు సమస్యల నిలయం, మనం సమాజంలో పడుతున్న పలు ఇబ్బందులకు మనమే పరిష్కారం చూసుకోవాలి. దేనికైనా సానుకూల స్పందన ముఖ్యమనే ఆలోచనతో కూడిన కథల సమాహారమే తెన్నేటి కతలు. ఈ కథల సంపుటిని ఆవాష్కరించిన వారికి, పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలియచేసారు.. అనంతరం తెన్నేటి మాష్టారును సాహితీ మిత్రులు సన్మానించినారు.

## జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జురిస్ట్, సేవారత్న అవార్డ్స్ 2024



**విశ్వంభర, బషీర్ బాగ్:** తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర ఆధ్వర్యంలో ఈనెల 26 మంగళవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బషీర్ బాగా ప్రెస్ క్లబ్ లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలంగాణ మేధావులు ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 1:00 వరకు జరిగే కార్యక్రమంలో ప్రముఖ లా ప్రొఫెసర్, ఛైర్మన్ తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని, బుగ్గారపు దయానంద్ శాసనమండలి సభ్యులు తెలంగాణ వారితోపాటు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నారాయణ, జుడీషియల్ ఆఫీసర్ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషన్ ఆర్టీఐ జడ్జ్ టీ.గోపాల్ సింగ్, మాజీ హైకోర్టు ప్రభుత్వ ప్లీడరు డిఎల్ పాండు తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాదులు స్వదేశ్, అయోధ్య సాయి చక్రవర్తి, వి శత్రు నాయక్, గడ్డగుట్టి ఎట్టయ్య, డి రాజిరెడ్డి, కానాపురం అమూల్య, ముస్తఫా అహ్మద్ అమీర్ లను జూరిస్ట్ అవార్డుతో సన్మానిస్తారని అన్నారు. సేవరత్న గ్రహీతలు ఎల్ సి గోపయ్య, శ్రీ ఎస్ దీపక్ రాజ్ ,జి వీరమ్మ, కెప్టెన్ డాక్టర్ మడుగు విజయం కుమార్, శ్రీ గుడిమల్లి శ్రీనివాస్, దీపంకర్ పాల్ ,రుద్రారం అంజయ్య ముదిరాజ్ ,డాక్టర్ పి శ్యామ, చంద్రయ్యలకు సేవా రత్నా పురస్కార్ ప్రధానం చేసి శాలువా మెమొంటోలతో సత్కరిస్తారని తెలిపారు.

# రూ.1435 కోట్లతో పాన్ 2.0 ప్రాజెక్టు..

**కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్**

**ఢిల్లీ:** కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాన్ 2.0 ద్వారా పాన్‌కార్డు ఆధునీకీకరణకు ఆమోదం తెలిపింది. రూ.2750 కోట్లతో అటల్ ఇన్నోవేషన్ మిషన్, రూ.2481 కోట్లతో 'ప్రకృతి వ్యవసాయంపై జాతీయ మిషన్', రూ.3,689 కోట్లతో అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు జలవిద్యుత్ ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేసింది. విద్యార్థుల కోసం వన్ నేషన్‌వన్ సబ్‌స్క్రిప్షన్ పథకం ప్రవేశపెట్టనున్న కేంద్రం.. ఇందుకోసం రూ.6వేల కోట్లను కేటాయించనున్నట్లు తెలిపింది. దీనిలో భాగంగా ప్రముఖ యూనివర్సిటీల జర్నల్స్, పరిశోధనా పత్రాలు అందుబాటులో ఉండనున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

# అదానీతో కుమ్మక్కైన జగన్‌పై చర్యలేవీ?

**సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు**

**విశ్వంభర, విజయవాడ:** అదానీ గ్రూప్ నుంచి లంచం తీసుకున్నారనే ఆరోపణలపై వైకాపా అధ్యక్షుడు జగన్‌ను ఈడీ ఎందుకు ప్రశ్నించడం లేదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ప్రశ్నించారు. అదానీ విద్యుత్ ఒప్పందాల్లో ముడుపుల వ్యవహారం అతిపెద్ద కుంభకోణం అన్నారు. అదానీతో జగన్ కుమ్మక్కై ప్రజలపై భారం మోపేలా చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సీఎం చంద్రబాబును రాఘవులు కోరారు. పార్టీ నేతలు ఎంఏ బేబీ, వి.శ్రీనివాసరావుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్షాలపై ఈడీ, సీబీఐని ప్రయోగించే ప్రధాని నరేంద్ర మోదీ.. జగన్‌ను ఎందుకు వదిలేశారని రాఘవులు నిలదీశారు. అదానీ, జగన్ కుమ్మక్కు వ్యవహారాలపై విచారణ జరిపించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే, ముడుపుల వ్యవహారంపై పార్లమెంటు సమావేశాల్లో చర్చించి జేపీసీతో విచారణ జరిపించాలన్నారు.

**ఆలయాల అభివృద్ధికి**

# దాతలు ముందుకు రావాలి

**స్థానిక రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి జరగాలి**

**కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్**



**విశ్వంభర, కోరుట్ల :** మెట్ పల్లి కోదండ రామాలయ అధ్యక్షులు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఎస్సారెస్పీ ప్రాంతంలో నిర్మితమై స్థానిక ప్రజలకు అందుబాటులో కొలువై ఉన్న కోనేటి రాయుడు శ్రీ కోదండ రామలక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయాల యొక్క అభివృద్ధిని కమిటీని నేడు సోమవారం ఈ, ఈ నారాయణ రెడ్డి అనుమతులతో ప్రకటించారు. ఇట్టి కార్యవర్గంలో తాను అధ్యక్షుడిగా , గౌరవ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ , నారాయణరెడ్డి గౌరవ అధ్యక్షులుగా, గౌరవ ప్రత్యేక ఆహ్వానితులుగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు , జువ్వాడి నరసింహారావు ఉంటారని తెలిపారు. గత 50 సంవత్సరాల నుంచి ఆచారంగా, పద్ధతిగా వస్తున్న పరంపరలో స్థానిక ఎమ్మెల్యేగా ఆలయ అధ్యక్షునిగా తాను ఉంటానన్నారు, ఆలయ అభివృద్ధి కోసం ఎస్సారెస్పీ అధికారులు, మెట్ పల్లి గ్రామం లోని పెద్దల తో అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రజల ఆకాంక్షల మేరకు పునరుద్ధరించు కోవల్సిన అవసరం ఉందన్నారు . ఈ ఆలయం గత కొంతకాలంగా ఎంతోమంది భక్తులకు కోరిన కోరికలకు కొంగుబంగారమై ప్రజలకు ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిలుతోందన్నారు విశ్వసించారు.

పేరు ప్రతిష్టలకు, రాగద్వేషాలకు,రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఆలయాలు అందుబాటులో ఉండాలని అభిప్రాయపడ్డారు. అలాంటి ప్రశాంతమైన ఆలయాల ప్రాముఖ్యత నేటి సమాజానికి, భక్తులకు అవసరమని సంజయ్ కుమార్ కోరారు. భక్తులకు మెరుగైనటువంటి సేవలు కోసం కొత్త కమిటీ నా ఆధ్వర్యంలో త్వరలోనే సమావేశమై, చర్చించి ఆలయ సాంప్రదాయాలకు, అభివృద్ధికి ప్రతిరూపంగా ఉంటామని సభ్యులతో పాటు నేను ప్రతిజ్ఞ చేస్తానని సంజయ్ కుమార్ అన్నారు.

**లగచర్ల ఘటనలో**

# అమాయకులను జైల్లో పెట్టారు



**బక్కి వెంకటయ్య**

**విశ్వంభర, కంది:** లగచర్ల ఘటనలో అమాయకులను జైలులో పెట్టారని, కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యపేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన సంగారెడ్డి జిల్లా కంది జైలులో లగచర్ల బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబంధించి బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బక్కి వెంకటయ్య మీడియాతో మాట్లాడారు.వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డికి గ్రౌండ్ లెవల్ రిపోర్టు ఇస్తామని చెప్పారు. లగచర్ల, రొటిబండ తండాలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం పర్యటించిందని, ఇప్పటికీ గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారన్నారు. కలెక్టర్‌పై దాడి ఘటన దురదృష్టకరమని, కానీ అమాయకులను జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. లగచర్ల ఘటనలో పోలీసులు కర్కశంగా వ్యవహరించారని, అర్థరాత్రి ఇండ్లల్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి స్టేషన్ బెయిల్ ఇవ్వడం సరి కాదని, ఇది ఎస్సీ, ఎస్సీ యాక్టుకు విరుద్ధమన్నారు. అట్రాసిటీ కేసులపై స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ అధికారులను కలిసి విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జగన్, దుర్గాప్రసాద్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ అసమర్థ పరిపాలన**

# మరో పేదబిడ్డ ప్రాణం తీసింది : ఎమ్మెల్సీ కవిత



**విశ్వంభర, హైదరాబాద్ :** వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కి గురై గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి చెందిన ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు.కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పరిపాలన మరో పేదబిడ్డ ప్రాణం తీసింది. కన్నతల్లికి కడుపు కోత మిగిల్చింది. వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల అస్వస్థతకు గురై 20 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి శైలజ మరణ వార్త నన్ను ఎంతగానో కలచి వేసింది అని కవిత పేర్కొన్నారు.ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం వందలాది ప్రాణాలు బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సంక్షేమ పాఠశాలలో కనీసం బుక్కెడు బువ్వ కూడా పెట్టకుండా, పదకొండు నెలల్లో 43 మంది విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఇవన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్యలే అని కవిత ఆరోపించారు.

# గిరిజన విద్యార్థి శైలజ మరణం ప్రభుత్వం హత్యే

**నిరంజన్ రెడ్డి**




**విశ్వంభర, హైదరాబాద్ :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కి గురై గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత నిరంజన్ రెడ్డి స్పందించారు.గిరిజన విద్యార్థి శైలజ మరణం ప్రభుత్వ హత్యే అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఏడాది పాలనతో గురుకులాల విద్యను దిగజార్చారు. బీఆర్ఎస్ పాలనలో ఎవరెస్ట్ శిఖరం అంత ఎత్తుగా ఎదిగిన గురుకులాల ప్రతిష్టను కాంగ్రెస్ భ్రష్టు పట్టించింది. ప్రతిరోజూ రాష్ట్రంలో ఏదో ఒక గురుకుల పాఠశాల, వసతిగృహంలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగుచూస్తున్నా ప్రభుత్వం కనీసం సమీక్షించడం లేదు. విద్యార్థుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదు. శైలజ మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రవాణా శాఖలో పదోన్నతులకు శాఖాపరమైన కమిటీ ఆమోదం..!




**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని రవాణా శాఖలో ఖాళీగా ఉన్న డీటీసీ, జేటీసీ పదోన్నతులకు ప్రత్యేక ప్రధాన కార్యదదర్శి వికాస్ రాజ్ నేతృత్వంలోని డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ ఆమోదం తెలిపింది . రంగారెడ్డి డీటీసీ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ , మహబూబ్ నగర్ డీటీసీ శివ లింగయ్యలను జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్లుగా, ఉప్పల్ ఆర్టీఓ వాణి , ఖమ్మం ఆర్టీఓ అఫ్రిన్, మెహదీపట్నం ఆర్టీఓ కిషన్, కొత్తగూడెం ఆర్టీవో సదానందం, నాగోల్ ఆర్టీవో రవీందర్ కుమార్, సూర్యా పేట ఆర్టీవో సురేష్ రెడ్డి లను డీటీసీలుగా పదోన్నతులు కల్పిస్తూ డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ ఆమోదం తెలిపింది. ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.



# రాజ్యాంగ మూల ప్రతిరూప కర్త బీఎన్ రావు

బెనెగల్ నరసింహా రావు భారత దేశంలో దాదాపు తెర మరుగైన వ్యక్తి, కనుమరుగైన పేరు. బి.ఎన్.రావుగా నాడు సుపరిచితులయిన ఆయన భారత రాజ్యాంగం రూపొందిం చిన అసలు వ్యక్తి అని తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు.

రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులుగా బాబా సాహెబ్ ఎన్నుకోబడిన సందర్భంలో ఆయన అన్న మాటలు...

"షెడ్యూల్డ్ కులాల ప్రయోజ నాలను కాపాడు కోవడం అనే ఒకే ఒక్క తలంపుతో వచ్చిన నాకు రాజ్యాంగ అసెంబ్లీలో ఇటువంటి మరింత బాధ్యతా యుతమైన అధికారం చేపట్టమని నాకు అప్పగించా రు. రాజ్యాంగ అసెంబ్లీ నన్ను డ్రాఫ్టింగ్ కమిటీకి సభ్యుడిగా నన్ను ఎన్నుకున్నప్పుడు నేను చాలా ఆశ్చర్య పోయాను. అలాగే అంతకు మించి నేను ముసాయిదా కమిటీకి ఛైర్మన్ గా ఎన్నుకో బడినప్పుడు మరింత ఆశ్చర్య పడ్డాను. ఎందుకంటే అప్పటికే డ్రాఫ్టింగ్ కమిటీలో నాకన్నా మెరుగైన, మరింత సమర్థవంతులైన వారుండటం. అలాగే..."నాకు ఇచ్చిన క్రెడిట్ నిజంగా నాకు చెందినది కాదు. ఇది కొంత-వరకు రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదారు సర్ బిఎన్ రావుకు చెందినది, వారు ముసాయిదా కమిటీ పరిశీలన కోసం రాజ్యాంగం యొక్క కఠినమైన ముసాయిదాను సిద్ధం చేశారు". అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 25 నవంబర్ 1949 న రాజ్యాంగ అసెంబ్లీలో తన ముగింపు ప్రసంగంలో పేర్కొనడాన్ని బట్టి నరసింహా రావు ప్రతిభ, గొప్పతనం స్పష్టం అవుతున్నది.

రాజ్యాంగ అసెంబ్లీ అధ్యక్షుడు డా. బాబు రాజేంద్ర ప్రసాద్ కూడా రాజ్యాంగ సంతకం రోజున....భారత రాజ్యాంగానికి "ప్రణాళికను దృశ్యమానం చేసి, పునాది వేసిన వ్యక్తి" అని బి.ఎన్.రావు కృషిని కీర్తిస్తూ చేసిన ప్రస్తావన రావు ప్రతిభను తేటతెల్లం చేస్తున్నది.



1887 ఫిబ్రవరి 26న సంప్రదా య బ్రాహ్మణ మేధావుల కుటుంబంలో మంగళూరులో జన్మించి, సివిల్ సర్వీసెస్, న్యాయ శాస్త్ర పారంగ తునిగా పేరె న్నిక గని, బ్రిటిష్ ఇండియా లో న్యాయ మూర్తిగా పని చేసి, అపార అనుభవం గడించి, 1947 లో బర్మా మరియు 1950 లో భారతదేశం యొక్క రాజ్యాంగాలను రూపొందిం చడంలో ప్రధాన పాత్ర పోషించారు. నరసింహా రావు (26 ఫిబ్రవరి 1887 30 నవంబర్ 1953) 1950 నుండి 1952 వరకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి అధ్యక్షునిగా ఉన్నారు.

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (1950-52) లో భారత ప్రతినిధిగా, అధ్యక్షుడి గా పని చేశారు. కొంతకాలం (1944-45) జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. ఫిబ్రవరి 1952 నుండి మరణిం చే వరకు, హేగ్‌లోని అంతర్జా తీయ న్యాయ స్థాన న్యాయ మూర్తిగా పనిచేశారు. తూర్పు బెంగాల్ లోని అనేక జిల్లాల్లో న్యాయమూర్తిగా పనిచేశారు. 1925 లో, అస్సాం ప్రభుత్వం ప్రావిన్షియల్ కౌన్సిల్ కార్యదర్శిగా సుమారు ఎనిమిది సంవత్సరాలు ఈ పదవిలో పనిచేశారు. ఈ విధులతో పాటు, సైమన్ కమిషన్‌కు ఆర్థిక సహాయం కోసం మెమోరాం డాను రూపొందించడం విషయంలో అస్సాం ప్రభు త్వానికి సహకరించారు. వాటర్స్ కమిషన్ అధ్యక్షుడిగా పని చేశారు. కలకత్తా హైకోర్టులో న్యాయమూర్తిగా పని చేశారు. జమ్మూ కాశ్మీర్ రాచరిక ప్రధాన మంత్రిగా ఉంటూ, 1945 లో అప్పటి కాశ్మీర్ మహారాజాతో విభేదాలను అనుసరించి ఆయన ఈ పదవికి రాజీనామా చేశారు.

సంస్కరణల కార్యాలయంలో ఉండటానికి మరియు రాజ్యాంగ మరియు సమాఖ్య సమస్యలపై పనిచేయడానికి ఇష్టపడగా, గవర్నర్ జనరల్ కార్యాలయంలో కార్యదర్శిగా నియమించ బడ్డారు. రాజ్యాంగ సంస్కరణలపై పనిచేశారు. రావు 1946 లో రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహా దారుగా నియుక్తులు అయినారు.రాజ్యాంగ ముసాయిదా రాజ్యాంగంపై చర్చలో నిమ గ్నమై ఉండగా, హైదరాబాద్ నిజాం మరియు భారత ప్రభుత్వాల మధ్య జరిగిన వివాదంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి జోక్యం చేసుకో గలదా అనే ప్రశ్నపై సంక్షిప్త సమాచారం సిద్ధం చేయడానికి రావు పనిచేశారు.

1946 లో భారత రాజ్యాంగాన్ని రూపొందిం చడంలో రాజ్యాంగ సభకు రాజ్యాంగ సలహా దారుగా బిఎన్ రావు నియ మించ బడ్డారు. ఫిబ్రవరి 1948 లో దాని ప్రారంభ ముసాయి దాను సిద్ధం చేశారు. ఇట్టి ముసాయిదాను 26 నవంబర్ 1949 న భారత రాజ్యాంగ సభ చర్చించింది, సవరించింది మరియు చివరకు స్వీకరించింది.భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో తన పరిశోధనలో భాగంగా, 1946 లో, ఆయన యుఎస్, కెనడా, ఐర్లాండ్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌లలో పర్యటించారు, అక్కడ రాజ్యాంగ చట్టంపై న్యాయ మూర్తులు, పండితులు మరియు అధికారులతో వ్యక్తిగత సంప్రదింపులు జరిపారు. ఇతరులలో, అమెరికన్ సుప్రీంకోర్టు జస్టిస్ ఫెలిక్స్ ఫ్రాంక్‌ఫర్టర్‌ను కలిశారు.

రాజ్యాంగ సలహా దారుగా అయన తయారు చేసిన ముసాయిదా అక్టోబర్ 1947 లో సమర్పించ బడింది. ఇతర దేశాల రాజ్యాంగాలపై తనకు గల విస్తృత పరిజ్ఞానంతో, అలాగే మన దేశంలోని పరిస్థితులపై తనకు గల అపార అధికార నైపుణ్యం తో పాటు తన స్వంత పరిపాలనా అనుభవము రంగరించి తన బాధ్యతను సక్రమంగా నెర వేర్చారు రావు. ఈ ముసాయి దాతో పాటు, రాజ్యాంగ అసెంబ్లీ ఏర్పాటు చేసిన వివిధ ఇతర కమిటీలు ప్రతిపాదించి నవి పరిగణనలోకి తీసుకో బడ్డాయి.

బీఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 1947 ఆగస్టు 29 న ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసిన రాజ్యాంగ అసెంబ్లీ తీర్మానం, "రాజ్యాంగ సలహాదారుగా రావు తయారు చేసిన రాజ్యాంగం ముసాయిదాను పరిశీలించ డానికి, అప్పటికే అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయాలను అమలులోకి తెచ్చేందుకు, దానికి సంబంధించిన అన్ని విషయాలను చేర్చడానికి లేదా మార్చుటకు చర్యలు చేపట్టడం జరిగింది.ముసాయిదా కమిటీ మొదటి ముసాయిదాను 1948 ఫిబ్రవరిలో ప్రచురించింది. ముసాయిదాపై చర్చించడానికి, సవరణలను ప్రతిపాదించ డానికి భారత ప్రజలకు ఎనిమిది నెలల సమయం ఇవ్వ బడింది. ప్రజల వ్యాఖ్యలు, విమర్శలు మరియు సలహాల వెలుగులో, బిఆర్ అంబేద్కర్ 4 నవంబర్ 1948 న (మొదటి పఠనం) తర్వాత రెండవ పఠనం నిబంధన పరిశీలనకు ఒక సంవత్సరం పట్టింది. మూడు చిత్తుప్రతులు మరియు మూడు రీడింగుల తరువాత, రాజ్యాంగం 26 నవంబర్ 1949 న ఆమోదించినట్లు ప్రకటించ బడింది.

ఇక బి.ఎన్. రావే స్వయంగా రాజ్యాంగపు మొదటి విడతగా 243 ఆర్టికల్స్ (వర్గాలు) వ్రాసి రాజ్యాంగ రచనా కమిటీకి అందజేశారు. ఆ కమిటీ సభ్యులు కలసి రావు ప్రాథమికంగా రూపొందించిన 243 ఆర్టికల్స్ ను 315 గా రూపొందించారు.

చివరకు 2473 సవరణల తరువాత ప్రస్తుత రాజ్యాంగం యొక్క చివరి రూపం మొత్తం 395 నిబంధనలతో సంతరించుకుని తుది రూపు దాల్చింది. రాజ్యాంగ సలహాదారుగా బి.ఎన్.రావు తయారు చేసిన అసలు ప్రతి (ఒరిజినల్ డ్రాఫ్టింగ్) ఆధారం గానే రాజ్యాంగ రచనా కమిటీ రాజ్యాంగాన్ని తయారు చేసిందని, మార్పులు, చేర్పులు, సవరణలతో రెండవ పఠన దశలో అసెంబ్లీచే ఆమోదింప బడిందని స్పష్టం అవుతున్నది.




-రామకిష్టయ్య సంగనభట్ల
9440595494

# ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు

○ నేడు రాజ్యాంగ దినోత్సవం

**నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకునే సంప్రదాయం 2015 నుండి కొనసాగుతుంది. అలాగే ఈ రోజునే జాతీయ న్యాయ దినోత్సవాన్ని కూడా జరుపుకుంటారు. భారత రాజ్యాంగ దినోత్సవానికి ఉన్న ప్రత్యేకత ఏమిటి..?నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం ఎందుకు జరుపుకుంటారు? లాంటి విషయాలపై విశ్వంభర ప్రత్యేక కథనం..**







**ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు..**

ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులుగా రాజ్యాంగ రూపకల్పన జరిగింది. భారత ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం లభించేలా.. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించేలా రాజ్యాంగాన్ని రూపొందించారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలను ప్రజలకు రక్షణ కవచాలుగా మార్చారు. జీవించే హక్కు, చట్టం అందరికీ సమానం, రక్షణ హక్కు, స్వేచ్ఛ, దోపిడీకి నిరోధించడం, మత స్వేచ్ఛ, అణగారిన వర్గాల రక్షణ, హక్కులకు భంగం కలిగితే నేరుగా దేశ అత్యున్నత న్యాయస్థానానికి ఆశ్రయించే హక్కును ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించింది.

**రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థంగా..**

రాజ్యాంగ దినోత్సవం లేదా సంవిధాన్ దివస్ గా నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం జరుపుకుంటారు, ఇది దేశం యొక్క ప్రజాస్వామ్య చట్రాన్ని రూపొందించిన మైలురాయి. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ అధికారికంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది. ఈ చారిత్రాత్మక సంఘటన యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తూ, భారత ప్రభుత్వం 2015లో సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించింది.రాజ్యాంగ విలువల పట్ల పౌరులలో గౌరవ భావాన్ని పెంపొందించడానికి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా 2015లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం అనేది ప్రారంభమైంది. సామాజిక న్యాయం, సాధికారతను గుర్తుచేసుకుంటూ రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్రం పిలుపునిచ్చింది. ఈ మేరకు 2015 నవంబరు 19న కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అప్పటి నుంచి నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అంతకుముందు ప్రతి ఏటా ఈ రోజును జాతీయ న్యాయ దినోత్సవంగా మాత్రమే జరుపుకునేవారు. 1979లో అప్పటి సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎల్.ఎమ్. సింఘ్వి సూచన మేరకు ఆ రోజును జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించారు.

**భారత రాజ్యాంగం రూపకల్పన, అమలు**

1947 ఆగస్టు 15న భారత స్వాతంత్ర్యం తర్వాత పీల్చిన తర్వాత రాజ్యాంగ రచనకి సన్నాహాలు జరిగాయి. రాజ్యాంగ నిర్మాణం కోసం చాలా కసరత్తులు జరిగాయి. భారతదేశం స్వతంత్ర దేశంగా అవతరించిన తరువాత, రాజ్యాంగ పరిషత్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన గల కమిటీకి రాజ్యాంగాన్ని రూపొందించే పనిని అప్పగించింది. భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1946లో స్థాపించబడిన రాజ్యాంగ పరిషత్తుకు అధ్యక్షుడు.

ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి అంబేద్కర్ సారథ్యంలో కమిటీ పూర్తి స్థాయి రాజ్యాంగాన్ని రూపొందించింది. అనేక మేథోమథనాల మధ్య భారత ప్రజల శ్రేయస్సు కోసం లిఖిత రాజ్యాంగాన్ని రచించారు.1948 ప్రారంభంలో, డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం యొక్క ముసాయిదాను పూర్తి చేసి రాజ్యాంగ సభలో సమర్పించారు. 1949 నవంబర్ 26, 1949న ఈ ముసాయిదా చాలా తక్కువ సవరణలతో ఆమోదించబడింది. రెండు నెలలు తర్వాత 1950 జనవరి 26న భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. ఆ రోజు నుంచి దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. రాజ్యాంగం ప్రాథమికంగా ప్రాథమిక హక్కులను నొక్కి చెప్పింది కానీ ప్రాథమిక విధులను చేర్చలేదు. ఇవి 1976లో 42వ సవరణ ద్వారా జోడించబడ్డాయి, ఆర్టికల్ 51Aని పరిచయం చేస్తూ, భారతీయ సంప్రదాయాలు, ప్రపంచ పద్ధతుల ద్వారా స్ఫూర్తి పొందిన పది విధులను జాబితా చేసింది. 2002లో పదకొండవ డ్యూటీ జోడించబడింది.

**అతిపెద్ద లిఖిత రాజ్యాంగం**


మన దేశ రాజ్యాంగం మొత్తం ప్రపంచంలోనే 1,17,360 పదాలతో (ఇంగ్లీష్ వెర్షన్‌లో) ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు అనేక దేశాల నియమాలను చేర్చారు. అమెరికా, ఐర్లాండ్, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాల రాజ్యాంగాల సహాయం తీసుకున్నారు. ఈ దేశాల రాజ్యాంగాల నుండి, పౌరుల విధులు, ప్రాథమిక హక్కులు, ప్రభుత్వ పాత్ర, ఎన్నికల ప్రక్రియ వంటి ముఖ్యమైన అంశాలను పరిగణలోకి తీసుకున్నారు. రాజ్యాంగం అమోదించే సమయానికి దేశం 562 స్వదేశీ సంస్థానాలుగా ఉండగా.. వాటిలో ఎనిమిది మినహా మిగతావి అన్ని కూడా భారత రాజ్యంలో విలీనమయ్యాయి. 1956లో తర్వాత మిగిలిన 8 రాష్ట్రాలు పునర్నిర్మాణ చట్టం ప్రకారం విలీనమయ్యాయి. రాజ్యాంగం ప్రకారం ప్రజల ద్వారా ఎన్నికైనా ప్రజా ప్రతినిధులతో కూడిన పార్లమెంటరీ వ్యవస్థ అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగ పీఠిక దేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక ,ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటించింది.పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వాన్ని పొందడం మరియు దేశం యొక్క ఐక్యత మరియు సమగ్రతను కాపాడేందుకు సోదరభావాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**అన్నింటి కంటే రాజ్యాంగమే గొప్పది**

దేశం, రాష్ట్రాల నిర్వహణ కోసం, కార్యనిర్వాహక వర్గం, శాసన, న్యాయ రంగాలు ఎలా ఉండాలి అనే అంశాలను కూడా వివరించారు. కార్యనిర్వాహక, శాసనస శాఖలు మిళితమై ఉంటాయి. అధ్యక్ష పాలన కాకుండా పార్లమెంట్ / శాసనసభలకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారే కార్యనిర్వాహక శాఖనూ నిర్వహిస్తారు. ముఖ్యంగా రాజ్యాంగానికి మూల స్తంభాలుగా శాసన, కార్యనిర్వహణ, న్యాయ వ్యవస్థలు పరస్పరం ఆధారపడుతూ వ్యవస్థను నడిపిస్తాయి.

**వేడుకల నిర్వహణ:**

పేద బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారు. తన జీవితాన్ని ధారపోశారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరిలోనూ ఎంతో ప్రేరణ కలిగిస్తుంది. చిన్నప్పటి నుంచి అంబేద్కర్ ఎన్ని కష్టాలు పడ్డారో, కష్టపడి ఎలా చదువుకున్నారో... ఈ రోజుల్లో చాలా మందికి తెలియదు. అందువల్ల ఆయన జీవితంలోని ముఖ్య ఘట్టాలను నవంబర్ 26న విద్యార్థులు, ప్రజలకు తెలిసేలా స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వాలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తాయి. ఈ సందర్భంగా ఓ చిన్న విషయాన్ని చర్చించుకుందాం... అంబేద్కర్ కాలంలో... ఎవరైనా విదేశాలకు పడవల్లో వెళ్తే... ఆయన వారు తిరిగి వచ్చేటప్పుడు కొన్ని పుస్తకాలు తెమ్మని కోరేవారు. అలా విదేశాలకు వెళ్లకుండానే అక్కడి లైబ్రరీల్లోని ఎన్నో పుస్తకాల్ని చదివేశారు అంబేద్కర్. అంతలా ఆయన పట్టుపట్టి చదువుకున్నారు. అందుకే రాజ్యాంగ నిర్మాతగా ఆయనే సరైన వారు అని అంతా భావించారు. ఇలాంటి ఎన్నో ప్రేరణాత్మక ఘటనలు ఆయన జీవితంలో ఉన్నాయి. నవంబర్ 26న కాలేజీలు, యూనివర్శిటీల్లో రాజ్యాంగంపై ప్రసంగాలు, డిబేట్లు నిర్వహిస్తారు. అలాగే... మాక్ పార్లమెంట్ వంటివి కూడా జరుపుతారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలపై విద్యార్థుల్లో అవగాహనను పెంచుతారు. సమాజం పట్ల వారిలో సేవానిరతిని పెంపొందిస్తారు.విదేశాల్లో కూడా భారతీయులు రాజ్యాంగ దినోత్సవాన్ని జరపాలని భారత విదేశాంగ శాఖ కోరింది. వివిధ దేశాల్లోని రాయబార కార్యాలయాల్లో ప్రత్యేక వేడుకలు జరుగుతాయి.



పోతుగంటి వెంకటరమణ
బ్యూరో చీఫ్, విశ్వంభర దినపత్రిక

## రాజ్యాంగ నిర్మాణం ఆద్యంతం ఆసక్తికరం..

'భారతదేశ ప్రజలమైన మేము..'' అనే వాక్యంతో మన రాజ్యాంగం ప్రారంభమవుతుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేయడం.. ప్రజాప్రతినిధులు, అధికారులు, న్యాయమూర్తులు ప్రజానీకానికి జవాబుదారీ వహించడం కీలకం. వీటికి చట్టబద్ధత కల్పించిందే రాజ్యాంగం. రాజ్యాంగ బద్ధత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ప్రతి ఏటా నవంబర్ 26ను సంవిధాన(రాజ్యాంగ) దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 1949 నవంబర్ 26న మన రాజ్యాంగం ఆమోదం పొందింది. ఇది హక్కులకు చుక్కానిగా, ప్రజాస్వామ్య కరదీపికగా, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వాలకు ఆయువుగా ఉంటోంది. శ్రేయోరాజ్యం, సమసమాజ స్థాపనకు దోహదపడుతోంది. ఎన్నెన్నో విశిష్ట లక్షణాలు కలిగిన రాజ్యాంగ నిర్మాణం ఆద్యంతం ఆసక్తికరం.

అంబేద్కర్ సారథ్యంలో..

ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అనేక మతాలు, తెగలు, ఆదివాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలున్న మనదేశంలో అందరి ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రచించడం పెద్ద సవాల్‌గా మారింది. దేశ తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సారథిగా డ్రాఫ్టింగ్ కమిటీని నియమించింది. అంబేద్కర్ ఆహర్నిశలు శ్రమించి సమగ్ర రాజ్యాంగ గ్రంథాన్ని మనకు అందించారు. దేశ భవిష్యత్ రాజ్యాంగంలోనే ఉందని, దానిని సక్రమంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు మంచి ఫలితాలు అందించవచ్చని చెప్పారాయన. రాజ్యాంగ రచనా ప్రక్రియలో బాబూ రాజేంద్రప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూ, అంబేద్కర్, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, సుచేతా కృపలానీ, సరోజినీ నాయుడు, బీఎన్ రావు, పండిట్ గోవింద వల్లబ్ పంత్, శరత్ చంద్ర బోస్, రాజగోపాలాచారి, గోపాలస్వామి అయ్యంగార్, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, గోపీనాథ్ బార్లాబోయ్ వంటి మహామహులు పాలుపంచుకున్నారు. వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, విస్తృతంగా చర్చలు జరిపి మన రాజ్యాంగాన్ని ఖరారు చేశారు. రాజ్యాంగ రచనా సంఘం రెండు సంవత్సరాల 11 నెలల 17 రోజుల్లో 141 సార్లు చర్చలు, సమావేశాలు జరిపి మరీ రాజ్యాంగ పీఠికకు, 135 అధికరణలు, ఎనిమిది షెడ్యూళ్లకు తుదిరూపునిచ్చింది. ఇది ఏడు దశాబ్దాలుగా మన దేశాన్ని ముందుకు నడిపిస్తోంది.

రాజ్యాంగ హక్కులు.. సవరణలు

ఈ 72 ఏండ్లలో మన రాజ్యాంగం ఎన్నో మార్పుచేర్పులకు గురైంది. కాలానుగుణంగా మారుతున్న పౌరుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడానికి కావలసిన సవరణలను చేసుకున్నది. మారుతున్న పరిస్థితులు, ఎదురవుతున్న సవాళ్లు, పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో రాజ్యాంగ మౌలిక సూత్రాలకు భంగం కలగకుండా వివిధ లక్ష్యాలతో రాజ్యాంగాన్ని ఇప్పటివరకు 105 సార్లు సవరించారు. భారత రాజ్యాంగ ప్రథమ లక్ష్యం.. ప్రజలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని అందించడమే. రాజ్యాంగం అనేది కేవలం ఓ చట్టపరమైన పత్రం కాదు. సమాజంలో అన్ని వర్గాల హక్కులు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భరోసా ఇచ్చే ముఖ్యమైన సాధనం. కుల, మత, లింగ, ప్రాంతీయ, భాషా పరమైన వివక్షకు ఆస్కారం ఇవ్వకుండా పౌరులందరికీ సమానత్వాన్ని ప్రసాదిస్తోంది. ఇందులో ముఖ్యమైనవి ఆరు ప్రాథమిక హక్కులు. అవి సమానత్వ హక్కు, స్వేచ్ఛా హక్కు, దోపిడీ నుంచి రక్షణ పొందే హక్కు, మత స్వేచ్ఛ హక్కు, విద్యా, సాంస్కృతిక హక్కు, రాజ్యాంగ పరిహారపు హక్కు. ఈ హక్కుల రక్షణే మన రాజ్యాంగానికి ప్రధాన స్ఫూర్తి. ప్రాథమిక హక్కులు పౌర స్వేచ్ఛను పరిరక్షిస్తూ, రాజ్యాధికారాన్ని పరిమితం చేస్తాయి. ఆదేశిక సూత్రాలు, సామాజిక, ఆర్థిక న్యాయాన్ని సాధించేందుకు రాజ్యాన్ని ఆదేశిస్తాయి. రాజ్యాంగం ప్రసాదించిన మత స్వాతంత్ర్యపు హక్కు మతపరమైన అల్పసంఖ్యాక వర్గాల్లో భద్రతా భావాన్ని కలిగిస్తుంది. మత, సాంస్కృతిక విషయాల్లో రాజ్యపు జోక్యాన్ని నిషేధిస్తుంది. రాజ్యాంగంలోని 17వ ప్రకరణ అనాదిగా కొనసాగుతున్న అంటరానితనమనే సాంఘిక దురాచారాన్ని నిషేధించింది.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వమే బెస్ట్

సమాఖ్య వ్యవస్థకు నాంది పలికిన అమెరికా రాజ్యాంగం మనల్ని ప్రభావితం చేసినప్పటికీ.. మన రాజ్యాంగ నిర్మాతలు అర్ధ సమాఖ్య వ్యవస్థ వైపు మొగ్గు చూపారు. బలమైన కేంద్ర ప్రభుత్వం, కేంద్రం సహకారంతో పనిచేసే రాష్ట్ర ప్రభుత్వాలతో కూడినదే అర్ధ సమాఖ్య పార్లమెంటరీ ప్రభుత్వం. భారత ప్రజలకు అధ్యక్ష, పార్లమెంటరీ తరహా వ్యవస్థల్లో ఏది బెస్ట్ అని పరిశీలించిన రాజ్యాంగ నిర్మాతలు పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్నే ఎంపిక చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు, వర్గాలకు పాలన బాధ్యతల్లో సముచిత స్థానాన్ని కల్పిస్తూ, అధ్యక్ష తరహా వ్యవస్థలో తలెత్తే అధికార కేంద్రీకరణను ఇది నివారిస్తుంది. ప్రజాస్వామ్య దేశాల్లో మూడింట రెండొంతుల ప్రభుత్వాలు దీనివైపు మొగ్గు చూపాయి. రాజ్యాంగానికి లోబడే న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు తమ విధులను నిర్వహించాల్సి ఉన్నదని, ఈ మూడు వ్యవస్థలు తమ పరిధిలో తాము పని చేస్తేనే సమన్వయం ఏర్పడుతుందని స్పష్టం చేసింది. కీలకమైన ఈ మూడు వ్యవస్థలు ఒక దాని విధుల్లో మరొకటి జోక్యం కారణంగా దేశ సమగ్రతకు, రాజ్యాంగ పవిత్రతకు భంగం ఏర్పడుతుంది. ఈ మూడు వ్యవస్థలు రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులను అధిగమించి లక్ష్మణరేఖలను దాటకూడదు.



మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రవీందర్ రెడ్డి, ఎంఈఓలు ఇస్లావత్ లచ్చిరాం, వాంకుడోత్ బాలాజీ, వెంకటేశ్వర్లు సైన్స్ అధికారి అప్పారావు (విశ్వంభర, మహబూబాబాద్)

## కాంగ్రెస్ మాజీ మంత్రి హయగ్రీవచారికి ఘన నివాళులు



విశ్వంభర, హనుమకొండ: హనుమకొండలో స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ మంత్రి కాంగ్రెస్ దిగ్గజం కీ.శే. హైగ్రీవాచారి 108 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాలర్పించి, ఆయన సేవలను కొనియాడారు. యంయల్‌సీ బస్వరాజ్ సారయ్య, ఏఐసీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, సీనియర్ నాయకులు సిదిరాల సుధాకర్, మాజీ కార్పోరేటర్ రేపల్లె శ్రీనాద్?, మాజీ కార్పోరేటర్ హన్మకొండ రాజేందర్ మాట్లాడుతూ హైగ్రీవాచారి వల్ల వరంగల్ లో కాంగ్రెసు పార్టీ అభివృద్ధికి ఎనలేని క్రుషి చేశారని వారు దేశంకోసం, తెలంగాణ కోసం నైజాం లకు వ్యతిరేక పోరాటంలో అండర్‌గ్రౌండ్ లో ఉండి ప్రాణాలకు తెగించి పనిచేశారని తెలిపారు. హైగ్రీవాచారి అనేక మందిని రాజకీయ నాయకులుగా తయారు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేపల్లె శ్రీరంగనాద్?,సునీల్, రమాదేవి, సునిత, పల్లవి యాదగిరి, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ కార్యక్రమంను విజయవంతం చేయాలి అరవింద్ శర్మ



విశ్వంభర, సరూర్ నగర్: ఈ నెల 29 న రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో చేపట్టే దీక్షదివస్ కార్యక్రమం ను విజయ వంతం చేద్దాం అని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ అన్నారు. సోమవారం ఆర్కే పురం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ దీక్షదివాస్ సంబంధించిన సన్నాహక సమావేశం మంగళ వారం శంషాబాద్ లోని రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయం లో నిర్వహించే కార్యక్రమం కు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నాయకులు హాజరు హౌతున్నట్లు ఆయన తెలిపారు.జిల్లా లోని ముఖ్య నాయకులు హాజరు కావాలి అని కోరారు.

## బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా



విశ్వంభర, మీర్ పెట్: మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ 4 వ డివిజన్ పరిధిలోని జిల్లెలగూడ రాఘవేంద్ర నగర్ కాలనీ నందు నూతనంగా ఏర్పాటుచేసిన “బాక్స్ క్రికెట్” ను ముఖ్య అతిథిగా మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మీర్ పెట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ సిద్దాల పద్మ అంజయ్య, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గోపి యాదవ్, నిర్వాహకులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఉత్తటూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల సైదులు కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం (విశ్వంభర, రామన్నపేట)

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టీపీటీఎఫ్ అభ్యర్థిని గెలిపించాలి

**వై. అశోక్ కుమార్‌ను గెలిపించాలని - ఉపాధ్యాయులకు టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం పిలుపు**




విశ్వంభర, హైదరాబాద్: ఉపాధ్యాయుల హక్కులు పరిరక్షణ,సమస్యల పరిష్కారం, విద్యారంగ అభివృద్ధి, ఉద్యమాలే ఎజెండాగా జరగాల్సిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ధన ప్రవాహం చుట్టూ తిరుగుతున్నాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో డబ్బు సంచుల తో ప్రవేశించి విద్యారంగాన్ని కలుషితం చేస్తున్నారు. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న టీపీటీఎఫ్ అభ్యర్థి, తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు వై. అశోక్ కుమార్ ను గెలిపించాలని టీపీటీఎఫ్ జనరల్ కౌన్సిల్ సమావేశం ఉపాధ్యాయలోకానికి పిలుపునిచ్చింది. హైదరాబాద్ అబిడ్స్ లోని ఫర్వానా హాల్లో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి సంస్థ రెండు సంవత్సరాల కార్యక్రమాల నివేదికను కౌన్సిల్లో ప్రవేశపెట్టడం జరిగింది. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కౌన్సిలర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నివేదిక పై చర్చించి ఆమోదించిడం జరిగింది. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి డబ్బు సంచుల తో ఉపాధ్యాయులను ప్రలోభాలకు గురి చేయడానికి వస్తున్నారని ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి ఉపాధ్యాయుల హక్కుల కోసం,విద్యా రంగ అభివృద్ధి కోసం పోరాడే సమరశీల అభ్యర్థినే ఎన్నుకోవాలని కోరారు. తాను అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణానికి కృషి చేసి సీపీయస్ రద్దు కోసం, సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, టైం స్కేల్ పొందడానికి పనిచేస్తానని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లకు కూడా ఎమ్మెల్సీ ఓటు హక్కు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రజాప్రతినిధిగా చట్ట సవరణకు కేంద్రానికి పంపాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధనపు ప్రధాన కార్యదర్శి యం.రవీందర్, ఉపాధ్యాయ దర్శిని పత్రిక ప్రధాన సంపాదకులు యం ప్రకాశ్ రావు, ఫెడరేషన్ సీనియర్ నాయకులు కె.వేణుగోపాల్, వి.మనోహర్ రాజు, బి.కొండల్ రెడ్డి,మైసా శ్రీనివాస్, ఏ.రాంచంద్రం, రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు యన్ తిరుపతి, డి.శ్రీనివాస్, పి.నారాయణమ్మ, పి.మహెందర్ రెడ్డి,యం. క్రిష్ణా రెడ్డి,ఎ.భాస్కర్ రెడ్డి కార్యదర్శులు కే.భోగేశ్వర్, యస్. కనకయ్య, ఆర్.రమేశ్, రాములు, జి.ఎల్లయ్య, .భుజంగరావు, యస్. కవిత పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే







విశ్వంభర, చారకొండ: నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో చరకొండ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అదనం గదులను నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య సంక్షేమం కొరకై అధిక నిధులు కేటాయిస్తూ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా విద్యార్థులకు కావలసిన అన్ని రకాల వసతులను సమకూరుస్తుందని అన్నారు. గత కొద్ది రోజుల క్రితమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులకు డైట్ మెస్ చార్జీలు పెంచడం జరిగింది. కావునా విద్యార్థులు అందరూ కూడా కష్టపడి చదువుతూ ప్రతి ఒక్కరు ఉన్నత లక్షలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విద్యార్థులకు సూచించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్, మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్, సింగల్ విండో ఛైర్మన్ గురువయ్య గౌడ్, ప్రజా ప్రతినిధులు అధికారులు కేజీబీవీ అధికారులు సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా వసతి గృహాలు తనిఖీ

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



విశ్వంభర, మహబూబాబాద్: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం జిల్లా పరిషత్ హై స్కూల్, జామండ్లపల్లి అంగన్వాడీ కేంద్రం, బాలికల ఆశ్రమ హై స్కూల్ ముత్యాలమ్మగూడెం, టీజీ డబ్ల్యూ ఆర్ఇఐఈఎస్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూములు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని, ఆహారం వన్డే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల యొక్క వ్యక్తిగత పరిశుభ్రత మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం విద్యార్థినీ, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రిన్సిపల్లు, ఆర్ సీ ఓ లు, నిత్యం గమనిస్తూ ఉండాలని, ప్రత్యేక అధికారులు కూడా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కురవి మండల ప్రత్యేక అధికారి నరసింహస్వామి, కేజీవీబీ, మోడల్ హై స్కూల్ నేరెడ, డోర్నకల్ ప్రత్యేక అధికారి నరసింహ మూర్తి, డోర్నకల్లో వసతి గృహాలను పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రత్యేక అధికారులు వసతి గృహాల నిర్వహణపై నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ ప్రభుత్వ సూచనల ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రభుత్వాలు మారినా రోడ్లు మారలేదు

**పటాన్ చేరు నుండి పెద్ద కంజర్ల వరకు రోడ్ల పనులు వెంటనే ప్రారంభించాలి**



విశ్వంభర, పటాన్ చేరు: సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం పటాన్ చేరు నుండి ఇంద్రేశం,పెద్ద కంజర్ల శివనగర్ మరియు ఇంద్రేశం చౌరస్తా నుండి రామేశ్వరం బండ గ్రామం వరకు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని మండల అధ్యక్షుడు కావాలి వీరేశం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పటాన్ చేరు నియోజకవర్గం పరిధిలోని ఇంద్రేశం చౌరస్తా వద్ద కార్యక్రమానికి విచ్చేసిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జనరల్ సెక్రెటరీ కొల్కూరి రాజశేఖర్ రెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన రోడ్లు మారలేదని అన్నారు. పెద్దపెద్ద వాహనాలతో రోడ్డు పెద్ద పెద్ద గుంతలుగా పడి రోడ్డు ప్రమాదకరంగా మారిందని అన్నారు. వ్యాపారస్తులకు, స్కూల్ పిల్లలకు, చుట్టుపక్కల గ్రామాల నుండి పాల వ్యాపారులు పాలు తీసుకు పోవడానికి, ఇబ్బందిగా ఉంది పటాన్ చేరు నుంచి పెద్ద కంజర్ల వరకు 100 ఫీట్ల రోడ్డు వేస్తామని శిలాపలకాలకే అంకితమైన నాయకులు, ఇప్పటికైనా ప్రజల అవసరాల మీద దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి,జిల్లా జనరల్ సెక్రెటరీ కోలుకూరి రాజశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకుడు నర్సింగ్ రావు,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా,మండల ధ్యక్షుడు వీరేశం, జిన్నారంమండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, అమీన్పూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్, పటాన్ చేరు పట్టణ అధ్యక్షుడు నరేష్ ముదిరాజ్,మండల ఉపాధ్యక్షుడు ధనుంజయ గౌడ్ బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడీ సాయిబాబా పై తప్పుడు ప్రచారం చేయడం తగదు



విశ్వంభర, చింతపల్లి: దేశ వ్యాప్తంగా శ్రీ షిరిడీ సాయిబాబా పై గత కొద్దికాలంగా సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టేందుకు ఈ నెల 27న బుధవారం ఉదయం 9 గంటలకు షిరిడీ సాయి భక్త ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ లోని అన్ని షిరిడీ సాయి మందిరాల నిర్వాహకుల సమావేశాన్ని హైదరాబాద్ వేదికగా నాగోల్ లోని దేవకి కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేస్తున్నట్లు చింతపల్లి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం ఛైర్మన్ మంచికంటి ధనుంజయ తెలిపారు. ఈ కార్యక్రమానికి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ షిరిడీ సీఈఓ శ్రీ గోరక్ష గాడిల్కర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం లోని అన్ని షిరిడీ సాయి మందిర నిర్వాహకులు ఛైర్మన్, ప్రెసిడెంట్, సెక్రెటరీ, ట్రెజరర్లు ఈ మహా కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలన్నారు. మరింత సమాచారం కొరకు, ఫోన్ నంబర్ 8885003535 ను సంప్రదించాలన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీ నాయక్



విశ్వంభర, మహబూబాబాద్: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ద్వేయం అని తెలిపారు. అన్నదాతలు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులను రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ గంట సంజీవరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బండారి వేంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దశ్రు నాయక్, మండల పార్టీ నాయకులు,డైరెక్టర్లు, జిల్లా నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు, రైతులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌ను విజయవంతం చేయాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. రాజేందర్**

విశ్వంభర, భూపాలపల్లి: రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ- హైదరాబాద్ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ న్యూఢిల్లీ ఆదేశానుసారంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డిసెంబర్ 7, 8 తేదీలలో శాంతినికేతన్ హై స్కూల్ (ఓల్డ్ గుడ్ మార్నింగ్ హై స్కూల్) లో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ మేళ నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖ అధికారి యమ్. రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్ ఈ క్రింది సబ్ థీమ్ ఆధారంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఆహారం, ఆరోగ్యం మరియు పరిశుభ్రత, రవాణా మరియు కమ్యూనికేషన్, సహజ వ్యవసాయం, విపత్తు నిర్వాహణ, మ్యాథమెటికల్ మోడలింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్, వ్యర్థాల నిర్వహణ, రిసోర్స్ మేనేజ్మెంట్ పై సబ్ థీమ్ ల ఆధారంగా ప్రాజెక్టులను విద్యార్థులతో తయారు చేయించి ప్రదర్శించాలని తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్ లో అన్ని ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు మోడల్ స్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే, మైనారిటీ, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

## లంబాడీలపై జరుగుతున్న అక్రమ కేసులపై కేటీఆర్‌కు వినతిపత్రం



విశ్వంభర, మహబూబాబాద్: మానుకోట గిరిజన రైతు ధర్నాకి విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి లగచర్లలో జరుగుతున్న అన్యాయాన్ని ఖండించాలని, లగచర్ల రోటిబండ తండాలో లంబాడీల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేలా పోరాటం చేయాలని, సేవాలాల్ సేన వినతి పత్రం సమర్పించింది. నేటి ధర్నాకు సేవలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్ గారి ఆదేశానుసారం సేవాలాల్ సేన మానుకోట జిల్లా కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్,జాతీయ నాయకులు ధరావత్ మోతిలాల్ నాయక్, రాష్ట్ర నాయకులు మాలోత్ సురేష్ నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాధావత్ రాంబాబు నాయక్, విద్యార్థి సేన జిల్లా నాయకులు భూక్య రాంబాబు నాయక్, చిన్న గూడూరు సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బాదావత్ సురేష్ నాయక్ లు సంఘీభావం, మద్దతు తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలకు షోకాజ్ నోటీసులు



విశ్వంభర, ఆమనగల్లు: అమంగల్ పట్టణంలోని పట్టణంలో మండల విద్యాధికారి పాండు పలు పాఠశాలల లో సాధారణ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా పట్టణంలోని రిషి టాలెంట్ స్కూల్ ని సందర్శించారు. గత నవంబర్ 11 న సందర్శించినప్పుడే అక్కడ విద్యార్థులకు సంబంధించిన మూత్రశాలల తలుపులు మరమ్మత్తు చేసి సరి చేయాలని సూచించారు. అయినను విద్యాసంస్థ నిర్వాహకులు స్పందించక దాన్ని అలాగే వదిలేశారు. సోమవారం నిర్వహించిన తనిఖీల్లో వాటి పరిస్థితి ఎలా ఉందని తిరిగి మళ్లీ పరిశీలించారు. ఇంతవరకు మూత్రశాలల పరిస్థితి మారకపోవడంతో విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్న విషయాన్ని ఆయన గమనించారు. రిషి టాలెంట్ పాఠశాల యాజమాన్యం ఆ విద్యార్థులని వారు అనుమతి పొందిన భవనంలో కాకుండా మరోచోట నిబంధనలకు విరుద్ధంగా ప్రైమరీ పాఠశాలను నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా హాస్టల్ ను సైతం నిర్వహిస్తున్నట్లు తనిఖీలలో స్పష్టమయింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను, హాస్టల్ ను నిర్వహిస్తున్నందుకు వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీస్ ని జారీ చేశారు. దీని పై జిల్లా విద్యాధికారికి నివేదిస్తామని ఎంఈఓ తెలిపారు.విద్యార్థులకు వసతులు కల్పించాలి, ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా పాఠశాలలు నిర్వహించాలి అని తెలియజేశారు.

## రామన్నపేటలో ఘనంగా సదర్ సమ్మేళనం



విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. రామన్నపేటలో యాదవ సంఘ భవనం కోసం తన ఎమ్మెల్యే నిధుల నుండి 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ ఇచ్చారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ గీత రైతులకు అందుబాటులో ఉండాలి



విశ్వంభర, కడ్తాల్: నూతనంగా ఎన్నికైన అమనగల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్ ని మక్తా మాధారం కెనరా బ్యాంక్ మేనేజర్ సేవ్య నాయక్ ఘనంగా సన్మానించారు. మాక్త మాధారం గ్రామానికి చెందిన యాట గీత నరసింహ ముదిరాజ్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా ఎన్నిక కావడం వల్ల గ్రామానికి మేలు జరుగుతుందని అన్నారు. రైతులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ మంచి కార్యక్రమాలు చేపట్టాలి అని సెవ్య నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ స్టాఫ్ జయరామ్, నహిం, రాఘవేందర్, కడ్తాల్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు, బాల్ రాజ్ చంద్రయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

## డాక్టర్ వెన్నెల పదవీ బాధ్యతల స్వీకరణకు హాజరైన మధు యాష్కీ



విశ్వంభర, ఎల్బీనగర్: జూబ్లీహిల్స్ లోని తెలంగాణ సాంస్కృతిక సారధి భవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి ఛైర్ పర్సన్ గా డాక్టర్ వెన్నెల పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ హాజరు అయ్యారు. వెన్నెల కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గద్దర్ సతీమణి విమల ని పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు సాంస్కృతిక కళాకారులు, గాయకులు నల్లగొండ గద్దర్ నరసింహారెడ్డి, ఏపూరి సోమన్న, దరువు ఎల్లన్న తదితరులు మధుయాష్కీని కలిసి మాట్లాడారు.

## గ్రామపంచాయతీ వార్డుల విభజనపై రాజకీయ పార్టీల సమావేశం



విశ్వంభర, ఆమనగల్లు: రాష్ట్ర ఎన్నికల కమీషనర్, తెలంగాణ రాష్ట్ర కమిషన్ హైదరాబాద్, సుచనల మేరకు గ్రామ పంచాయతి వార్డ్ విభజన సూచించు సప్లిమెంటరీ ఓటర్లు గ్రామ పంచాయితీలలోని వార్డుల వారీగా పొందుపరిచారు. దీనికి సంబంధించిన సమావేశం ఈనెల 26 న మధ్యాహ్నం 3.గం.లకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమనగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో కుసుమ మాధురి తెలియజేశారు. కావున మండలంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

## ఉచిత వైద్యం, విద్య అందించి పేదల సమస్యలు తీర్చాలి: ధర్మ సమాజ్ పార్టీ

విశ్వంభర, రంగారెడ్డి: ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పేద మధ్యతరగతి వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం రంగారెడ్డి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఉచిత విద్య, వైద్యం, రైతులకు పేద ప్రజలకు సంబంధించిన 5 సమస్యలను తీర్చాలని డిమాండ్ లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు అబ్దుల్ రెహమాన్, రాఘవేంద్ర ముదిరాజ్, రాష్ట్ర నాయకులు తులసి గారి రవీందర్. రంగారెడ్డి జిల్లా కన్వీనర్లు రాకేష్, అమరేందర్ రంగారెడ్డి జిల్లా నాయకులు, కల్వకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ వంకేశ్వరం రమేష్, మాడుగుల మండల నాయకులు హరి, మహేష్ హరి కృష్ణ తలకొండపల్లి మండల నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత, క్రమశిక్షణకు మారుపేరు సగరులు

- సగర కులస్తుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతా
- పీఏసీ చైర్మన్, లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



విశ్వంభర కూకట్ పల్లి : అన్ని కులాల అన్ని వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం పాటుపడుతోందని, నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరైన సగరుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటు పడతానని పీఏసీ ఛైర్మన్ శేర్లింగంపల్లి శాసనసభ్యులు హరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో గల సగర సంగం కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనం ప్రారంభోత్సవానికి స్థానిక కార్పొరేటర్ రోజా దేవి రంగారావుతో కలిసి పీఏసీ ఛైర్మన్, శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార ప్రభుత్వం అన్ని వర్గాల అన్ని కులాల శ్రేయస్సు కోసం పాటుపడుతోందని చెప్పారు. ప్రధానంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సగర కులస్తులతో తనకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని చెప్పారు. క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో సగర కులస్తులు వ్యవహరిస్తూ ఉంటారన్నారు. మిగతా కుల సంఘాలకు సగర సంఘ వారు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. నిరంతరం తాను నియోజకవర్గ అభివృద్ధి పైనే దృష్టి పెడతానని అందులో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నానని చెప్పారు. గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధిని తాను ఎమ్మెల్యే అయిన తర్వాత చేపట్టి శేర్లింగంపల్లి నియోజకవర్గం ముఖచిత్రాన్ని అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మార్చి వేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ తనకు మద్దతు తెలిపి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు రుణపడి ఉంటూ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సగర మహిళా సంఘం వారు మహిళకు టు శిక్షణ కేంద్రానికి కుట్టు మిషన్లు ఇవ్వవలసిందిగా అభ్యర్థించగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అలాగే సగర మహిళ భవనం నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తానని అరికెపూడి గాంధీ హామీ ఇచ్చారు. జగద్గిరిగుట్ట సగర సంగం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, జగద్గిరిగుట్ట సగర సంగం అధ్యక్షులు ఆస్కానీ కొండయ్య సగర్, కోశాధికారి కొమ్ముల రాజేష్ సగర్, సగర సంగం రాష్ట్ర నాయకులు కే పి రామ్ సగర్, కె.పి రాములు సగర్, ఎం రాములు సగర్, జి సత్యనారాయణ సగర్ మరియు గౌరవ సలహాదారులు, సగర మహిళా సంఘం అధ్యక్షురాలు జి కుసుమ సగర్, కోశాధికారి సిహెచ్ జ్యోతి సగర్, వార్డు కమిటీ సభ్యులు చంద్రమోహన్ సగర్, యువజన సంఘం అధ్యక్షులు ఎం మురళి సగర్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శేఖర్ సగర్, కోశాధికారి సంపత్ సగర్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యానికి ధ్యానం, వ్యాయామం అవసరం

మానసిక ఆరోగ్య శిక్షకుడు రాహుల్ మండల్



విశ్వంభర, సంగారెడ్డి: మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం ధ్యానం, శారీరక వ్యాయామం, సామాజిక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడంతో పాటు జీవన సమతుల్యతను కొనసాగించాలని.. తద్వారా సానుకూల దృక్పథంతో ముందుకు సాగిపోవచ్చని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ మానసిక ఆరోగ్య శిక్షకుడు రాహుల్ మండల్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెంటార్లకు 'అవగాహన ద్వారా సాధికారత మానసిక ఆరోగ్య ప్రథమ చికిత్స శిక్షణ' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. మానసిక ఆరోగ్యంపై అవగాహనను కల్పిస్తూనే, దాని బహుముఖ స్వభావాన్ని రాహుల్ ఆవిష్కరించారు. ఇది మన మనస్సు యొక్క కలయికగా ఆయన అభివర్ణిస్తూ, ఇందులో ఆలోచనలు, భావాలు, సామాజిక స్వభావాలు ఉంటాయన్నారు. ఇంటెలిజెన్స్ కోషెంట్ (ఐక్యూ), ఎమోషనల్ కోషెంట్ (ఈక్యూ), సోషల్ కోషెంట్ (ఎస్ క్యూ)ల గురించి వివరిస్తూ, వర్తమాన సమాజంలో ఈక్యూ, ఎస్ క్యూలకు పెరుగుతున్న ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. ఈ ఫ్రేమ్ వర్క్ ల ప్రకారం మానసిక ఆరోగ్యం అంటే ఏమిటో మనం అర్థం చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఆరోగ్య సవాళ్లను గుర్తించడానికి, ప్రతిస్పందించడానికి తగిన నైపుణ్యాలు సమకూర్చుకునేలా అధ్యాపకులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా రాహుల్ ఉపన్యసించారు. మానసిక కుంగుబాటుకు సంబంధించిన సంకేతాలు, లక్షణాలను గుర్తించడంలో అధ్యాపకులు అప్రమత్తంగా ఉండాలని, తగిన విధంగా స్పందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. గీతం ప్రాంగణం లోపల, వెలుపల ఉన్న సహాయక సేవలను విద్యార్థులకు ఎలా సూచించాలో తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. శారీరక, విద్యా, ప్రవర్తన, భద్రత, అత్యవసర సంకేతాలతో సహా విద్యార్థి బాధపడుతున్నట్టు సూచించే కీలక సూచికలను రాహుల్ మండల్ వివరించారు. అధ్యాపకుల కోసం ఆయన ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళికను అందించారు. విద్యార్థులతో కలగలుపుగా ఉండాలని, ముందే ఓ అభిప్రాయానికి వచ్చినట్టు కాకుండా సంభాషణలను ప్రారంభించాలని, స్వీయ-హాని లేదా ఆత్మహత్య ప్రమాదాన్ని అంచనా వేయాలని, అవసరమైనప్పుడు వృత్తిపరమైన సాయం పొందాలని విద్యార్థులను ప్రోత్సహించాలని అధ్యాపకులకు సూచించారు. ఆచరణాత్మక వ్యూహాలతో పాటు, విద్యార్థులు, అధ్యాపకులు. ఇద్దరికీ స్వీయ-సంరక్షణ, క్షేమం అభ్యాసాల ప్రాముఖ్యతను కూడా రాహుల్ వివరించారు.

## రాజ్యాంగ దినోత్సవం, ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి



విశ్వంభర, భూపాలపల్లి: నవంబర్ 26, 2024 న భారత రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు అన్ని గ్రామ పంచాయితీలు, జిల్లాలోని అన్ని అమృత్ సరోవర్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం, ప్రజాపాలన - ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గుర్తించిన ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు, ఉపాధిహామీ పనులు ప్రారంభించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతిలో ఉపాధి హామీ పథకం కింద కనీసం ఒక పనిని ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలలో ఉపాధిహామీ పథకంలో అత్యధిక రోజులు పని చేసిన వ్యక్తులను గుర్తించి సత్కరించాలని పేర్కొన్నారు. పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణలో కీలక పాత్ర పోషించిన పారిశుధ్య కార్మికులకు, గ్రామ పంచాయితీల నర్సరీలు నిర్వహణ, హరితహారం కార్యకలాపాలలో విస్తృతంగా పాల్గొన్న వ్యక్తులను గుర్తించి సన్మానాలు చేయాలని తెలిపారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రభుత్వ అధికారులతో సహా స్థానిక ప్రజల భాగస్వామ్యంతో అన్ని అమృత్ సరోవర్ సైట్లలో ప్రత్యేక వేడుకలు నిర్వహించాలని తెలిపారు. నవంబర్ 26 న ఉదయం 11 గంటలకు రాజ్యాంగ పీఠికను చదవడం, పీఠిక భావజాలాన్ని కమ్యూనిటీ గ్రూపులు, ప్రభుత్వ అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో అన్ని అమృత్ సరోవర్ ప్రదేశాలలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, ఆర్డీఓ మంగీలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నా పోటీకి అనుమతించాలి

- డా. అజయ్ కుమార్ యాదవ్



విశ్వంభర, బషీర్ బాగ్: స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నా పోటీకి అనుమతించాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ముగ్గురు పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో (సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ) పోటీ చేయరాదని 1995లో చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. దీంతో దక్షిణ భారతదేశంలో జనాభా తగ్గుముఖం పట్టిందన్నారు. ఉత్తర భారత దేశంలో జనాభా పెరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో జనాభా తగ్గిపోయిందన్నారు. దీని ద్వారా రాబోయే కాలంలో డీలిమిటేషన్ ద్వారా ఎంపీ, ఎమ్మెల్యే సంఖ్యను జనాభా నిష్పత్తి ప్రకారం జరుగుతుందన్నారు. అప్పుడు ఉత్తర భారత దేశంలో ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల సంఖ్య పెరుగుతుందన్నారు. దక్షిణ భారతదేశంలోని ఎంపీల సంఖ్య తగ్గుతుంది దీంతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాలు ముఖ్యంగా ముగ్గురు పిల్లల నిబంధనను స్థానిక సంస్థలలో పోటీ చేయడానికి వీలు కల్పిస్తూ సడలించాలన్నారు. ఈ బిల్లును సడలిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసనసభలో తీర్మానించాడన్నారు. అదేవిధంగా మిగతా దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా వెంటనే ముగ్గురు పిల్లల నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో ముగ్గురు పిల్లలు ఉన్న వారిని పోటీ చేయుటకు అనుమతించాలని సీఎం రేవంత్ రెడ్డిని అజయ్ కుమార్ యాదవ్ కోరారు

## దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



విశ్వంభర, పటాన్ చేరు: నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజక వర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్ధార్థ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం పనులకు సోమవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతన ద్వారా మానసిక ప్రశాంత కలుగుతుందని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200కు పైగా దేవాలయాలు నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, ఈర్ల శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడతో శారీరక దృఢత్వం పెరుగుతుంది : దేప భాస్కర్ రెడ్డి



విశ్వంభర, మహేశ్వరం: మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ యువకులు సంగెం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో వాలీబాల్, షటిల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల్లలో పాల్గొనడం సంతోషకరంగా ఉంది అని అన్నారు. మనిషి జీవితంలో చదువు, సంపాదనతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఎంతో అవసరం అని అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచితే యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యదయ్య, అనంత రెడ్డి, జలాకృష్ణ ముదిరాజ్, చేపంగి జంగయ్య, సత్యం, కట్టెల రాజశేఖర్, రాజు, ప్రశాంత్, మల్లేష్, శ్రీకాంత్, మున్న, బన్నీ పాల్గొన్నారు.

## మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైంది బీసీల శక్తి ఎంటో తొందర్లోనే చూపిస్తాం



విశ్వంభర, నందిగామ: రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు మేక్కొండ నరేష్ ఆధ్యక్షతన నందిగామ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. నందిగామ మండల కమిటీ అధ్యక్షుడిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా రాఘవేందర్ చారిలను నియమించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ లు రోజు రోజుకి పూర్తిగా వెనుకబడి పోతున్నారని బీసీ లు ఇప్పటికైనా మేల్కోవాలని దేశం అంతటా బీసీ లు ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని బీసీ లు మౌనం వీడాల్సిన సమయం ఆసన్న మైందని వారు అన్నారు. బీసీ లకు కేంద్ర రాష్ట ప్రభుత్వాలు అన్ని రంగాలలో 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని వారు అన్నారు. బీసీ లు ఐక్యమై తిరగబడితే ఏ పార్టీలు తట్టుకోలేవని, బీసీ లను చిన్న చూపు చూడొద్దని హెచ్చరించారు. బీసీ ల శక్తి ఎంటో తొందరలోనే చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు సతీష్, గిరి రామ్ చందర్, శివ కుమార్ చారి, మల్లేష్ యాదవ్, బాలకృష్ణ, రాము, చారి, అరవింద్, శ్రీను, మల్లేష్, రాకేష్, రాజశేఖర్, రామకృష్ణ, ప్రవీణ్, శంకర్, రాఘవేందర్, మని చారి, శ్రీకాంత్ నరేష్ గౌడ్, కుమ్మరి శేఖర్ పాల్గొన్నారు.

## పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం



విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో సోమవారం జిల్లా పశుగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. తొలుత కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడలను ప్రదర్శించి, ఈ శిబిరం ద్వారా ఎదకు రానటువంటి పశువులకు పరీక్ష చేసి, చికిత్స చర్యలు చేపట్టడం, చూడి పరీక్షలు చేయడం, అలాగే పశువులలో వివిధ రకాల గర్భకోశ సంబంధిత వ్యాధులను గుర్తించి చికిత్స చేయడం జరిగిందన్నారు. తదనంతరం 31దూడలకు నట్టల నివారణ మందులను త్రాగించారు. అనారోగ్యంతో ఉన్నటువంటి పశువులను పరీక్షించి, సరియైన చికిత్సను అందించారు. అదేవిధంగా 156 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశుసంపద పెంపుదలలో భాగంగా కృత్రిమ గర్భధారణ యొక్క ప్రాముఖ్యతను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఇందిర, ప్రాథమిక పశువైద్య కేంద్రం వైద్యులు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ వెంకటేష్, డి.ఎల్.డి.ఎ పర్యవేక్షకుడు మహేష్, సహాయకులు భానుచందర్, మౌనిక, గోపాలమిత్రలు సురేష్, మల్లేష్, నరసింహ, ముత్తయ్య, రైతులు కడారి నాగరాజు, ఆవుల యాదయ్య, చల్ల సత్యసాయి, ఆవుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ వివాదాలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



విశ్వంభర, భూపాలపల్లి: సివిల్ వివాదాలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివస్ కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన 18 మంది నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించి, వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను అదేశించారు. అలాగే ప్రజల ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. అలాగే శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

## రెండు రోజులలో సమగ్ర కుటుంబ సర్వే ముగియనుంది

### ఇప్పటివరకు సర్వేలో నమోదు చేసుకొని వారు నమోదు చేయించుకోవాలి



– షాద్ నగర్ పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకన్న విశ్వంభర, షాద్ నగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సామాజిక, ఆర్థిక, విధ్య రాజకీయ కుల గణన సర్వే షాద్ నగర్ పురపాలక సంఘ పరిధిలో 28 వార్డులలో రెండు రోజుల్లో ముగియనుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని షాద్ నగర్ పుర కమీషనర్ వెంకన్న తెలిపారు. ఇట్టి సర్వే చేసే సమయంలో అందుబాటులో లేని వారు, తమ వివరాలు నమోదు చేసుకోవాలనుకొనేవారు ఆసిస్టెంట్ సి. రాంచందర్ రావు, ఫోన్ నంబర్ 9959909909 తో గాని, లేదా పురపాలక సంఘ కార్యాలయములో గాని సంప్రదించి మీ ఏరియా కు సంబందించిన ఎన్యూమరేటర్ వద్ద తమ వివరాలు
నమోదు చేసుకోగలరని తెలిపారు.

## దృష్టిలోపాన్ని సరిచేస్తున్న ఐక్యత సేవలు చిరస్మరణీయం

### - ఎక్సైజ్ సీఐ బైద్యనాథ్ చౌహాన్



విశ్వంభర, ఆమనగల్లు: ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బైద్యనాథ్ చౌహన్ సందర్శించారు. ఆయన నియోజకవర్గంలో చేస్తున్న సేవలు, దృష్టిలోపాన్ని సరి చేస్తున్న సేవలు చిరాస్మరణీయమని అన్నారు. అమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నడుస్తుందని సోమవారం వరకు నాలుగు వేల మందికి పైగా పరీక్షలు నిర్వహించగా దాదాపు 5,000 వేల మందికి కంటి అద్దాల పంపిణీ చేశామని,150 మంది పేషంట్ల కు కంటి శుక్లాల ఆపరేషన్ చేసినట్లు వరప్రసాద్ రెడ్డి తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, అభినవరెడ్డి, మల్లయ్య, తెలిపారు.

## ఎమ్మెల్యే ని సన్మానించిన నూతన మార్కెట్ కమిటీ



విశ్వంభర, ఆమనగల్లు: ఆమనగల్లు మార్కెట్ కమిటీకి నూతనంగా ఎన్నికైన పాలక వర్గం, ఛైర్మన్ యాట గీత నర్సింహ, వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి హైదరాబాద్ లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. వారితో పాటు డైరెక్టర్లు అజీమ్, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, రవీందర్, నరేష్, రమేష్, శామ్, జగదీష్, యాదయ్య, సంపత్, పాండు రంగయ్య లు కృతజ్ఞతలు తెలిపి ఎమ్మెల్యే ని శాలువా తో సన్మానించారు. రైతుల సంక్షేమానికి అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన పాలకవర్గానికి సూచించారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

### - భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



విశ్వంభర, భూపాలపల్లి: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి వచ్చిన దరఖాస్తులలను పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తులు పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 54 మంది దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమీక్ష




విశ్వంభర, భూపాలపల్లి: చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నేతృత్వంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, విద్యుత్, మెగా ప్రాజెక్టు అధికారులతో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన 60 వేల మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరాకు ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనలు మేరకు తక్షణమే అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇసుక రవాణా లో వే బిల్స్, ట్రాన్సిట్ ఫారాలు జారీ చేయాలని తెలిపారు. ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపించాలని తెలిపారు. భూ సేకరణ పూర్తి చేసిన ప్రాంతాల్లో వెంటనే పనులను ప్రారంభించాలని ఇరిగేషన్ ఇంజినీర్లను ఆదేశించారు. వచ్చే నెల 5వ తేదీన డ్రై రన్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. డ్రై రన్ నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని, సమన్వయం లోపం లేకుండా కార్యాచరణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయం, పనుల ప్రాముఖ్యతను ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశం చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచడానికి కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఇరిగేషన్ ఈ ఈ యాదగిరి, మైనింగ్ ఏడి జయరాజ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్హూర్ నాయక్, ఆర్డీఓ మంగిలాల్, మెగా ప్రాజెక్టు ఏజిఎం వైవీ రావు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించాలి :డాక్టర్ జి. మురళీధర్



విశ్వంభర, మహబూబాబాద్: కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు పక్షోత్సవాల నిర్వహణ లో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి కార్యలయం లో వైద్యాధికారులకు, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్స్, లేప్రసి నోడల్ సూపర్వైజర్స్ ల తో జరిపిన సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. డిసెంబర్ 2 వ తేధి నుండి 15 వ తేధి వరకు నిర్వహిచే కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమములో ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. గృహ సందర్శనలో ఆశా కార్యకర్తలు కుటుంబంలోని ఇంటి సభ్యులందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలని అన్నారు.

అనంతరం జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపైన సమీక్ష నిర్వహిస్తు గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపు నమోదు చేయాలని, గర్భిణీ స్త్రీలు ప్రసవానంతరం ఆశా కార్యకర్తలతో పాటు గృహ సందర్శన చేసి ఫాలోఅప్ చేయాలని, స్త్రీలకు సంబంధిచిన రుగ్మతలు ఏమైనా ఉంటే వాటిని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి గాని రిఫర్ చేయాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మి నారాయణ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్య, యెల్లయ్య, వనకర్, లవరం, ఆరోగ్య విద్యా బోదకులు, రాజు, గీత, పురుషోత్తమ్, శారధ, సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ, ఇంచార్జ్ డీ పీ హెచ్ ఎన్ మంగమ్మ, వైద్యాధికారులు, లేప్రసి నోడల్ సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ ఫెస్ట్ పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం




విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం మునిపంపుల ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14 నుండి 24 వరకు నిర్వహించిన చిల్డ్రన్స్ ఫెస్ట్ (పిల్లల పండుగ) సాహితీ సాంస్కృతిక పోటీల్లో భాగంగా బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం స్థానిక భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. చిన్నారి గంటపాక శ్రేష్ఠ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అఖిల భారత లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలకు సాహితీ- సాంస్కృతిక పోటీల్లో ప్రతిభను వెలికి తీసేందుకు, సామాజిక బాధ్యతను గుర్తించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. చిన్నారులు సామాజిక బాధ్యతను, సాహిత్య దృక్పదాన్ని చిన్నతనం నుండే అలవర్చుకొని భవిష్యత్తులో సన్మార్గంలో నడపాలని అన్నారు. దేశభక్తియుత భావాలతో బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అలరించిన సంస్కృతిక పోటీలు, విద్యార్థులు వివిధ సాంస్కృతిక పోటీల్లో భాగంగా ఆట-పాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిల్లల పండుగ సందర్భంగా శాస్త్రీయ నృత్యం, పాటలు, కవిత్వాలు, వేమన పద్యాలు, కథలు, చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాసం తదితర పోటీల్లో 110 మంది చిన్నారులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు స్వతహాగా నేర్చుకొని వస్త్రాదారణతో పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెలిమినేటి మల్లేశం, మేడి మధుబాబు, గంటెపాక ముత్యాలు, తొలుపునూరి చంద్రశేఖర్ లు పాల్గొని బహుమతి అందజేశారు. భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు బొడ్డుపల్లి వెంకటేశం, గంటెపాక శివకుమార్, నోముల రమేష్, తొలుపునూరి శ్రీనివాస్, జంపాల అండాలు, తాళ్లపల్లి జితేందర్, కుక్కడపు స్వామి, పులిపలుపుల నాగార్జున, పోగులు ఉపేందర్, తుర్కపల్లి నరేష్, ఎడ్ల ధనమ్మ, జోగుల ధనలక్ష్మి, బొడ్డుపల్లి సంధ్య, ఎండి రిజ్వాన, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడకండి, వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



విశ్వంభర, కడ్తాల్: కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా మార్కెట్ ఛైర్మన్ యాట గీతా నరసింహతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరి 10వ తేదీ వరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులెవరు ఆందోళన చెందవద్దని రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేందుకే సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ధాన్యం తూకం వేసిన మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2330, కాగా రెండో రకానికి రూ. 2300లుగా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి దాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500ల బోనస్ ఇవ్వనుందని, ఇప్పటికే రైతుల ఖాతాలో బోనస్ జమ అవుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు దర్జాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ యాట గీత, వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

### - జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి



విశ్వంభర, భూపాలపల్లి: ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎఫ్ఏక్యూ ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు డబ్బులు చెల్లింపు కోసం వెంటనే ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ కృష్ణారెడ్డి తెలిపారు. అధికారులు రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించడం, నిర్దేశిత ప్రమాణాలను పాటించడం, చెల్లింపుల్లో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవడం గురించి వివరించారు. 17 శాతం తేమ వచ్చిన ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడితే కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలే భాధ్యత ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు పంపాలని, ధాన్యం రవాణా సమాచారం మిల్లర్లుకు ఇవ్వాలని తద్వారా హమాలీలను సిద్ధంగా ఉంచడానికి, దిగుమతులు జాప్యం కాకుండా ఉంటుందని తెలిపారు. రైతులు ధాన్యంతో పాటు బ్యాంక్ పాసు బుక్, పట్టాదారు పాసు బుక్, ఏఈఓ ధృవీకరణ, ఆధార్ కార్డు జిరాక్స్ తేవాలని సూచించారు. ధాన్యం రావడం ప్రారంభమైందని అన్ని జాగ్రత్తలతో తగు ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. సన్న, దొడ్డు రకం ధాన్యం బస్తాలు గుర్తు పట్టేందుకు వీలుగా ఎరుపు, ఆకుపచ్చ రంగులు గుర్తులు వేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, పీఏసీఎస్ ఛైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, వైస్ ఛైర్మన్ సిరిగినేని బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే



విశ్వాంభర, పెద్ద శంకరంపేట: నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్థానిక మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. నారాయణఖేడ్ మండలం సంజీవన్ రావుపేట్ గ్రామానికి చెందిన సాబా బేగం ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 23,500 రూపాయలు, సిర్గాపూర్ మండలం బొక్కస్ గామ గ్రామని చెందిన లక్ష్మణ్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు 25,500 రూపాయల చెక్కును మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి లబ్ధిదారుల అందజేశారు. సిర్గాపూర్ మండలం గోసాయిపల్లి గ్రామానికి చెందిన సుమలత ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 12,000 రూపాయల చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ జడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, తాజా మాజీ ఎంపీటీసీ భూపాల్, తాజా మాజీ సర్పంచ్ విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పోచయ్య, శ్రీధర్ పటేల్, నాయకులు సత్యం, గణపతి, దస్తగిరి తదితరులు ఉన్నారు. వారితోపాటు మాజీ సర్పంచ్ సాయ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ గౌడ్, స్కూల్ ఛైర్మన్ గంగారం, నల్లావాగు మాజీ ఉపసర్పంచ్ నాగభూషణం, నర్సింలు, మల్గొండ తదితరులు ఉన్నారు.

## బరిగెల హేమలత రాజు గౌడ్‌ను సన్మానించిన ఎంపీ ఈటెల



విశ్వంభర, మహేశ్వరం: తుక్కుగూడ మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ కార్యాలయానికి మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ రావడం జరిగింది. ఇటీవలే తుక్కుగూడ మున్సిపాలిటీ నూతన ఛైర్ పర్సన్ గా ఎన్నికైన బరిగెల హేమలత రాజు గౌడ్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రాజమోని రాజు ముదిరాజ్, జాపాల భవన సుధాకర్, బాకీ విలాస్ బీజేపీ ఉపాధ్యక్షులు బదావత్ శ్రీనివాస్ నాయక్, బీజేవైఎం అధ్యక్షులు బరిగెల రాకేష్ గౌడ్ బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్ గిరిజన ధర్నా చేయడంపై ఎమ్మెల్యే మురళీ నాయక్ ఫైర్

విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మహబూబాబాద్ లో కేటీఆర్ గిరిజన ధర్నా చేయడం పై ఎమ్మెల్యే మురళీ నాయక్ కౌంటర్ ఇచ్చారు. లగచర్ల పేరుతో మహబూబాబాద్‌లో ధర్నా ఎందుకు అని, మహబూబాబాద్‌లో శంకర్‌నాయక్ దౌర్జన్యాలు చేసినప్పుడు ఎక్కడున్నావని ఎమ్మెల్యే మురళీ నాయక్ కేటీఆర్‌ను ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో 30 మంది గిరిజనుల భూములు నీ ప్రభుత్వం లాక్కోలేదా.. అప్పుడు గిరిజనుల గోడు నీకు వినిపించలేదా.. ఆ భూముల పక్కనే మీ పార్టీ నేతల భూములను మాత్రం ఎందుకు ముట్టుకోలేదని విమర్శించారు. మెడికల్ కాలేజ్‌కోసం గిరిజనుల భూములు లాక్కున్నప్పుడు గిరిజనులు గుర్తులేదా అని, రవినాయక్‌ను హత్య చేసినప్పుడు మానుకోటకు ఎందుకు రాలేదని, నీ రాజకీయం కోసం గిరిజనులను వాడుకుంటున్నావని, గత ఎన్నికల్లో లంబాడాలు కాంగ్రెస్‌కు మద్దతు పలికినందుకు ఇలా కుట్రలు పన్నుతున్నావని అన్నారు. నీకు నైతికత ఉంటే నీ నియోజకవర్గంలోని నేరెళ్లకు వెళ్లి ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకు థర్డ్ డిగ్రీతో వేధించిన దళితుల కాళ్లు కడిగి క్షమాపణ చెప్పాలని అన్నారు. దళితురాలు మరియమ్మను లాకప్‌డెత్ చేసినప్పుడు నీవెక్కడికి పోయావ్ అన్నారు. మల్లన్నసాగర్‌లో రెండు తండాల భూములు ముంచినప్పుడు గిరిజనులు గుర్తు రాలేదా..?భూములు ఇవ్వం అంటే లాఠీచార్జీ చేసినప్పుడు డ్రగ్స్ తీసుకుని సోయిలేకుండా పడుకున్నావా ఎద్దేవ చేశారు. సీఎం



రేవంత్‌రెడ్డిని రాళ్లతో తరిమికొడతాననడానికి ఎంత ధైర్యం అని మురళీ నాయక్ మండి పడ్డారు. ఇలాంటి కుట్ర రాజకీయాలు చేస్తే నిన్ను ఈ రాష్ట్రం నుంచి దేశం నుంచే రాళ్లతో తరిమి తరిమి కొట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. పదేళ్లు అధికారంలో ఉండి మానుకోటకు నువ్వు చేసిందేంటి..? దోచుకున్న సొమ్ముతో సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేస్తున్నావ్, నీకు అరెస్ట్ భయం పట్టుకుంది, నువ్వు చేసిన తప్పులే నిన్ను వెంటాడతాయ్ కేటీఆర్, గిరిజన బిడ్డలు అమాయకులే కానీ తెలివితక్కువ వాళ్ళు కాదు, అందుకే ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలో మిమ్మల్ని తుక్కు తుక్కు గా ఓడించారు. ఆడబిడ్డలు ఆనందంగా మహాలక్ష్మి పథకం కింద ఫ్రీబస్ సదుపాయం వినియోగించుకుంటున్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత పని చేస్తున్న ఆడవారి సంఖ్య పెరిగింది నిజం కాదా. మహిళా సంఘాలను బలోపేతం చేసి వారిని వారి కాళ్ళ పై నిలబడేలా చేసింది కాంగ్రెస్ కాదా, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలను మంత్రులుగా చేసుకున్నాం యూనివర్శిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నాం, మహిళలను మేము లక్షాధికారులుగా చేస్తుంటే చూసి ఓర్వలేని మాటలు మాట్లాడుతున్నావ్, ఆరు గ్యారంటీల అమలు పై ప్రశ్నించడానికి మానుకోటకు వచ్చిన కేటీఆర్ మానసిక పరిస్థితి పై అనుమానం కలుగుతుందని ఎమ్మెల్యే మురళీ నాయక్ అనుమానం వ్యక్తం చేశారు. ఒక పక్క రాష్ట్రంలోని రైతులు రుణమాఫీ రైతు బంధు వడ్ల కొనుగోళ్ళు వరిపై బోనస్ వచ్చిందని సంతోష పడుతుంటే కేటీఆర్ కు కడుపు మండుతుంది. అందుకే అమాయక గిరిజన బిడ్డలను రెచ్చగొట్టాలని చూస్తున్నాడు. లగచర్ల గిరిజనుల గురించి మాట్లాడుతున్న కేటీఆర్ కు మానుకోట గిరిజనుల అవస్థలు తెలియదా? మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కబ్జాల గురించి తెలియదా? మీలా ఫాం హౌస్ లు కట్టించుకోవడానికి విదేశీ మద్యం, క్యాసినోలతో జల్సాలు చెయ్యడానికో కాదు భూ సేకరణ చేస్తున్నది. పారిశ్రామిక అభివృద్ధి కోసం భూసేకరణ చేస్తుంటే అమాయక రైతులను రెచ్చగొట్టి వారిని జైలు పాలు చేసిన పాపం కేటీఆర్ ది అని పేర్కొన్నారు. మానుకోట పౌరుషం గురించి మాట్లాడే నైతిక హక్కు కల్వకుంట్ల కుటుంబానికి లేదన్నారు మురళీ నాయక్. ఈ సమావేశంలో మార్కెట్ ఛైర్మన్ గంట సంజీవరెడ్డి, మాజీ పీసీసీ సభ్యులు దస్రు నాయక్, కౌన్సిలర్లు రాజు, హరి సింగ్, శ్రీను, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోజురోజుకు పెరుగుతున్న అయ్యప్ప దీక్షా స్వాములు



విశ్వంభర, పెద్ద శంకరంపేట: పెద్ద శంకరంపేట పరిసర ప్రాంతాలో రోజురోజుకు అయ్యప్ప దీక్ష పరులు పెరుగుతూ ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అయ్యప్ప దీక్షా సమయం రాగానే ఈ ప్రాంతంలో ముఖ్యంగా యువకులు అయ్యప్ప దీక్ష తీసుకుని మండలం పాటు ఎంతో భక్తి రౌతులతో పూజలు చేస్తూ సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ మెప్పును పొందుతున్నారు. కార్తీక మాసం 13వ తేదీ నుండి పెద్ద శంకరంపేట పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న అయ్యప్ప స్వామి ఉపాలయంలో నేటి వరకు దాదాపు 95 మంది యువకులు అయ్యప్ప మాలలు ధరించి పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం 38 మంది స్వాములు రామచంద్రాచారి గురుస్వామి చేతులు మీదుగా అయ్యప్ప మాలలు ధరించి దీక్షను స్వీకరించారు. ఈ సందర్భంగా గురు స్వామి రామచంద్ర చారి మాట్లాడుతూ అయ్యప్ప మాలలు ఏ ప్రాంతంలోనైనా వయసు పైబడిన వారు ధరిస్తూ ఉంటారని, కానీ శంకరంపేట ప్రాంతంలో ముఖ్యంగా యువత మాల ధారణకు ముందుకు రావడం ఈ ప్రాంతం చేసుకున్న అదృష్టం అనే పేర్కొన్నారు. నేడు యువత ఎన్నో చెడు అలవాట్లకు బానిసై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, కానీ ఈ ప్రాంత యువకులు అయ్యప్ప, శివ మాలలు వేసి ఆధ్యాత్మిక చింతనతో ఉంటూ సమాజానికి ఇతోటికంగా తోడ్పడుతున్నారని అన్నారు. సోమవారం మాల ధరించిన స్వాములలో రాములు గురు స్వామి శ్రీహరి గురుస్వామి బసవరాజు గురుస్వామి తోపాటు అయ్యప్ప కన్నె, కత్తి, గంట, పెరు స్వాములు ఉన్నారు.

# పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ

### జిల్లా విద్యాశాఖాధికారి డా. రవీందర్ రెడ్డి

విశ్వంభర, మహబూబాబాద్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాజోల్, బలపాల మరియు కే.జి.బి.వి లను డోర్నకల్ జిల్లా విద్యాశాఖాధికారి డా. రవీందర్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి అత్యంతమౌలికమైన మార్గం విద్య అని, ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లాలోని విద్యార్థులలో కనీస సామర్థ్యాలు సాధించే విధంగా చేయాలని, ప్రతి పిల్లవాడు ఇంగ్లీషు లో మాట్లాడే విధంగా కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తయారు చేయాలని, 10 వ తరగతి విద్యార్థులు 100 శాతం పాఠశాలకు హాజరు అయ్యేట్లు చూడాలని, విద్యార్థులను సమూహాలుగా విభజించి, ప్రతి సమూహం లో తెలివైన, వెనుకబడిన పిల్లవాడు ఉండేట్లు చూడాలని, 10వ తరగతి పిల్లలలో ఒకరిని ఒక టాపిక్ నేర్చుకొని మిగతా పిల్లలకు వివరించే విధంగా పిల్లలను ప్రోత్సహించాలని (లిటిల్ టీచర్), పిల్లలకు ఉదయాన్నే వేక్ అప్ కాల్స్ చేయాలని అన్నారు. అదే విధంగా ప్రతి రోజు ఒక సబ్జెక్టు లో ఒక చాప్టర్ నుండి స్లిప్ టెస్ట్ నిర్వహించాలని, తరువాత ప్రశ్నాపత్రం ను అనాలిసిస్ చేయాలని, చక్కగా ప్రెజెంట్ చేసే విధంగా తర్ఫీదు ఇవ్వాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కూడా స్లిప్ టెస్ట్ సమాధాన పత్రాలు పరిశీలించి ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు తగిన సూచనలు చేయవలెనని, జిల్లా పరిశీలకులు వచ్చినప్పుడు చూడడానికి వీలుగా అన్ని స్లిప్ టెస్ట్ లు ఒకే నోట్ బుక్ లో ఉండేలా చూడవలెనని, 10 వ తరగతి పీటీఎం ను ప్రత్యేకంగా ఉదయం 7 గంటలకు నిర్వహించాలని, స్పెషల్ క్లాసులను శ్రద్ధగా అర్థవంతంగా నిర్వహించాలని, ప్రతిరోజు ఎస్ఎస్‌సీ స్పెషల్ క్లాస్ లలో ప్రధానోపాధ్యాయులు కూడా ఉంటూ పర్యవేక్షణ చేయాలని, వెనుకబడిన విద్యార్థులను ఒక్కో టీచర్



ఒక్కో విద్యార్థి చొప్పున దత్తత తీసుకొని ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రతిరోజు గైర్హాజరు విద్యార్థులను పీడీ సహాయంతో ఇండ్లను సందర్శించి, తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు రప్పించాలని, విద్యార్థులను పేర్లతో పిలిచి వారితో అభిమానం పెంచుకోవాలని, దాతల సహకారంతో ఎస్–ఎస్‌సీ పిల్లలకు స్టడీ మెటీరియల్స్, నోట్ బుక్స్ అందించాలని, ప్రతి పాఠశాలలో 6–9 తరగతులకు తప్పనిసరిగా లైబ్రరీ పీరియడ్ కేటాయించి విద్యార్థులలో రీడింగ్ హ్యాబిట్ పెంపొందించాలని, పాఠశాలల్లో గ్రంథాలయ వాతావరణం కల్పించాలని, మధ్యాహ్న భోజన వంట పాత్రలు ప్రతిరోజు గోరు వెచ్చని నీటితో శుభ్రపరచాలని, తాజా కూరగాయలు వాడాలి, వాటిని తప్పనిసరిగా ఉప్పు నీటితో శుభ్రపరచాలని, వంట వారు హెయిర్ క్యాప్ ధరించాలని, వంట చేసే ప్రదేశం మరియు భోజనం చేసే ప్రదేశంను పరిశుభ్రంగా ఉంచాలని, మధ్యాహ్న భోజనం ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడు మరియు ఇద్దరు ఉపాధ్యాయులు రుచి చూసి వారి అభిప్రాయాలను రికార్డ్ చేయాలని చెప్పారు. కేజీబీవీ/వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులు ఉదయం బ్రేక్ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం డిన్నర్ సమయాలలో పరిశుభ్రత పాటించాలి అన్నారు.

# అమీన్పూర్ పెద్ద చెరువులో మునిగిన ప్లాట్లను కాపాడండి

### జేఏసీ ఛైర్మన్ చిరునామా సత్యనారాయణ




విశ్వంభర, పటాన్ చేరు: మూడు దశాబ్దాల క్రితం కొన్న ప్లాట్లు ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్య వైఖరితో ముంపు ప్రాంతాలుగా మారి పోయాయని తమ ప్లాట్లు తమకు ఇవ్వాలని అమీన్ పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు ఇరిగేషన్ కార్యాలయం వద్ద అమీన్ పూర్ పెద్ద చెరువు ముంపు భాధితుల జేఏసీ ఛైర్మన్ చిరునామా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. నిజం ప్రభుత్వం హయాంలో ఇరిగేషన్ రికార్డ్ ప్రకారం అమీన్పూర్ చెరువు 93 ఎకరాలు విస్తీర్ణం కలదు. ప్రస్తుత ఇరిగేషన్ రికార్డు ప్రకారం 465 ఎకరాల విస్తీర్ణంలో మురుగు నీటిని నింపుతున్న క్రమంలో అమీన్పూర్ చెరువులో ఐదు వేల మంది కుటుంబాలు ప్లాట్లు మునిగి పోయాయని మా ప్లాట్ లను కాపాడాలని హైడ్రాధికారులకు వినతిపత్రం అందజేశారు. అమీన్పూర్ చెరువు ముంపు బాధితులు సెప్టెంబర్ 10 నుండి సమ్మె కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. సమ్మె నిర్వహిస్తున్న 10 రోజులకు హైడ్రా అధికారి రంగనాథ్ చెరువు ముంపు బాధితుల ఫిర్యాదు మేరకు అమీన్పూర్ చెరువును సందర్శించి ముంపు బాధితులకు కుటుంబాలకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అమీన్పూర్ బాధితుల 16 వ రోజు సమ్మెలో భాగంగా పటాన్ చేరు ఇరిగేషన్ కార్యాలయం ముందు సోమవారం ఉదయం ధర్నా కార్యక్రమం నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అమీన్పూర్ బాధితుల జేఏసీ ఛైర్మన్ చిరునామా సత్య నారాయణ మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు తాము చేసిన రికార్డు రెండో పేజీ సరికాదని రికార్డులో తప్పుగా ఉందని బాధితులకు తెలిపారు. ఇరిగేషన్ శాఖ తప్పుడు రికార్డులను చూపించి అమీన్పూర్ తూములను, అలుగులను మూసివేసారని తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం సాగిస్తామని ఇరిగేషన్ శాఖ నిర్లక్ష్య ధోరణి విడనాడి తమకు న్యాయం జరిగే వరకు పోరాటం సాగిస్తామని చిరునామా సత్యనారాయణ తెలిపారు. ఇకనైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ముంపు బాధితులకు ప్లాట్లను ఇప్పించాలని మీడియా సమావేశంలో విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ ముంపు బాధితుల జేపీసీ అధ్యక్షులు, పలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలి

### అధ్యక్షులు ముచ్చింతల జగన్





విశ్వంభర, సరూర్ నగర్: మాలల సింహగర్జనను విజయవంతం చేయాలనీ ఆర్కే పురం డివిజన్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు ముచ్చింతల జగన్ అన్నారు. డిసెంబర్ 1న మాలల సింహగర్జనను విజయవంతం చేయాలనీ ఆర్కే పురం చౌరస్తా లో కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాలల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బేర బాలకిషన్ యాదయ్య, జాన్ రాములు, లక్ష్మయ్య, జంగయ్య, ఆనంద్, పవన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనకు తరలి రండి



విశ్వంభర, వంగూరు: డిసెంబర్ 1 న హైద్రాబాద్ లో పేరెడ్ గ్రౌండ్ లోమాల మహానాడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాలల సింహగర్జన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట డివిజన్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు పి శ్రీశైలం పిలుపు నిచ్చారు. భారీ బహిరంగ సభ కు వెలాదిగ తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సోమవారం మాలల ముఖ్య కర్తల సమావేశం వంగూర్ మండల పరిధిలోని చౌదరి పల్లి మాజీ సర్పంచు తిరుమలేష్ ఇంటి వద్ద నిర్వహించి సింహగర్జన వాల్ పోస్టర్ ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కుంద మల్లికార్జున్, ఎనుపోతుల అనిల్, మండరీ ప్రభాకర్, సాల్వది అంతయ్య, దొడ్డివిష్ణు, ఎర్ర తిరుమలేష్ సాల్వధి నందు, ముద్ద మల పాండు, కాలే చెన్నయ్య, దొడ్డి భగవంతు, నారాయణ పుల్ల య్య. పెరుముల శివ పున్నం శ్రీశైలం, బీరం శ్యామ్ సుందర్, నారాయణ తదితరలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలు ప్రారంభం

విశ్వంభర, కడ్తాల్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించుటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో కళాకారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులందరూ ఆటపాటల రూపంలో తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన లోని ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నాయి. అరు గ్యారంటీలో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 500 రూపాలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డు ఉన్న వారికి 10 లక్షల ఆరోగ్య భీమా పథకం,



వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లు, రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ, త్వరలోనే రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందే విధంగా స్కిల్ యూనివర్సిటీ, రీజినల్ రింగ్ రోడ్ మరియు ఫ్యూచర్ ఫోర్త్ సిటీ వంటి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాకారుల బృందం టీమ్ లీడర్ యాదయ్య, మోహన్, రాజు, అపూర్వ, యాదమ్మ, యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లా క్యామ రాజేష్, టౌన్ అధ్యక్షులు భాను కిరణ్, గ్రామపంచాయతీ సెక్రటరీ రాఘవేందర్, బ్రహ్మచారి, జంగయ్య, బిక్షపతి, నరసింహ, శ్రీనివాస్, శివలింగం, శ్రీకాంత్, వెంకటమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

## రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

### పాల్గొన్న గ్లోబల్ నావి గేటర్స్ ఓవర్సీస్ ఎమ్. డి ఎం. రాజ శేఖర్ రెడ్డి

### 13 సం.రాలుగా పేదలకు అన్నదానం చేస్తున్న ఛైర్మన్ పెద్ది శంకర్



విశ్వంభర,బంజారాహిల్స్ : రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఛైర్మన్ పెద్ది శంకర్ ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ వద్ద 400 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ నావి గేటర్స్ ఓవర్సీస్ ఎం.డి ఎమ్ రాజ శేఖర్ రెడ్డి పాల్గొని పేదలకు, హాస్పటల్ రోగులకు, రోగుల భంధువులకు ఆహారం అందించారు. 13 సంవత్సరాలు గా ప్రతి ఆదివారం నగరంలో ఏదో ఒక హాస్పిటల్ వద్ద అన్నదానం చేస్తూ పేదలకు ఆకలి తీరుస్తున్నారు. పెద్ది శంకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ను పలువురు ప్రముఖులు ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఏం రాజశేఖర్ రెడ్డి ఏంతో వ్యయ ప్రయాసాలతో కూడుకున్న ఈ బృహత్కర కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరారు. రెడీ టు సర్వ్ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ గుప్తా పాల్గొన్నారు



## అయ్యప్ప స్వాములకు అన్నవితరణ



విశ్వంభర, షాద్ నగర్: షాద్ నగర్ లోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం దాత ఏడెల్లి లక్ష్మి శ్రీనివాస్ దంపతులు పెద్ద ఆదిరాల గ్రామ అయ్యప్ప స్వామి మందిర కమిటీ సభ్యులు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాల అనంతరం అన్నవితరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి అన్నదాత కుటుంబసభ్యులతో పాటు, శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరం అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య, చింటు స్వామి, జైహింద్ రెడ్డి స్వామి, కోటిలింగం స్వామి, ఆర్ ఎన్ రాజు స్వామి, వెంకటేష్ స్వామి, రాజ వర ప్రసాద్ స్వామి, రామరాజు స్వామి, ఎన్నెం నరేందర్ స్వామి, రఘునందన్ స్వామి, అవినాష్ స్వామి, రవి గౌడ్ స్వామి, గడ్డం నితీష్ స్వామి, పాండు, గడ్డమీది జంగయ్య, రాకేష్, డోలక్ గణేష్ స్వామి, తదితర అయ్యప్ప భక్తులు, స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దీక్షాదివస్ జరుపుతామని కేటీఆర్ అనటం హాస్యాస్పదం

### డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు

### ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు చేరుతున్నాయి



విశ్వంభర, మహేశ్వరం: కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తూ ఈనెల 29న దీక్షాదివస్ జరుపుతామని మాజీమంత్రి కేటీఆర్ అనటం హాస్యస్పదం అని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మకు బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపాలని సూచించారు. నాటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం, అధినేత సోనియా గాంధీ చొరువతోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాబోతున్నందున్న రాష్ట్రమంతా డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తామని కే ఎల్ ఆర్ తెలిపారు. గత ఏ ప్రభుత్వం అమలు చేయలేని రూ.2లక్షల రుణాలు మాఫీ, ఆడపడుచులకు రూ.500 సిలెండర్, ఉచిత బస్సు ప్రయాణం, వరికి రూ.500 బోనస్, ఉచిత విద్యుత్ రాయితీ 200యూనిట్లు లతోపాటు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టామని కే ఎల్ ఆర్ తెలిపారు. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకోవటం సంతోషమన్నారు కిచ్చెన్న. అభివృద్ధి, సంక్షేమంతోపాటు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు.డిసెంబర్ 9న కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణను సచివాలయంలో చేసేందుకు సీఎం రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. వీధివీధినా ఏడాది ప్రజాపాలనను ఇంటింటికి తీసుకుపోవాలని కాంగ్రెస్ సైనికులను కేఎల్ఆర్ కోరారు.

## మహాపడి పూజ మహోత్సవంలో పాల్గొన్న అందెల శ్రీరాములు



విశ్వంభర, మహేశ్వరం: యాచారం మండల్ లో మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష పదునెట్టంబడి మహాపడి పూజ మహోత్సవంలో బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జీ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరం వారు అయ్యప్పల ఆశీస్సులు తీసుకున్నారు. అయ్యప్ప స్వామికి వేదమంత్రాలతో మెట్ల పూజ, దీపారాధన, అయ్యప్ప స్వామి జోలపాటలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి కొత్తగూడెం మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, శ్రీశైలం, బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఈ పార్లమెంట్ సమావేశాలు ఎంతో కీలకం

**- ప్రధాని మోదీ**



**ఢిల్లీ:** శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.''ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం'' అని మోదీ మీడియాతో మాట్లాడారు.''ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరు'' అని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ''ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నాను'' అని మోదీ అన్నారు.




## నేను రాకపోవడం వల్లే నువ్వు గెలిచావు..

### బాబాయి, అబ్బాయి మధ్య చమక్కులు

**ముంబయి :** ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో పవార్‌ల మధ్య పోరు ప్రాముఖ్యం సంతరించుకుంది. కాగా, తాజాగా ఓ కార్యక్రమంలో బాబాయి (అజిత్ పవార్), అబ్బాయి (రోహిత్ పవార్)ల మధ్య జరిగిన సంభాషణ వైరల్‌గా మారింది. మహారాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వై బీ చవాన్ వర్ధంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్, ఆయన సోదరుడి కుమారుడు ఎన్సీపీ (ఎస్పీ)నేత రోహిత్ పవార్ ఒకరికొకరు ఎదురుపడ్డారు. అతడిని చూసిన వెంటనే అజిత్ చిరునవ్వులు చిందిస్తూ ''వచ్చి ఆశీర్వాదం తీసుకో.. నీ నియోజకవర్గంలో నేను ర్యాలీ చేసిఉంటే ఎలా ఉండేదో తెలుసా?'' అంటూ చమక్కులు విసిరారు. దీంతో రోహిత్ ఆయన కాళ్లకు నమస్కరించారు.అనంతరం రోహిత్ పవార్ మీడియాతో మాట్లాడుతూ.. తమ మధ్య రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నప్పటికీ అజిత్ పవార్ తన తండ్రితో సమానమని అన్నారు. పెద్ద వాళ్లను గౌరవించాల్సిన బాధ్యత తనపై ఉందని అన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఆయన తనకు సహాయం చేశారని గుర్తు చేసుకున్నారు. బారామతిలో బిజీగా ఉన్నందువల్ల ఈ ఎన్నికల్లో తన తరఫున ప్రచారానికి హాజరుకాలేకపోయారని అన్నారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రోహిత్ పవార్ ఖజరత్ జమ్‌ఖేడ్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి 1,234 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో నెగ్గారు.

కాగా పవార్ల కుటుంబానికి కంచుకోటగా భావించే బారామతి ఇటీవల పవార్ కుటుంబసభ్యుల మధ్యే పోటీకి వేదికగా నిలిచింది. ఎన్సీపీ తరఫున అజిత్ పవార్ ఈ స్థానం నుంచి బరిలోకి దిగగా, ఆయన సోదరుడు శ్రీనివాస్ కుమారుడు యుగేంద్ర పవార్ ఇదే స్థానం నుంచి ఎన్సీపీ(ఎస్పీ) అభ్యర్థిగా పోటీ చేసి, అజిత్ పవార్ చేతిలో ఓడిపోయారు.మహారాష్ట్రలో మొత్తం 288 సీట్లు ఉండగా.. మహాయుతి కూటమి 233 స్థానాల్లో విజయం సాధించింది. ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 51 చోట్ల గెలుపొందింది. శివసేన (శిందే) 57, ఎన్సీపీ (అజిత్ పవార్) 41 స్థానాల్లో జయకేతనం ఎగరవేశాయి. ఇకపోతే, శివసేన (ఉద్ధవ్) పార్టీ 20 చోట్ల విజయం సాధించగా.. కాంగ్రెస్ 16, ఎన్సీపీ (ఎస్పీ) 10 స్థానాలు గెలుచుకున్నాయి.

## రాజ్యాంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలి: స్పీకర్ ఓం బిర్లా



**ఢిల్లీ:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు నేడు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం వల్లే దేశంలో సామాజిక, ఆర్థిక మార్పులు తీసుకురాగలిగామని.. అణగారిన వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని అన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా అన్నివర్గాల ప్రజలు సమాన ఓటు హక్కు వినియోగించుకోవడానికి కారణం అదేనని కొనియాడారు.

సమాజంలోని పేద, అణగారిన వర్గాలు, వెనకబడిన తరగతులకు ఇంకా రిజర్వేషన్ల అవసరం ఉందని.. వారి అభివృద్ధితోనే సమాజం ముందుకువెళ్తుందని ప్రధాని మోదీ చెప్తుంటారని గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగబద్ధంగా కేంద్ర ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. మన ఆలోచనలో ఉన్నత ప్రమాణాలు ఉన్నప్పుడే ప్రభుత్వ సంస్థలను గౌరవించగలమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈనెల 26న పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్లో జరిగే 'రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉభయసభల సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తారని, రాజ్యాంగ పీఠికను చదువుతారని తెలిపారు.

### ఢిల్లీలో ఆంక్షలు సడలించేందుకు

## 'సుప్రీం' నిరాకరణ..

### విద్యాసంస్థలు ప్రారంభించాలని అడ్వైజ్

**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఎన్సీఆర్ పరిధిలో కాలుష్యం కట్టడికి అమలు చేస్తున్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్4 ఆంక్షలను సడలించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. గాలి నాణ్యత మెరుగుపడే వరకు ఆదేశాలు జారీ చేయలేమని స్పష్టం చేసింది. యాక్షన్ ప్లాన్4 అమలుతో నిర్మాణరంగంలో కార్మికులు పనులు కోల్పోయారు. ఈ క్రమంలో వారికి ఊరట కలిగించేందుకు సెస్‌ను ఉపయోగించాలని ఎన్సీఆర్ పరిధిలోని రాష్ట్రాలకు సూచించింది. చాలామంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందడం లేదని.. ఆన్‌లైన్ విద్యలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున విద్యాసంస్థలను పునః ప్రారంభించే అంశాన్ని పరిశీలించాలని సుప్రీం కోర్టు కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కి సూచించింది. ఢిల్లీలో వాయు నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. అయితే, చాలాప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువగా నమోదవుతున్నది. కాలుష్యం నేపథ్యంలో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 12వ తరగతి వరకు అన్ని పాఠశాలలను మూసివేశారు. ప్రత్యామ్నాయంగా ఆన్‌లైన్ తరగతులను నిర్వహించేందుకు అవకాశం కల్పించారు. ఇటీవల ఢిల్లీ ఎన్సీఆర్ పరిధిలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. కాలుష్యానికి పొగమంచు కూడా తోడుకావడంతో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ఈ క్రమంలో జనం శ్వాస తీసుకునేందుకు సైతం ఇబ్బందిపడ్డారు. కాలుష్యం నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.



## ప్రజలు అధికారమిచ్చింది అల్లర్లు సృష్టించేందుకేనా?

**యూపీ పరిస్థితిపై రాహుల్**



**లఖ్‌నవూ:** ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో న్యాయస్థానం ఆదేశాలతో ఓ ప్రార్థనా మందిరంలో సర్వే నిర్వహిస్తుండగా హింస చెలరేగింది. ఈ ఘర్షణలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. అధికారంలో ఉన్న బీజేపీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి..

''సంభాల్‌లో జరిగిన హింసాత్మక ఘటనపై విచారణ వ్యక్తంచేస్తున్నా.బీజేపీ ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తోంది. ప్రజలు అధికారం ఇచ్చింది చీలికలు సృష్టించడానికేనా..? దేశ ప్రయోజనాలను మరిచి.. మతాలు, వర్గాల మధ్య ఆ పార్టీ చిచ్చుపెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి చూపడం ఆందోళనకరం. దయచేసి ఈవిషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని కోరుతున్నాను. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను'' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా పేర్కొన్నారు.

బీజేపీదే బాధ్యత..

''అన్ని పార్టీల సలహాలు తీసుకోకుండా పాలనా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఇది ప్రస్తుత పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. ప్రజల మరణాలకు దారితీసింది. ఈ ఘటనపై భాజపా ప్రభుత్వమే బాధ్యత వహించాలి'' అని రాహుల్ డిమాండ్ చేశారు. కుల, మత ద్వేషాలు లేకుండా భారతీయులంతా ఐక్యమత్యంగా ఉండాలని.. రాజ్యాంగం చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.కాగా.. జిల్లా కేంద్రం సంభాల్‌లో ఓ ప్రార్థనా మందిరాన్ని సర్వే చేయాలంటూ కోర్టు ఆదేశించింది. ఈ సర్వే కొనసాగుతున్న సమయంలో అల్లర్లు చెలరేగాయి. స్థానికులు, పోలీసులపై రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పోలీసులు, అధికారుల వాహనాలకు నిప్పంటించారు. అక్కడ జరిగిన ఘర్షణల్లో ముగ్గురు యువకులు మృతిచెందగా.. మరో వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై తాజాగా స్పందించిన రాహుల్ గాంధీ.. భాజపాపై నిప్పులు చెరిగారు.

### ఆ విమర్శలకు చెక్ పెట్టేలా..

## శిందేను సీఎంగా కొనసాగించాలి



ముంబయి: ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీయే కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే సీఎం పదవి ఎవరికి దక్కుతుందనే విషయంపై ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో శివసేన ఎంపీ నరేశ్ మ్హాస్కే కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తన మిత్రపక్షాలను ఉపయోగించుకుని, చివరకు ఎటువంటి ముఖ్యమైన పదవి ఇవ్వకుండా వాటి అడ్డు తొలగించుకుంటుందని ప్రతిపక్షాలు తరచూ విమర్శిస్తుంటాయని అన్నారు. ఆ విమర్శలకు చెక్ పెట్టేలా ఏక్‌నాథ్ శిందేనే ముఖ్యమంత్రిగా కొనసాగించాలని సూచించారు. బిహార్‌లో బీజేపీ ఇదే విధానాన్ని అనుసరించిందని గుర్తు చేశారు. బీజేపీ వ్యతిరేకించే సంజయ్ రౌత్ వంటి వ్యక్తులు ఆ పార్టీ మిత్రపక్షాలను అవసరానికి వినియోగించుకొని తర్వాత పక్కన పెడుతుందని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎంపీ నరేశ్ మండిపడ్డారు. ఇటువంటి వారికి భాజపా తగిన సమాధానం ఇస్తుందని నమ్ముతున్నట్లు పేర్కొన్నారు. కాగా అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకున్న తమ పార్టీకే ఆ అవకాశం దక్కుతుందని బీజేపీ అంటుండగా మిత్ర ధర్మాన్ని గౌరవించాలని శివసేన అంటోంది. పదవి విషయమై మహాయుతి కూటమి పార్టీల్లో చర్చలు జరుగుతున్నాయి. సీఎం రేసులో ఉన్న భాజపా నేత దేవేంద్ర ఫడణవీస్‌కు ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ మద్దతు ఇస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై ఎన్సీపీ అజిత్ పవార్ మాట్లాడుతూ ''మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరనే దానిపై భాగస్వామ్య పార్టీలు చర్చించి నిర్ణయం తీసుకుంటాయి. అసెంబ్లీలో ఎన్సీపీ నేతగా నన్ను ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. భాజపా నుంచి ఫడణవీస్, శివసేన నుంచి ఏక్‌నాథ్ శిందే ఎన్నికయ్యారు. మేం ముగ్గురం కూర్చొని మాట్లాడుకుంటాం'' అని వెల్లడించారు.మహారాష్ట్రలో మొత్తం 288 సీట్లు వుండగా.. మహాయుతి కూటమి 233 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ 132 స్థానాలను గెలుచుకొని అతిపెద్ద పార్టీగా అవతరించింది.ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 51 చోట్ల గెలుపొందింది.

## ప్రత్యేక ప్రతిపత్తిని అంబేడ్కర్ వ్యతిరేకించారు

**న్యాయశాఖ మంత్రి**



**ఢిల్లీ:** రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డా.బీఆర్ అంబేడ్కర్ .. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించడాన్ని వ్యతిరేకించారని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతకు అది విరుద్ధమని ఆయన భావించారని చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని అంబేడ్కర్ లేనప్పుడు రాజ్యాంగ పరిషత్తు హడావుడిగా ఆమోదించిందన్నారు. ''విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం' పేరుతో ఢిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ఈ విధంగా మాట్లాడారు.''రాజ్యాంగ పరిషత్తు ముందుకు వచ్చిన అన్ని అంశాలపై తొలుత మాట్లాడింది అంబేడ్కర్. నిత్యం అనేక గంటలపాటు లేదా ఒక్కోసారి రోజు మొత్తం దీనిపై చర్చలు జరిగేవి. ఈ చర్చలకు అంబేడ్కర్ సమాధానాలు ఇచ్చేవారు. డిబేట్లలో ఆయనే ఎక్కువగా మాట్లాడినట్లు రికార్డులు చెబుతున్నాయి. కానీ, ఆర్టికల్ 370ని మాత్రం ఆయన వ్యతిరేకించారు'' అని అర్జున్ రామ్ మేఘ్‌వాల్ పేర్కొన్నారు. అయితే, దీనిని ఆమోదించాలని జవహర్‌లాల్ నెహ్రూ పట్టుబట్టారని, ముసాయిదా కమిటీలోని మరో సభ్యుడికి దీని ఆమోదం బాధ్యత అప్పగించారని అన్నారు. ఆమోదం తెలిపే సమయంలో అంబేడ్కర్ అక్కడ లేరని, ఆసుపత్రికి వెళ్లారని అన్నారు. బీఆర్ అంబేడ్కర్ నిజమైన దేశభక్తుడని కేంద్ర మంత్రి కొనియాడారు.

## మహారాష్ట్ర పీసీసీ అధ్యక్ష పదవికి నానా పటోలే రాజీనామా



**ముంబయి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహా వికాస్ అఘాడీ ఓటమి చవిచూసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. 'మహా' ఎన్నికల్లో పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్ష పదవికి నానా పటోలే రాజీనామా చేశారు. ఎన్నికల్లో ఆయన సకోలి స్థానం నుంచి 208 ఓట్ల మార్జిన్‌తో గెలుపొందారు.మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 288 సీట్లు ఉండగా.. మహాయుతి కూటమి 233 స్థానాల్లో విజయం సాధించింది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 51 చోట్ల గెలుపొందింది. కూటమిలో భాగంగా 101 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ కేవలం 16 స్థానాలు మాత్రమే గెలుచుకోవడంతో పార్టీకి పెద్ద ఎదురుదెబ్బే తగిలింది. మహారాష్ట్ర ఏర్పడిన నాటినుంచి ఎన్నడూ లేనంత బలహీనంగా కాంగ్రెస్ మారిపోయింది. 2014లో పార్టీపై వెల్లువెత్తిన అవినీతి ఆరోపణలు.. మోదీ హవాతో మహారాష్ట్రలో కాంగ్రెస్ తీవ్రంగా దెబ్బతింది. అప్పట్లో కేవలం 42 సీట్లు మాత్రమే సాధించింది. నాటినుంచి మళ్లీ కోలుకోలేదు. తాజా ఎన్నికల్లో పాతిక స్థానాలు కూడా సాధించలేకపోయింది. కొన్ని వర్గాలపై అధికంగా ఆధారపడటం, పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్లకపోవడం...తదితర అంశాలతో పార్టీ ప్రజాదరణను కోల్పోతోందని రాజకీయ నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. 2021లో నానా పటోలే మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పోటీ చేసిన 17 స్థానాలకు గాను 13 స్థానాలను గెలుచుకొని, అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది.

### సంభాల్ హింసాకాండపై..

## ఎస్పీ ఎంపీ, ఎమ్మెల్యే కుమారుడితో సహా వందలాది మందిపై కేసు



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో ఆదివారం జరిగిన హింసాకాండపై పోలీసులు ఏడు కేసులు నమోదు చేశారు. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ఎంపీ జియావుర్ రెహమాన్ బార్క్, స్థానిక ఎస్పీ ఎమ్మెల్యే ఇక్బాల్ మెహమూద్ కుమారుడు సోహైల్ ఇక్బాల్‌తోపాటు వందలాది మందిని నిందితులుగా పేర్కొన్నారు. బార్క్, సోహైల్ అక్కడి ప్రజలను రెచ్చగొట్టి హింసను ప్రేరేపించినట్లు జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా, సంభాల్ ఎస్పీ కృష్ణ కుమార్ బిష్ణోయ్ ఆరోపించారు. వారిద్దరితో సహా మరో ఆరుగురిపై కేసులు నమోదయ్యాయని మీడియాతో అన్నారు. వీడియో ఫుటేజీ ఆధారంగా వందలాది మంది అల్లర్ల నిందితులను గుర్తించి అరెస్ట్ చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులో ఉందని వివరించారు.కాగా, మొఘల్ కాలం నాటి షాహీ జామా మసీదు స్థలంలో గతంలో ఉన్న ఆలయాన్ని కూల్చి దానిని కట్టినట్లు ఒక వ్యక్తి ఆరోపిస్తూ స్థానిక కోర్టును ఆశ్రయించాడు. దీంతో సర్వే చేయాలని కోర్టు ఆదేశించింది. తొలుత గత మంగళవారం సర్వే చేయగా ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలకు దారి తీసింది.మరోవైపు ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో మసీదు వద్దకు చేరుకున్న సర్వే బృందాన్ని వేలాది మంది స్థానికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులతో ఘర్షణ జరుగడంతో స్థానికులు రాళ్లు రువ్వారు. పలు వాహనాలకు నిప్పుపెట్టారు.కాగా, ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతోపాటు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. ఈ హింసాకాండలో నలుగురు వ్యక్తులు మరణించగా 20 మందికిపైగా పోలీసులు గాయపడ్డారు.

## పార్లమెంట్ సమావేశాలకు వెళ్లాలి బెయిల్ ఇవ్వండి..

### ఢిల్లీ కోర్టును ఆశ్రయించిన ఇంజినీర్ రషీద్



**ఢిల్లీ :** ఉగ్రనిధుల కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న అవామీ ఇత్తేహాద్ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ షేక్ అబ్దుల్ రషీద్ తాజాగా ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమావేశాలకు హాజరయ్యేందుకు వీలుగా తనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ వేశారు. ఈ మేరకు పిటిషన్ విచారణ సందర్భంగా సోమవారం తీహార్ జైలు నుంచి వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. తనకు బెయిల్ ఇవ్వాలంటూ చేతులు జోడించి అభ్యర్థించారు. ఆయన అభ్యర్థనపై నవంబర్ 27లోగా ప్రతిస్పందన దాఖలు చేయాలని దర్యాప్తు సంస్థను కోర్టు ఆదేశించింది.

## రౌడీ షీటర్‌ను అరెస్ట్ చేసేందుకు పోలీసులు యత్నం.. గ్రామస్తులు దాడి

**లక్నో:** పలు నేర కేసులున్న రౌడీ షీటర్‌ను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే అక్కడకు వెళ్లిన పోలీసులపై గ్రామస్తులు దాడి చేశారు. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో ఒక వ్యక్తి గాయపడ్డాడు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చిర్చిత గ్రామానికి చెందిన ఫక్రుద్దీన్‌పై బులంద్‌షహర్, కౌశాంబి, ప్రయాగ్‌రాజ్ జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లలో 10 కేసులు నమోదయ్యాయి. అతడి అరెస్ట్ కోసం రూ. 20,000 రివార్డ్ కూడా పోలీసులు ప్రకటించారు.కాగా, నంగ్లా మేవతి గ్రామంలో ఫక్రుద్దీన్ దాక్కున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో సేలంపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసులు ఆదివారం ఆ గ్రామానికి చేరుకున్నారు. ఫక్రుద్దీన్‌ను అరెస్ట్ చేశారు. ఇంతలో గ్రామస్తులు పోలీసులను చుట్టుముట్టారు. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో ఒక వ్యక్తి గాయపడ్డాడు. అనంతరం ఫక్రుద్దీన్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.మరోవైపు గ్రామస్తులు కాల్పులు జరిపినప్పటికీ తాము ఎదురు కాల్పులు జరుపలేదని పోలీస్ అధికారి వెల్లడించారు. అయితే ఎవరి కాల్పుల్లో ఆ వ్యక్తి గాయపడ్డడో అన్నది తెలియదని అన్నారు. గాయపడిన అతడ్ని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.



# 60 ఫీట్ల రోడ్డులో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్పీ

- రూ.3 లక్షల విలువగల 30 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు
- విద్యాసంస్థల యాజమాన్యాల సౌజన్యంతో విద్యార్థులకు మెరుగైన భద్రత
- నేరాల నివారణకు పోలీసులు - ప్రజలు భాగస్వామ్యం ముఖ్యం
- సీసీ కెమెరాలు సమాజంలో రక్షణగా ఉంటాయి
- సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి
- సూర్యాపేట జిల్లా యస్.పి. సన్ ప్రీత్ సింగ్



విశ్వంభర, సూర్యాపేట: విద్యాసంస్థల యాజమాన్యాల సహకారంతో సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ల రోడ్డు నందు ఏర్పాటు చేసిన 30 సిసి టీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, స్థానిక డీఎస్పీ రవి, స్థానిక సీఐ రాజశేఖర్, విరాళాలు అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలతో కలిసి ప్రారంభించారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తున్నాయని, కమ్యూనిటీ పోలీసులు కార్యక్రమం ద్వారా ప్రజలు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీసులతో భాగస్వామ్యం కావాలని కోరారు. 60 ఫీట్ల రోడ్డు నందు ఏర్పాటు చేసినందుకు ఎక్కువ ప్రయోజనం ఉన్నదని, ఇక్కడ విద్యాసంస్థలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయని, వేదింపులు జరగకుండా, వేగంగా వెళ్ళే వాహనాలను అరికట్టడంలో, ఆకతాయిలను అరికట్టడంలో ఈ కెమెరాలు ఉపయోగపడతాయి అన్నారు. అలాగే ఏమైనా సంఘటనలు జరిగినప్పుడు, తగాదాలు, నేరాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు అనుమానితులను, నింధితులను గుర్తించడానికి చాలా ఉపయోగపడితాయని తెలిపారు. ఇవి మన కాలనీలకు, గ్రామాలకు, పట్టణాలకు సేఫ్టీ, సెక్యూరిటీగా ఉంటాయని. షీ టీం పోలీస్ సిబ్బంది కూడా ఇక్కడ తనిఖీలు చేస్తూ ఆకతాయిలను అరికడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఉత్సాహంగా ఉండాలని చదువులు, క్రీడలపై దృష్టి పెట్టాలని అన్నారు. యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు, చెడు ప్రలోభాలకు దూరంగా ఉండాలని, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈనాటి యువత, ఈనాటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తు అని తెలిపారు. డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని చదువుపై భవిష్యత్తుపై దృష్టి పెట్టి కష్టపడి చదవాలని కోరారు. పోలీసు కళజాత బృందం సభ్యులు పాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమములో సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ లు కుషలవ్, ఏడుకొండలు, వెంకట్ రెడ్డి, విరాళాలు అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణం చేయాలి



విశ్వంభర, కడ్తాల్: కడ్తాల్ మండలం ముదివెన్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం పర్యటించారు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ వినోద్ ఆధ్వర్యంలో కర్కల్పహాడ్ నుండి చరికొండ వరకు మంజూరు అయినటువంటి బీటీ రోడ్డును కర్కల్పాడు నుండి ఎక్వయిపల్లి వరకు మాత్రమే వేశారని ఇక్కడి నుండి ముదివెన్ వరకు రోడ్డును మద్యంతరంగా ఆపేసారని అక్కడినుండి రోడ్డు గుంతల మయంగా మారిందని రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని కాబట్టి మంజూరు అయినటువంటి బీటీ రోడ్డును ప్రారంభించి, గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంటనే పనులు ప్రారంభించేల చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వినోద్ బీఆర్ఎస్ అధ్యక్షులు రాజు, నాయకులు గోపాల్, వెంకటేష్, శీను, జంగయ్య, సతీష్, వెంకట్ రెడ్డి, శంకరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 34 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



విశ్వంభర, సూర్యాపేట: ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశహాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ తేజస్ స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 34 దరఖాస్తులు రాగా, ఇతర సమస్యలకు సంబంధించిన్న ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



విశ్వంభర, ఫరూక్ నగర్: రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని కందివనం గ్రామంలో కేయంర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లు జరిగాయి. వివిధ జట్లు ఈ పోటీలో పాల్గొనగా కందిమలం గ్రామానికి చెందిన ఆల్ టీం విన్నర్స్ గా నిలువగా యూత్ కెప్టెన్ యాదగిరి సంతోషం వ్యక్తం చేసారు. రన్నర్ టీంగా మొగిల్లిగిద్ద లెవెన్ స్టార్ కెప్టెన్ శివ లు నిలిచారు. గెలిచిన క్రికెట్ టీం సభ్యులకు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ క్రీడకు భారతదేశం లో ఉన్న క్రేజ్ అంతా ఇంత కాదని, మన షాద్ నగర్ నుండి కూడా కష్టపడి క్రికెట్ నేర్చుకొని జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని, అందుకోసం తను ఏ సహాయం చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ గా వినోద్, నరేష్ లు, బహుమతి ప్రధాన కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు అమృనాయక్, శివ జ్యోతి, కంటెస్టెడ్ సర్పంచ్ శివశంకర్ మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 28న మహబూబాబాద్ లో ప్రజాపాలన విజయోత్సవాలు

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో నవంబర్ 28న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. సోమవారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యు అదనపు కలెక్టర్ కె.బ్రహ్మాచారీ ప్రత్యేక అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 28న రాష్ట్రం నుంచి జయ జయహే ప్రజా పాలన అనే కళా బృందం ప్రొఫెసర్ అలేఖ్య పంజాల, ఛైర్ పర్సన్ సంగీత నాటక అకాడమీ, సారథ్యంలో జిల్లాకు విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే జిల్లాలో నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల జిల్లా కళాయాత్ర మూడు బృందాలుగా ఏర్పడి ప్రతిరోజు ఉదయం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కు విచ్చేసే కళాబృందానికి అవసరమైన ఏర్పాట్లను చూడాలని, అదే విధంగా కార్యక్రమం నిర్వహించే చోట సీటింగ్ అరేంజ్ మెంట్స్, వీఐపీ గ్యాలరీ, ప్రెస్ గ్యాలరీ, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, టాయి లెట్లు, వైద్య శిబిరాన్ని, ఫైర్ సేఫ్టీ ని, అవసరమైన బందోబస్ట్ ను తదితర ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే అతిధుల కోసం అని ఏర్పాట్లు పూర్తి చేసి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు, సి.పి.ఓ సుబ్బారావు, జిల్లా పౌరసంబంధాల అధికారి పి. రాజేంద్రప్రసాద్ జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేం కుమార్, డి.ఎం.సివిల్ సప్లై కృష్ణవేణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్.జి.మురళీదర్, జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎ.రవీందర్ రెడ్డి, ఇంటర్మీడియేట్ అధికారి మధు, మునిసిపల్ డి.ఈ ఉపేందర్, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, మేమ్మా అధికారి మొయినుద్దీన్ పాషా పాల్గొన్నారు.

## డాటా ఆన్లైన్ ప్రక్రియను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి



విశ్వంభర, భూపాలపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల గణన సర్వే డేటా నమోదులో ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణా రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలల్లో జరుగుతున్న డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా భద్రత పాటించాలని తెలిపారు. ఏదేని సమాచారం బయటికి వెళ్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సూపర్ వైజర్లు పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నమోదులో ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా నమోదులు చేయాలని సూచించారు. నమోదులు తదుపరి ఎంపీడీఓ కార్యాలయాల్లో భద్రపరచాలని తెలిపారు. సమాచారం బయటకు పోకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డేటా ఎంట్రీలో భద్రతా పాస్వర్డులను ఉపయోగించడం చాలా ముఖ్యమైన అంశమని ఆయన పేర్కొన్నారు. డేటా ఎంట్రీలు, ఆన్లైన్ సమయంలో సాఫ్ట్వేర్ భద్రత చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతీ కాలాన్ని సూక్ష్మ పరిశీలన చేస్తూ నమోదు చేయాలని అన్నారు. సూపర్ వైజర్లు, నోడల్ అధికారులు తరచుగా తనిఖీలు చేస్తూ ప్రక్రియ పారదర్శకంగా జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇవన్ని పాటించడం ద్వారా డేటా భద్రతతో పాటు, నమోదు ప్రక్రియలో నాణ్యత ఉంటుందని అన్నారు. నమోదు ప్రక్రియలో కాలాలను పరిశీలించి రోజుకు ఎన్ని ఫారాలు నమోదు చేస్తున్నారని డేటా ఎంట్రీ ఆపరేటర్లును అడిగి తెలుసుకున్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు పేర్లు, ఫోన్ నంబర్లు కూడా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : జితేష్ వి. పాటిల్

విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం: విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. అన్నారు. సోమవారం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ట్రైబల్, మధ్యాహ్న భోజన పథకం అమలు లో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణమ్మ తో కలిసి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు మరియు సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హాస్టల్స్ ను జిల్లా మరియు మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్ ను నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. అధికారులందరూ తమ పరిధిలోని హాస్టల్స్ ను వ్యక్తిగతంగా వెళ్లి పరిశీలించి, హాస్టల్స్ లో నెలకొన్న పరిస్థితులు ఉన్న సమస్యలపై ఫోటో లతో కూడిన నివేదిక అందించాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యతను ఎప్పటి కప్పుడు పరీక్షించి రిజిస్టర్లలో సంతకం చేయాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. హాస్టల్స్ లోని స్టోర్ రూమ్ లలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ లోని వంట గదులలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ సరఫరా బియ్యం శుభ్రం చేసిన తర్వాత స్టోర్ రూమ్ లో భద్రపరచాలన్నారు. ముందుగా వచ్చిన బియ్యాన్ని వంటకు ఉపయోగించాలని ఆయన అన్నారు. పాఠశాలలో ఉత్సాహవంతులైన విద్యార్థిని విద్యార్థులలో ఒకరిని లీడర్ గా నియమించి పరిశుభ్రత పాటించే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు తామే తమ ప్లేట్లను శుభ్రం పరచుకోకుండా, హాస్టల్స్ లో వర్కర్లు శుభ్రం చేసి ప్లేట్లను భద్రపరిచేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్స్, పాఠశాలల్లో పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించే బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ లు, హాస్టల్ వార్డెన్ లదే అని ఆయన అన్నారు. విద్యార్థులకు అందించే ఆహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ముందుగా అన్ని హాస్టల్స్ ను అధికారులు సందర్శించి సోలార్ వాటర్ హీటర్లు ఎన్ని ఉన్నాయి, ఎన్ని పనిచేస్తున్నాయా లేదా కొత్తగా ఎన్ని కావాలి అనే పూర్తి వివరాలను నివేదికలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా గర్ల్స్ హాస్టల్ లో మరుగుదొడ్ల సదుపాయాల గురించి నివేదికల అందించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన, ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలని, దానికి గాను కావలసిన పరికరాలు లేదా వస్తువులు, నెలకొన్న సమస్యలు నివేదికలు అందజేయడం ద్వారా వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ అధికారులకు తెలిపారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని చేపట్టాల్సిన పనుల గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఎనర్జీ ఎస్, ఎం సీ సీ మరియు డీసీసీ పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో నిర్వహించాలన్నారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 11 గంటలకు అధికారులందరూ ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమృత్ సరోవర్ క్రింద కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని, దానికి అనుగుణంగా కంప్యూటర్ ఆపరేటర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు, మాజీప్రజా ప్రతినిధులు అందరి గృహ సర్వే పూర్తి అయినది లేనిది సరిచూసుకోవాలని తాసిల్దారులను ఆదేశించారు. ఏ ఒక్క గృహం వదలకుండా 100% సర్వే పూర్తి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## 2025 లో తిరుమలలో జరిగే విశేష ఉత్సవాలు



- జనవరి 10 – వైకుంఠ ఏకాదశి
- జనవరి 10 నుండి 19 వరకు – వైకుంఠ ద్వార దర్శనం
- ఫిబ్రవరి 4 – రథసప్తమి
- ఫిబ్రవరి 12 – రామకృష్ణ తీర్థ ముక్కోటి
- మార్చి 9 – 13 తిరుమల శ్రీవారి తెప్పోత్సవాలు
- మార్చి 14 – కుమారధార తీర్థ ముక్కోటి
- మార్చి 30 – శ్రీవారి ఉగాది ఆస్థానం
- ఏప్రిల్ 10 – 12 శ్రీవారి వసంతోత్సవాలు
- జూన్ 9 – 11 – శ్రీవారి జ్యేష్టాభిషేకం
- జూలై 16 – అనివార ఆస్థానం
- ఆగస్టు 4 –7 – శ్రీవారి పవిత్రోత్సవాలు
- సెప్టెంబర్ 24 – అక్టోబర్ 2 – తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- డిసెంబర్ 30 – వైకుంఠ ఏకాదశి
- డిసెంబర్ 30 –08 జనవరి 2026వరకు – వైకుంఠ ద్వార దర్శనం. (విశ్వంభర, తిరుమల)

## వికలాంగుల పెన్షన్ రూ. 6,000 లకు పెంచాలి

### వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి: అశన్నగారి భుజంగరెడ్డి



విశ్వంభర, షాద్ నగర్: వికలాంగుల పెన్షన్ రూ. 6,000 లకు పెంచాలని, వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగరెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచుతామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగరెడ్డి అన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జే స్వరాజ్య పార్టీ మార్ల ఆంజనేయులు, డీ ఎస్ పీ పార్టీ రవిందర్ వికలాంగుల సంఘం (ఎన్ పి ఆర్ డి), జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చేగురి శేఖర్ గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షురాలు తాళ్ల నిర్మల, బాలమణి, నర్సింహ్మాలు, రవిందర్, రఘువేదర్, మల్లష్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



విశ్వంభర, పెద్ద శంకరంపేట: నగల్ గిద్ద మండల పరిధిలోని సక్రు నాయక్ తండ ప్రాథమిక పాఠశాలను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల లోని తరగతి గదులు పాఠశాల ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని చూశారు. పాఠశాల లో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని విద్యార్థులకు నాణ్యమైన భోజనం త్రాగు నీటి సమస్య ఉందా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పక్కనే పశువుల పేడ ను అక్కడనే వేయడం ఎమ్మెల్యే చూసి విద్యారులకు ఇబ్బందిగా ఉంటుందని, తాండ పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి వీలైనంత త్వరగా పాఠశాల పరిధిలో శుభ్రం చేయాలని బాత్రూం లకు కావలసిన మరమ్మత్తులను చేయించాలని ఆదేశించారు. అలాగే పాఠశాలలో వంట చేసే వారికి కూడా వంటశాలను శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఉపాధ్యాయులను పంచాయతీ కార్యదర్శి తండ లోని విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామ ప్రజలను పిలిపించి పాఠశాల ఆవరణలో బట్టలను ఉతకడం గానీ పశువులను తీసుకొచ్చి నీటి ట్యాంకు వద్ద స్నానం చేయడం గానీ వాటికి నీటిని త్రాగించడం గాని చేయకుడదని కౌన్సిలింగ్ ఇవ్వాలని, వారికి అర్థమయ్యే విధంగా చెప్పాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యే నాగల్ గిద్ద మండల ఎంఈఓకు ఫోన్ చేసి తండాలో పాఠశాలను ఒకసారి వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే ఆ సమస్యను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పందరి రెడ్డి, సిద్ధారెడ్డి, మాజీ ఎంపీటీసీ పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో సామూహిక శాస్త్ర దీపోత్సవం



విశ్వంభర, భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గోదావరి నది వద్ద వేద పండితులు, అర్చకులు గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామస్తులు భక్తులు సేవా సమితి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆకాశదీపం వెలగించడం, దేవస్థానం అభిషేక మండపం వద్ద సామూహిక సహస్ర దీపోత్సవ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె దేవస్థానం నుండి ఉచితంగా ఇవ్వడం జరిగినది. పాల్గొన్న మహిళ భక్తులందరికీ దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, అక్షింతలు, గాజులు ప్రసాదంగా దేవస్థానం సిబ్బంది, అర్చక స్వాములు అందజేయడం జరిగినది. వివిధ రకాల టికెట్లపై మరియు ప్రసాదాల అమ్మకంపై రూ. 6,05,000ల ఆదాయం ఆలయానికి సమకూరింది.



ఐపీఎల్ వేలంలో

## భువనేశ్వర్ కుమార్‌కు రూ.10.75 కోట్లు, దీపక్ చాహర్‌కు 9.25 కోట్లు



**ముంబయి** : రెండో రోజు ఐపీఎల్ మెగా వేలంలో భారత పేసర్లు భారీ ధర పలికారు. సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ భారీ ధర పలికాడు. కనీస ధర రూ.2 కోట్లు కాగా.. ముంబయి, లఖ్‌నవూ పోటీపడ్డాయి. అనుహ్యంగా రేసులోకి వచ్చిన బెంగళూరు రూ.10.75 కోట్లకు భువీని దక్కించుకుంది. దీపక్ చాహర్ కూడా భారీ ధర పలికాడు. అతడి ధర రూ.2 కోట్లు కాగా.. ముంబయి, పంజాబ్ పోటీ పడ్డాయి. చివరకు రూ.9.25 కోట్లకు ముంబయి దక్కించుకుంది. మరో భారత పేసర్ ముకేశ్ కుమార్ అనుహ్య ధర పలికాడు. అతడి కనీస ధర రూ.2 కోట్లు కాగా.. చెన్నై, పంజాబ్ పోటీపడ్డాయి. చివరకు ఆర్‌టీఎమ్ కార్డు ఉపయోగించి దిల్లీ రూ. 8 కోట్లకు కొనుగోలు చేసింది. టీమ్‌ఇండియా ఫాస్ట్ బౌలర్ ఆకాశ్ దీప్ కూడా భారీ ధర దక్కించుకున్నాడు. పంజాబ్, లఖ్‌నవూ పోటీపడగా.. చివరకు రూ.8 కోట్లకు లఖ్‌నవూ సొంతం చేసుకుంది. సౌతాఫ్రికా పేస్ ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్ భారీ ధర పలికాడు. అతడి కనీస ధర రూ.1.25 కోట్లు కాగా.. పంజాబ్ కింగ్స్ రూ.7 కోట్లకు తీసుకుంది. తుషార్ దేశ్‌పాండేను రాజస్థాన్ రూ.6.50 కోట్లకు కొనుగోలు చేసింది. అతడి కనీస ధర రూ.కోటి. చెన్నై కూడా పోటీ పడినా.. రాజస్థాన్ సొంతం చేసుకుంది. భారత ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్య మంచి ధర దక్కించుకున్నాడు. అతడి కనీస ధర రూ.2 కోట్లు కాగా.. రూ.5.75 కోట్లకు బెంగళూరు కొనుగోలు చేసింది. అఫ్గానిస్థాన్ ఆఫ్ స్పిన్నర్ గజన్‌ఫర్ కనీస ధర రూ.75 లక్షలు కాగా.. ముంబయి ఇండియన్స్ రూ.4.80 కోట్లకు కొనుగోలు చేసింది. భారత ఆటగాడు నితీష్ రాణాను రూ.4.20 కోట్లకు రాజస్థాన్ తీసుకుంది. భారత స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను రూ.3.20 కోట్లకు గుజరాత్ సొంతం చేసుకుంది.

**వీళ్లకు షాక్..**

రెండో రోజు వేలంలో పలువురు భారత ఆటగాళ్లకు నిరాశే మిగిలింది. అజింక్య రహానె, పృథ్వీ షా, మయాంక్ అగర్వాల్, శార్దూల్ ఠాకూర్, కేఎస్ భరత్ అన్‌సోల్డ్‌గా మిగిలారు. వీరిని తీసుకోవడానికి ఏ ఫ్రాంఛైజీ ముందుకు రాలేదు. విదేశీ ఆటగాళ్లు కేన్ విలియమ్సన్, గ్లెన్ ఫిలిప్స్ ఆదిల్ రషీద్, కేశవ్ మహరాజ్, విజయ్‌కాంత్ వియస్కాంత్, అకీలా హోస్సేన్, ముజీబుర్ రెహ్మాన్,న డారిల్ మిచెల్‌ను తీసుకోవడానికి ఫ్రాంఛైజీలు ఆసక్తి చూపలేదు.

అదేవిధంగా భారత్‌కు చెందిన యువ ఆటగాడు నితీష్ రానాను రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ రూ.4.20 కోట్లకు కొనుగోలు చేసింది. మరో ఇండియన్ ప్లేయర్ వాషింగ్టన్ సుందర్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.3.20 కోట్లకు దక్కించుకుంది. సామ్ కరన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ జట్టు రూ.2.40 కోట్లకు కొన్నది. మరో స్టార్ ప్లేయర్ ఫాఫ్ డూప్లెసిస్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. యువ ఆటగాడు రోవ్‌మన్ పావెల్‌ను కేకేఆర్ టీమ్ రూ.1.50 కోట్లకు దక్కించుకుంది.

కేన్ మామగా ప్రసిద్ధి చెందిన కేన్ విలియమ్సన్‌ను వేలంలో ఎవరూ కొనుగోలు చేయలేదు. అదేవిధంగా భారత్‌కు చెందిన అజింక్య రహానే, మయాంక్ అగర్వాల్, పృథ్వీ షాలకు కూడా ఊహించని షాక్ తగిలింది. పది ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఏ ఒక్క ఫ్రాంచైజీ కూడా వారిని కొనేందుకు ముందుకు రాలేదు.

ప్రపంచంలోని అత్యుత్తమ ఫ్రాంచైజీ లీగ్ అయిన ఐపీఎల్‌లో ఆడేందుకు మొత్తం 1574 మంది క్రికెటర్లు పేర్లు నమోదు చేసుకున్నారు. తుది జాబితాలో 574 మందికి చోటు దక్కింది. చివరి నిమిషంలో ముగ్గురిని చేర్చారు. తొలిరోజు 84 మంది వేలానికి వచ్చారు. డేవిడ్ వార్నర్ అమ్ముడుపోకపోవడం తొలి రోజు వేలంలో ఆశ్చర్యకరమైన విషయంగా చెప్పుకోవచ్చు. రెండో రోజు కూడా మరిన్ని షాకింగ్ న్యూస్ వినాల్సి వస్తుందని విశ్లేషకులు అంటున్నారు.

# పెర్త్ టెస్టులో భారత్ విజయభేరి

- 295 పరుగుల భారీ తేడాతో ఆసీస్‌పై గెలుపు
- డబ్ల్యూటీసీ టేబుల్‌లో మళ్లీ అగ్రస్థానానికి టీమిండియా
- ఇది మాకు గొప్ప ఆరంభం.. : పెర్త్ టెస్టు విజయంపై బుమ్రా



పెర్త్ : బోర్డర్ గావస్కర్ ట్రోఫీలోభారత్ శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన మొదటి టెస్టును టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. దీంతో ఐదు టెస్టుల సిరీస్‌లో 10 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. భారత్ నిర్దేశించిన 534 పరుగుల లక్ష్య ఛేదనలో ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 238 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్‌పై టీమ్‌ఇండియా 295 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా 3, సిరాజ్ 3, వాషింగ్టన్ సుందర్ 2.. నితీశ్ రెడ్డి, హర్షిత్ రాణా చెరో వికెట్ పడగొట్టారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా నిలిచాడు. ఆసీస్ గడ్డపై భారత్‌కిదే అతిపెద్ద విజయం కావడం విశేషం.

చెలరేగిన భారత బౌలర్లు..

ఓవర్ నైట్ 12/3 స్కోరుతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్.. రెండో ఓవర్‌లోనే వికెట్‌ను కోల్పోయింది. 17 పరుగులకే నాలుగు వికెట్లను కోల్పోయిన ఆసీస్ ఇన్నింగ్స్ ముందుకుసాగడంలో ట్రావిస్ హెడ్ కీలకపాత్ర పోషించాడు. దూకుడుగా ఆడిన హెడ్ (89) స్టీవ్ స్మిత్ (17)తో కలిసి ఆరో వికెట్‌కు 82 పరుగులు జోడించాడు. ఇందులో ఎక్కువగా స్ట్రైకింగ్ హెడ్ తీసుకోవడం గమనార్హం. స్మిత్ ఔటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన మిచెల్ మార్ష్ (47) కూడా వేగంగా పరుగులు రాబట్టేందుకు ప్రయత్నించాడు. మార్ష్‌తో కలిసి ఏడో వికెట్‌కు 22 పరుగులు జోడించిన హెడ్‌ను బుమ్రా ఔట్ చేశాడు. ఆఫ్‌సైడ్ వేసిన షార్ప్ బంతిని అంచనా వేయడంలో విఫలమైన హెడ్ భారత వికెట్ కీపర్ పంత్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత మార్ష్ కాస్త దూకుడు పెంచాలని చూశాడు. కానీ, టెస్టు అరంగేట్రం చేసిన తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి బౌలింగ్‌లో బౌల్డ్ కావడంతో మార్ష్ పెవిలియన్‌బాట పట్టాడు. నితీశ్‌కు ఇదే తొలి అంతర్జాతీయ టెస్టు వికెట్. 182/7 స్కోరుతో పీకల్లోతు కష్టాల్లో ఉన్న ఆసీస్ ఇన్నింగ్స్‌ను అలెక్స్ కేరీ స్టార్క్ జోడీ నడిపించింది. వీరిద్దరూ ఎనిమిదో వికెట్‌కు 45 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. టీ విరామానికి ముందు సుందర్ బౌలింగ్‌లో స్టార్క్ (12) ఔటయ్యాడు. షార్ట్‌లెగ్ ఫీల్డర్ ధ్రువ్ జురెల్ అద్భుతమైన క్యాచ్ పట్టాడు. టీ బ్రేక్ తర్వాత రెండో బంతికే నాథన్ లైయన్ (2)ను సుందర్ బౌల్డ్ చేశాడు. భారత్‌కు చివరి వికెట్ దక్కడం కూడా కాస్త ఆలస్యమైంది. హేజిల్‌వుడ్ (4*)తో కలిసి కేరీ చివరివరకూ ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ, అలెక్స్ కేరీ (36)ను హర్షిత్ రాణా క్లీన్‌బౌల్డ్ చేశాడు.



స్కోరు వివరాలు:

భారత్: తొలి ఇన్నింగ్స్ 150 పరుగులకు ఆలౌట్. రెండో ఇన్నింగ్స్ 487/6 డిక్లేర్డ్

ఆస్ట్రేలియా: తొలి ఇన్నింగ్స్ 104 పరుగులకు ఆలౌట్. రెండో ఇన్నింగ్స్‌లో 238 రన్స్‌కు ఆలౌట్

WTC టేబుల్‌లో మళ్లీ అగ్రస్థానానికి భారత్..

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లలోనూ (WTC 202325) మళ్లీ అగ్రస్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్ ముందు వరకూ తొలి ప్లేస్‌లో ఉన్న ఆస్ట్రేలియా కిందికి పడిపోయింది. వచ్చే ఏడాది జూన్‌లో జరగబోయే WTC ఫైనల్‌లో భారత్ తలపడాలంటే ఈ సిరీస్‌ను కనీసం 40 తేడాతో దక్కించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ టేబుల్‌లో భారత్ 61.11 శాతం సాధించింది. ఇప్పటి వరకు 15 టెస్టులు ఆడిన టీమ్‌ఇండియా 9 మ్యాచుల్లో గెలిచింది. ఐదింట్లో ఓడిపోయింది. ఒకటి డ్రాగా ముగిసింది. మొత్తం 98 పాయింట్లు భారత్ ఖాతాలో ఉన్నాయి. ఇక రెండో స్థానంలో ఉన్న ఆసీస్ 57.69 శాతంతో కొనసాగుతోంది. మొత్తం 13 మ్యాచుల్లో 8 విజయాలు, నాలుగు ఓటములను చవిచూసింది. ఈ మ్యాచ్ ముందు వరకు ఆసీస్ (62.50 శాతం), భారత్ (58.33 శాతం) తొలి రెండు స్థానాల్లో ఉండేవి. ఇప్పుడు తారుమారు కావడం విశేషం. ఈ పట్టికలో శ్రీలంక (55.56), న్యూజిలాండ్ (54.55) దక్షిణాఫ్రికా (54.17) టాప్5లో ఉన్నాయి.



ఇది మాకు గొప్ప ఆరంభం.. : పెర్త్ టెస్టు విజయంపై బుమ్రా..

''ఇది మాకు సంతోషకరమైన ఆరంభం. తొలి ఇన్నింగ్స్‌లో ఒత్తిడికి గురయ్యాం. ఆ తర్వాత మేం స్పందించిన తీరు పట్ల గర్వంగా ఉంది. 2018లో ఇక్కడ ఆడాను. ఆ అనుభవం పనికొచ్చింది. మేం ఈ మ్యాచ్ కోసం బాగా సిద్ధమయ్యాం. ప్రతి ఒక్కరు వారి సామర్థ్యాలపై నమ్మకం ఉంచాలని చెబుతాను. అవకాశం వచ్చిన రోజు.. అనుభవం ముఖ్యమే అయినప్పటికీ, మీపైన మీకు నమ్మకముంటే ప్రత్యేకంగా ఏదైనా చేయొచ్చు. జైస్వాల్ తన టెస్టు కెరీర్‌ను అద్భుతంగా ప్రారంభించాడు. ఈ ఇన్నింగ్స్ అతడి కెరీర్‌లోనే ఉత్తమంగా నిలుస్తుంది. ఇక విరాట్ కోహ్లీ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నట్లు నాకు అనిపించలేదు'' అని బుమ్రా మ్యాచ్ అనంతరం పేర్కొన్నాడు.





# భారీ లాభాల్లో ముగిసిన సూచీలు

### మళ్లీ 80వేల పైకి సెన్సెక్స్

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, మహారాష్ట్రలో భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి భారీ విజయం సాధించిన నేపథ్యంలో సూచీలు వరుసగా రెండో రోజూ రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్‌అండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సెన్సెక్స్ మళ్లీ 80వేల ఎగువకు చేరింది. నిఫ్టీ 24,200 పాయింట్ల ఎగువన స్థిరపడింది.

సెన్సెక్స్ ఉదయం 80,193.47 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,117.11) లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 1300 పాయింట్లకు పైగా లాభపడి 80,473.08 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 992.74 పాయింట్ల లాభంతో 80,109.85 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 314.65 పాయింట్ల లాభంతో 24,221.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ కాస్త బలపడి 84.30కి చేరింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఎల్‌అండ్‌టీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2672 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

బీఎస్ఈ సెన్సెక్స్ సూచీలోకి జొమాటోను తీసుకొంటున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఇవాళ ఆ కంపెనీ షేరు రాణించింది. ఇంట్రాడేలో 7 శాతం మేర లాభపడిన ఆ షేరు.. చివరికి 3.29 శాతం లాభంతో రూ.272.90 వద్ద స్థిరపడింది. జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేరు 2.40 శాతం కుంగి 953.35 వద్ద ముగిసింది.



## టెలికాం కంపెనీలకు ట్రాయ్ ఆదేశాలు..

### వెబ్‌సైట్లో కవరేజీ మ్యాప్ ఉంచాల్సిందే!

**దిల్లీ:** నెట్‌వర్క్ బాగుంటుంది కదా అని ఫలానా టెలికాం కంపెనీ సిమ్ కార్డు తీసుకుంటాం. తీరా తీసుకున్నాక మనం నివసించే ప్రదేశంలో ఆ నెట్‌వర్కే సరిగా ఉండదు. ఒకవేళ మారుద్దామని అనిపించినా ఆ నెట్‌వర్క్ ఎలా ఉంటుందో అన్న భయంతో పాత సిమ్‌కార్డునే నెట్టుకొచ్చేస్తుంటారు కొందరు. ఇది ఏ ఒక్కరి సమస్యో కాదు.. చాలా మంది మొబైల్ వినియోగదారులు ఎదుర్కొనే ఇబ్బందుల్లో ఇదీ ఒకటి. ఈ క్రమంలోనే టెలికాం కంపెనీలకు ట్రాయ్ కీలక ఆదేశాలు జారీ చేసింది.

వైర్‌లెస్ టెలికాం ప్రొవైడర్లు జియో స్పేషియల్ కవరేజీ మ్యాప్స్‌ను తమ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని ట్రాయ్ సూచించింది. అంటే ఏయే ప్రాంతాల్లో తమ నెట్‌వర్క్ కవరేజీ అందుబాటులో ఉందో ఆయా మ్యాప్స్‌లో చూపించాల్సి ఉంటుంది. 2జీ, 3జీ, 4జీ, 5జీ సర్వీసులకు సంబంధించి కవరేజీ వివరాలు అందులో కనిపిస్తాయి. దీనివల్ల తమ ప్రదేశంలో ఏ నెట్‌వర్క్ లభిస్తుందో వినియోగదారుడు తెలుసుకోవడానికి వీలు పడుతుందని ట్రాయ్ పేర్కొంది. అంతేకాదు ఏ నెట్‌వర్క్‌ను ఎంచుకుంటే మెరుగైన కవరేజీ లభిస్తుందో వినియోగదారుడు తెలుసుకోగలడని తెలిపింది. టెలికాం ప్రొవైడర్లతో పలు అంశాలపై సంప్రదింపులు జరుపుతున్న ట్రాయ్.. ఈ అంశాన్నీ చర్చకు పెట్టింది. దీనిపై ఆయా కంపెనీలు సమర్పించిన నివేదికల ఆధారంగా ట్రాయ్ తుది మార్గదర్శకాలు జారీ చేయనుంది.



## హోమ్‌లోన్ వడ్డీపై 100% మినహాయింపు ఇవ్వాలి

### కేంద్రానికి క్రెడాయ్ వినతి

**దిల్లీ:** అందుబాటు, మధ్యస్థాయి కేటగిరీకి చెందిన గృహ రుణాలకు చెల్లించే వడ్డీపై ఆదాయపు పన్ను చట్టం కింద పూర్తి మినహాయింపు ఇవ్వాలని రియల్ ఎస్టేట్ సమాఖ్య క్రెడాయ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అప్పుడే రియల్ ఎస్టేట్ రంగ వృద్ధి సాధ్యపడుతుందని పేర్కొంది. సోమవారం 25వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకొన్న ఆ సంస్థ.. ఈ సందర్భంగా కేంద్రానికి పలు కీలక విజ్ఞప్తులు చేసింది. అందుబాటు ధరలో ఇళ్ల పరిమితిని సవరించి రూ.45 లక్షలు సవరించి రూ.7580 లక్షలకు చేర్చాలని కోంది.

ప్రస్తుతం రూ.45 లక్షల వరకు ఉన్న ఇళ్లపై మాత్రమే ఒక శాతం జీఎస్టీ వర్తిస్తోందని క్రెడాయ్ అధ్యక్షుడు బొమన్ ఇరానీ అన్నారు. రూ.45 లక్షల కంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్లపై 5 శాతం జీఎస్టీ వర్తిస్తోందని గుర్తు చేశారు. నిర్మాణ దశలో ఉన్న రూ.7580 లక్షల ధర కలిగిన ఇళ్లపై 1 శాతం మాత్రమే జీఎస్టీ వసూలు చేయాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా కోరారు. 2017లో చివరిసారిగా అందుబాటు గృహాల నిర్వచనాన్ని సవరించారని, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే నేడు అది రూ.7580 లక్షలు అవుతుందని చెప్పారు. నిర్వచనాన్ని మార్చి, జీఎస్టీని తగ్గించడం వల్ల ఎక్కువ మంది ఇళ్ల కొనుగోలుకు ముందుకొచ్చే అవకాశం ఉంటుందని ఇరానీ పేర్కొన్నారు. కేవలం కార్పెట్ ఏరియాను (మెట్రోలో 60 మీటర్లు, నాన్ మెట్రోలో 90 మీటర్లు) మాత్రమే పరిగణనలోకి తీసుకుని ధరల పరిమితిని ఎత్తివేయాలని మరో విజ్ఞప్తి చేసింది. ఐటీ చట్టం కింద రూ.2 లక్షల వరకు మాత్రమే హోమ్‌లోన్‌పై వడ్డీపై మినహాయింపు లభిస్తోందని, దీన్ని నూరు శాతానికి పెంచాలని కోరారు. కొన్ని ప్రభుత్వ అనుమతుల కోసం 1218 నెలల సమయం పడుతోందని, మరింత వేగంగా అనుమతులు లభించేలా చూడాలని కోరారు.



## బెడిసికొట్టిన ఆసీస్ ప్లాన్..!

**పెర్త్ :** మొదటి మ్యాచ్‌లోనే అతిథులను మానసికంగా భయపెట్టి.. సిరీస్‌పై ఆధిపత్యం చెలాయించాలన్న ఆసీస్ ప్లాన్ ఘోరంగా బెడిసికొట్టింది. ఫలితంగా సొంత గడ్డ పైనే మ్యాచ్‌ను కోల్పోయింది. గబ్బా తర్వాత ఆసీస్‌కు దుర్భేద్యమైన కోటలు ఏమైనా మిగిలిఉంటే వాటికి కూడా గండికొట్టాలని భారత్ కంకణం కట్టుకొన్నట్లు ఉంది. పెర్త్ నూతన మైదానమైన ఆప్టస్‌లో ఆతిథ్య జట్టుకు తొలిసారి ఓటమి రుచి చూపింది.

ఆ ఒక్కటి మర్చిపోయి పచ్చగడ్డి పెంచి..

సమకాలీన క్రికెట్‌లో ప్రత్యర్థుల నుంచి మ్యాచ్‌లను లాక్కొని భారత పక్షాన పడేయగల సత్తా ఉన్న బౌలర్ బుమ్రా . పొట్టి ప్రపంచకప్ ఫైనల్స్ క్రికెట్ ఫ్యాన్స్ దీనిని ప్రత్యక్షంగా వీక్షించారు. అతడు సిరాజ్‌తో కలిసి దాడి మొదలుపెడితే అగ్నికి వాయువు తోడైనట్లే. ఆసీస్ వ్యూహకర్తలు ఆ విషయం పూర్తిగా మర్చిపోయినట్లున్నారు.

ఈసారి ఎలాగైనా సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భావిస్తున్న ఆసీస్ యాజమాన్యం కొన్ని నెలల ముందునుంచే పెర్త్‌ను తొలి మ్యాచ్ కోసం సిద్ధం చేసుకొంది. ఇక్కడ కొత్త వేదికను 2018లో ప్రారంభించారు. దీనిని ఆప్టస్ మైదానంగా వ్యవహరిస్తారు. ఇక్కడ కూడా గబ్బా మాదిరిగా ఎండ అత్యంత తీవ్రంగా ఉండంతోపాటు.. వికెట్‌పై బంతి అనూహ్యంగా బౌన్స్ అవుతుంది. 2018 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు ఇక్కడ ఓటమి అనేది లేకుండా విజయాలను నమోదు చేసింది. పాక్, విండీస్, న్యూజిలాండ్, భారత్ కూడా ఓసారి ఇక్కడ ఓడిపోయాయి. ముఖ్యంగా 2023లో పాక్‌ను 360 పరుగుల తేడాతో ఓడించాక.. ఇది ఆసీస్ ఫేవరెట్ మైదానంగా మారిపోయింది. కానీ, ఈసారి సీన్ రివర్సైంది. ఈసారి తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రాసిరాజ్ ద్వయమే ఏకంగా 8 వికెట్లు పడగొట్టింది. ఆసీస్ మొత్తం వికెట్లు పేసర్ల ఖాతాలో పడ్డాయి. ఇక రెండో ఇన్నింగ్స్‌లో సుందర్ తీసిన రెండు వికెట్లు మినహా.. మిగిలినవి బుమ్రా, సిరాజ్, రాణా, నితిశ్ లే పడగొట్టి ఆతిథ్య జట్టు పతనాన్ని శాసించారు.

భారత బ్యాటర్లు కోలుకొన్నా..

ఈ మ్యాచ్‌లో తొలిరోజు ఆసీస్ ఆశించినట్లే విపరీతమైన సీమ్‌తో భారత బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బందిపడి 150కే ఆలౌటయ్యారు. కానీ, బుమ్రా ఫ్యాక్టర్ ఆస్ట్రేలియాను కూడా కోలుకోనీయలేదు. వారిని 104కే భారత బౌలర్లు చుట్టేశారు. పిచ్ తొలి రోజుతో పోలిస్తే రెండోరోజు పూర్తిగా భిన్నంగా మారిపోయింది. యశస్వీ, రాహుల్, కోహ్లీ, నితిశ్ విజృంభించడంతో.. ఇన్నింగ్స్ మధ్యలో డిక్లేర్ చేసి ప్రత్యర్థి ఎదుట 534 పరుగుల విజయలక్ష్యాన్ని విసిరింది.

ఆసీస్‌కు 500 భయానికి తోడు.. సహకరించని పిచ్..

ఆసీస్ స్వదేశంలో 500కు పైబడి టార్గెట్‌ను ఛేజ్ చేయడం ఇది ఆరోసారి. గత ఐదు ఇన్నింగ్స్‌ల్లో ఇంత టార్గెట్ ఉన్న ప్రతిసారీ ఆ జట్టు ఓటమిని మూట గట్టుకొంది. రెండుసార్లు మాత్రమే 300కు పైగా పరుగులు చేయగలిగింది. మిగిలిన సందర్భాల్లో అది 200 స్కోర్ కూడా సాధించలేదు. ఇక విదేశాల్లో కూడా కలుపుకొంటే.. మొత్తం 16 సార్లు 500+ స్కోర్‌ను ఛేజ్ చేయడానికి యత్నించి.. అన్నిసార్లు బోర్లా పడింది. అది ఆతిథ్య జట్టు బ్యాటర్లను మానసికంగా తీసింది. దీంతో వారి బ్యాటర్లు ఇది సాధించే లక్ష్యం కాదులే అన్నట్లు ఆడారు. ఆ జట్టు మొత్తం మీద హెడ్ (89) టాప్ స్కోరర్ అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.



## నేనిప్పుడు తెలంగాణ అల్లుడిని..

# అదితి నా దేవత : హీరో సిద్ధార్థ్

హైదరాబాద్: రాబోయే సంక్రాంతి తనకు చాలా ముఖ్యమని, 20 ఏళ్ల కిందట 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా'తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చానని సినీ నటుడు సిద్ధార్థ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా ఎన్.రాజశేఖర్ దర్శకత్వంలో రూపొందిన లవ్ డ్రామా 'మిస్ యు' . ఆషికా రంగనాథ్ కథానాయిక. నవంబరు 29న తమిళ, తెలుగు భాషల్లో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సోమవారం సిద్ధార్థ్ విలేకరులతో మాట్లాడారు. తాను ఇప్పుడు తెలంగాణ అల్లుడిగా ఇక్కడ నిలబడ్డానని అన్నారు. తన జీవితంలోకి అదితి రూపంలో దేవత వచ్చిందన్నారు. ఇప్పుడు తాను చాలా సంతోషంగా ఉన్నానని, 2024 ఏదైనా మంచి జరిగిందంటే అది తన పెళ్లి అని ఆనందం వ్యక్తం చేశారు."ఈ 20ఏళ్లు నాకు చాలా ఇచ్చింది. తెలుగు వాళ్లు ఎన్నో విషయాలను నాతో పంచుకుంటారు. ఇక్కడ సినిమాలు ఎందుకు చేయట్లేదని అడుగుతున్నారు? ఆ విషయం మీరు సినిమాలు తీసే వాళ్లను అడగాలి. అలాగే, లవ్ స్టోరీల్లో ఎందుకు నటించడం లేదంటున్నారు. చేస్తే 'బొమ్మరిల్లు', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' తరహాలో చేయాలి. గత పదేళ్లలో నిర్మాతగానూ మారా. వేర్వేరు జానర్స్‌లో సినిమాలు చేశా. స్టార్ అవడం నా డ్రీమ్ కాదు. నేను చనిపోతే 'అరె..! ఒక మంచి నటుడు లేడు' అనిపించుకోవాలి. ప్రేమ కథలు చేయొద్దని కఠిన నిర్ణయం తీసుకున్నా""చిన్నా' మూవీ నా జీవితాన్నే మార్చేసింది. ఎవరూ తీయని మూవీ తీసి, ప్రేక్షకులు ఆదరించేలా చేశాం. కలెక్షన్స్‌తో పాటు, అవార్డులు పొందాం. ఆ మూవీ ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మానసికంగా ఎంతో కష్టపడ్డా. దర్శకుడు రాజశేఖర్ 'మిస్ యు' కథ చెప్పినప్పుడు కొత్తగా అనిపించింది. ఈ కథలో నెగెటివిటీ, హింస, విలన్స్, అసూయ ఏవీ ఉండవు. ప్రపంచంలో నచ్చని అమ్మాయికి ఐ లవ్ యూ చెప్పడం ఈ మూవీ హైలైట్. వివాహం అయిన ఈ ఏడాది ప్రేమకథతో మీ ముందుకు వస్తున్నా. ఎన్ని ప్లాన్స్ వేసినా ఇంకొకటి జరుగుతుంది. 'లవ్ ఫెయిల్యూర్' మూవీ సమయంలో ఉన్న సిద్ధార్థ్ వేరు.. ఇప్పుడు కనిపిస్తున్న వ్యక్తి వేరు. ఆ మూవీ తర్వాత ప్రేమ కథలు చేయొద్దని అనుకున్నా. 12ఏళ్ల తర్వాత ఈ మూవీతో వస్తున్నా. ఈ మూవీ అందరికీ నచ్చితే కొత్త ప్రేమకథల ట్రెండ్ మళ్లీ మొదలవుతుంది" అని సిద్ధార్థ్ చెప్పుకొచ్చారు.

## రాపో 22తో టాలీవుడ్ ఎంట్రీ..

# వివేక్-మెర్విన్‌కు రామ్ టీం స్వాగతం





మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి తర్వాత డైరెక్టర్ పీ మహేశ్ బాబు టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. 22గా వస్తోన్న ఈ మూవీలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తాజాగా ఆసక్తికర వార్తను షేర్ చేసింది రామ్ టీం. ఈ సినిమాకు కోలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్లు వివేక్-మెర్విన్ టీఎఫ్ఐకు పరిచయం అవుతున్నారు.మీరు రాపో 22 కోసం సృష్టిస్తున్న మ్యాజిక్‌ను విన్న తర్వాత మా ప్రజలు మిమ్మల్ని రెండు చేతులతో సాదరంగా స్వాగతిస్తారని బలంగా విశ్వసిస్తున్నా. మీకు తెలుగు సినీ పరిశ్రమలో అందమైన కెరీర్ ఉంది..అంటూ వివేక్-మెర్విన్ మ్యూజిక్ ద్వయానికి టీంలోకి స్వాగతం పలికాడు. న్యూ సౌండ్ ఆఫ్ తెలుగు సినిమాకు స్వాగతం పలుకుతూ అంటూ షేర్ చేసిన ఈ వార్త సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది.వివేక్, మెర్విన్ తమిళంలో సూపర్ ఫేం సంపాదించగా.. మరి తెలుగు ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తారో చూడాలి. ఈ చిత్రాన్ని టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది.

# సినిమాలు ఆపేద్దామనుకున్నా: ఆమిర్‌ఖాన్



తాను నిర్మాతగా వ్యవహరించిన 'లాస్ట్ లేడీస్' ఆస్కార్ ప్రమోషన్స్‌లో బిజీగా పాల్గొంటున్నారు నటుడు ఆమిర్‌ఖాన్ . లాస్ ఏంజెల్స్‌లో జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకానొక సమయంలో కెరీర్‌కు ముగింపు పలకాలని నిర్ణయించుకున్నానని వెల్లడించారు. తన మాజీ భార్య కిరణ్ రావు సపోర్ట్ చేయడంతోనే తాను తిరిగి యాక్ట్ చేయగలుగుతున్నానని చెప్పారు. "కొవిడ్ లాక్‌డౌన్ కారణంగా అప్పట్లో కొన్ని నెలలపాటు వర్క్ లేదు. దానివల్ల కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడిపా. కెరీర్‌లో బిజీగా ఉండటం వల్ల ఇంతకాలం వారికి సరైన సమయాన్ని ఇవ్వలేకపోయానని అనిపించింది. నిజం చెప్పాలంటే అది నన్నెంతో బాధించింది. భావోద్వేగానికి కూడా గురయ్యా. దాంతో కెరీర్‌కు ముగింపు పలకాలని నిర్ణయించుకున్నా. అదే విషయాన్ని ఇంట్లో వాళ్లకు చెప్పా. నా నిర్ణయం పట్ల షాకయ్యారు. అలాంటి సమయంలో కిరణ్ రావు నాకెంతో సపోర్ట్‌గా నిలిచింది. నా ఆలోచనా విధానాన్ని మార్చింది. సినిమా లేకుండా నేను ఉండలేననే విషయాన్ని నాకు అర్థమయ్యేలా చెప్పింది. అలా తిరిగి సినిమాల్లో నటించడానికి సిద్ధమయ్యా" అని ఆమిర్ ఖాన్ చెప్పారు.

హీరోగా మారడానికంటే ముందు ఆమిర్ అసిస్టెంట్ దర్శకుడిగా వర్క్ చేశారు. 1988లో విడుదలైన 'ఖయామత్ సే ఖయామత్ తక్'తో ఆయన హీరోగా గుర్తింపు తెచ్చుకున్నారు. దాదాపు 30 ఏళ్లకు పైగా సినీ ప్రయాణంలో ఆయన ఎన్నో విభిన్నమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. 'అందాజ్ అప్నా అప్నా', 'ఇష్క్', 'రంగీలా', 'గులామ్', 'లగాన్', 'రంగ్ దే బసంతి', 'ఫనా', 'గజినీ', '3 ఇడియట్స్', 'పీకే', 'దంగల్' వంటి చిత్రాల్లో నటించారు. ఇటీవల ఆయన నటించిన చిత్రం 'లాల్ సింగ్ చడ్డా'. ఎన్నో అంచనాల మధ్య గతేడాది విడుదలైన ఈచిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. 2025 ఆస్కార్ పురస్కారాలకు మనదేశం నుంచి అధికారికంగా ఎంపికైన 'లాపతా లేడీస్'కు ఆమిర్ ఖాన్ నిర్మాతగా వ్యవహరించారు. కిరణ్ రావు దీనికి దర్శకత్వం వహించారు. 2001 కాలపు చిత్రకథ ఇది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు నవ వధువులు రైలు ప్రయాణంలో అనుకోకుండా తారుమారైన సంఘటన ఇతివృత్తంగా దీనిని తెరకెక్కించారు. నితాన్షి గోయల్, స్పర్శ్ శ్రీవాస్తవ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఆస్కార్ ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా పేరును 'లాస్ట్ లేడీస్'గా మార్చారు.



## ఆ బాధ నుంచి బయటకు వచ్చేందుకు

# చికిత్స తీసుకున్నా: అనన్యపాండే

ముంబయి: 'లైగర్' తో తెలుగువారికి సుపరిచితమైన బాలీవుడ్ నటి అనన్యపాండే . తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. కెరీర్ ఆరంభంలో తాను ఎంతో బాధపడ్డానని అన్నారు. ఆ బాధ నుంచి కోలుకునేందుకు చికిత్స తీసుకున్నానని చెప్పారు.తాను థెరపీ తీసుకున్నట్లు వస్తోన్న వార్తలపై స్పందిస్తూ.. "అవును. గతంలో చికిత్స తీసుకున్నా. అంతకు ముందులా ఇప్పుడు రెగ్యులర్‌గా తీసుకోవడం లేదు. కెరీర్ ఆరంభంలో ఎంతో నెగటివిటీ ఎదుర్కొన్నా. ఎన్నో విమర్శలు చూశా. వాటి వల్ల తీవ్రంగా బాధపడ్డా. భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోయేదాన్ని. ఆత్మవిశ్వాసం కోల్పోయి.. కుంగుబాటుకు లోనయ్యా. కొన్ని సందర్భాల్లో మనం సోషల్‌మీడియాలో వచ్చిన కామెంట్స్ చదువుతుంటాం. ఆ సమయంలో అవి మనల్ని పెద్దగా ప్రభావితం చేయవు. కానీ, కొంతకాలం తర్వాత అవే కామెంట్స్ మనకు గుర్తుకు వస్తుంటాయి. ఇబ్బంది పెడుతుంటాయి. నా విషయంలో అదే జరిగింది. అందుకే థెరపీ తీసుకున్నా. దానివల్ల నా ఆలోచనా విధానం మెరుగుపడింది" అని చెప్పారు.
కెరీర్ ఆరంభంలో ఎదురైన విమర్శల గురించి మాట్లాడుతూ.. "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2'తో పరిశ్రమలోకి అడుగుపెట్టా. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో నా గురించి ఏవేవో వార్తలు వస్తుండేవి. వాటిలో ఒకటి నన్నెంతో ఇబ్బందిపెట్టింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇన్‌స్టాలో ఒక ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసుకుని.. తను నాతో చదువుకున్నట్లు పోస్టులు పెట్టాడు. కాలేజ్, స్కూల్ గురించి నేను ఇంటర్వ్యూల్లో అబద్ధాలు చెబుతున్నానని అన్నాడు. ఆ పోస్టులు చూసి.. వీటిని ఎవరూ పట్టించుకోరనుకున్నా. కానీ వాటిని కూడా ప్రేక్షకులు చూస్తుంటారని ఆ తర్వాతే అర్థమైంది. ఇప్పుడున్న రోజుల్లో సోషల్‌మీడియాలో ఉండాలంటే భయమేస్తోంది. మనం ఏం మాట్లాడినా ప్రపంచానికి తెలిసిపోతుంది" అని పేర్కొన్నారు. అనన్య ప్రస్తుతం 'శంకర' అనే సినిమా కోసం వర్క్ చేస్తున్నారు.
థెరపీ గురించి ఇటీవల బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ కూడా స్పందించారు. థెరపీ కారణంగా తన కుమార్తె ఐరాతో బంధం మరింత బలపడిందన్నారు. థెరపిస్ట్‌ను కలవడానికి ఎవరూ ఇబ్బందిపడాల్సిన అవసరం లేదని చెప్పారు. "మనదేశంలో చాలామంది థెరపిస్ట్‌ను కలవడానికి వెనకడుగు వేస్తారు. దానికి కారణాలెన్నో ఉంటాయి. థెరపిస్ట్‌ను కలిశానని ఇతరులకు తెలిస్తే.. వారి మానసిక ఆరోగ్యం బాగాలేదని తెలిసిపోతుందని అందరూ ఆలోచిస్తారు. అలాంటివాటిని పక్కనపెట్టడం మంచిదని నా ఉద్దేశం" అని చెప్పారు.

## ఐశ్వర్యరాయ్‌తో విడాకులపై

# కీలక వ్యాఖ్యలు చేసిన అభిషేక్ బచ్చన్..!



మాజీ విశ్వసుందరి ఐశ్వర్యరాయ్, బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ జంట విడాకులు తీసుకోబోతున్నదంటూ ఇటీవల వార్తలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. అభిషేక్ నటి నిమ్రత్ కౌర్‌తో రిలేషన్‌లో ఉన్నాడని.. ఈ క్రమంలోనై ఐష్ నుంచి విడిపోనున్నట్లుగా బాలీవుడ్ కోడై కూస్తున్నది. ఈ క్రమంలోనే ఏ పార్టీకి హాజరైనా బచ్చన్ ఫ్యామిలీ కుటుంబంతో సహా హాజరవుతున్నా.. ఐశ్వర్య మాత్రం కూతురు ఆరాధ్యతో కలిసి వేరుగా హాజరవడం ఈ వార్తలకు మరింత ఆజ్యంపోసినట్లయ్యింది. అలాగే, ఆరాధ్య బర్త్ డే వేడుకలకు సైతం అభిషేక్ దూరంగా ఉండడం గమనార్హం. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఐశ్వర్య రాయ్‌తో విడాకులపై స్పందించాడు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడాడు.

### ఐశ్వర్యరాయ్‌కు థాంక్స్ చెప్పిన అభిషేక్ బచ్చన్

ఆదివారం రాత్రి షూట్ పూర్తి చేసుకుని చిత్రబృందంలోని 20 మంది సభ్యులు మినీ బస్సులో జడ్కల్ నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సమయంలోనే బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో దాదాపు ఆరుగురు జూనియర్ ఆర్టిస్టులు గాయపడ్డారు. దీనిపై సమాచారం అందుకున్న కొల్లూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. "జడ్కల్‌లోని మూడూరులో షూటింగ్ ముగించుకుని కొల్లూరుకు తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో దాదాపు 20 మంది బస్సులో ఉన్నారు" అని పోలీసు అధికారులు చెప్పారు. ఈ క్రమంలోనే షూట్ నిలిపివేసినట్లు కథనాలు ప్రచురితమయ్యాయి.ఐశ్వర్య తల్లిగా పలు బాధ్యతలు



హైదరాబాద్: నటుడు నాగచైతన్య త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. నటి శోభితా ధూళిపాళ్లను ఆయన పెళ్లాడనున్నారు. పెళ్లికి సంబంధించిన ఓ విషయంలో ఈ జంట నటి నయనతార ను ఫాలో అవుతున్నారని వార్తలు వస్తున్నాయి.హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్ వేదికగా డిసెంబర్ 4న చైతన్య - శోభిత వివాహం జరగనుంది. 300 మంది అతిథుల సమక్షంలో సింపుల్‌గా ఈ పెళ్లి చేయాలని కుటుంబసభ్యులు నిర్ణయించారు. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు ఉత్సాహంగా జరుగుతున్నాయని నాగార్జున తెలిపారు. ఇదిలా ఉండగా, తమ పెళ్లిని డాక్యుమెంటరీ రూపంలో ప్రేక్షకులకు అందించాలని కొత్త జంట భావించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు సన్నాహాలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీని స్ట్రీమింగ్ రైట్స్ సొంతం చేసుకునేందుకు

## నయనతార బాటలోనే నాగచైతన్య-శోభిత జోడీ..?

నెట్‌ఫ్లిక్స్‌తోపాటు ఓటీటీ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలుస్తోంది. నాగచైతన్య కెరీర్.. వ్యక్తిగత జీవితంలో ఎదురైన ఇబ్బందులు.. శోభితతో పరిచయం.. ప్రేమ, పెళ్లి గురించి ఇందులో చూపించనున్నారని సమాచారం. వైరల్‌గా మారిన ఈ కథనాలపై పలువురు నెటిజన్లు స్పందించారు. నయనతార బాటలోనే ఈ జంట కూడా అడుగులు వేస్తున్నారని అనుకుంటున్నారు. నయనతార కూడా తన పెళ్లి వీడియోను డాక్యుమెంటరీ రూపంలో విడుదల చేశారు. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్'గా సిద్ధమైన ఈ డాక్యుమెంటరీ ఫిల్మ్ నవంబర్ 18 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది.అన్నపూర్ణ స్టూడియోలోని తన తాతయ్య అక్కినేని నాగేశ్వరరావు విగ్రహం వద్ద తమ పెళ్లి జరగనుందని నాగచైతన్య ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. "మా పెళ్లి వేడుకల్లో ఆర్భాటాలకు తావులేదు. తాతగారి విగ్రహం ఎదురుగా మా పెళ్లి జరగనుంది. ఆయన ఆశీస్సులు మాపై ఎప్పుడూ ఉండాలనే ఉద్దేశంతో ఇరు కుటుంబాలు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాయి. శోభితతో కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు ఆశగా ఎదురుచూస్తున్నా. తను నన్ను బాగా అర్థం చేసుకుంది. నా జీవితంలో ఏర్పడిన శూన్యాన్ని తను పూడుస్తుందని నమ్ముతున్నా" అని అన్నారు.

# 'కాంతార చాప్టర్ 1' షూట్ నిలిపివేత..!



కన్నడ నటుడు రిషభ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' . ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ కర్ణాటకలో శరవేగంగా జరుగుతోన్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం సోమవారం షూట్ నిలిపివేసినట్లు తెలుస్తోంది. చిత్రబృందానికి ప్రమాదం జరగడంతోనే టీమ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దాదాపు రెండేళ్ల క్రితం విడుదలైన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషభ్ స్వీయ దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. 'కాంతార'కు ప్రీక్వెల్‌గా 'కాంతార: చాప్టర్ 1' రానుండడంతో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది సిద్ధమవుతోంది. హొంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ దీనిని నిర్మిస్తున్నారు. జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కదంబుల కాలంలో సాగే ఆసక్తికర కథాంశంతో ఇది ఉండనుంది. దీనికోసం రిషబ్ కలరిపయట్టు యుద్ధ విద్యలో గత కొన్నాళ్లుగా కఠిన శిక్షణ తీసుకుంటున్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ 2న దీనిని విడుదల చేయాలనుకుంటున్నామని ఇప్పటికే టీమ్ ప్రకటించింది.

# పుష్ప 2 ది రూల్ కిస్సిక్ సాంగ్‌లో శ్రీలీల డ్యాన్స్‌పై సమంత



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ - సుకుమార్ కాంబోలో వచ్చిన చిత్రం పుష్ప ది రైజ్. ఈ చిత్రంలో సమంత-అల్లు అర్జున్‌పై వచ్చే ఊ అంటావా సాంగ్‌కు ఏ రేంజ్‌లో బాక్సాఫీస్‌ను షేక్ చేసిందో తెలిసిందే. ఈ ఫ్రాంఛైజీలో అదే ట్రెండ్‌ను క్రియేట్ చేసేందుకు వస్తోంది పుష్ప 2 ది రూల్. సీక్వెల్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో అల్లు అర్జున్, శ్రీలీలపై వచ్చే స్పెషల్ నంబర్ కిస్సిక్ లిరికల్ సాంగ్‌ను లాంచ్ చేశారు.కాగా ఈ పాటపై సమంత సోషల్ మీడియాతో తన స్పందన తెలియజేసింది. ఈ పాటలో శ్రీలీల తన డ్యాన్స్‌తో స్టేజ్‌పై సెగలు పుట్టించింది. మూడు ఫైర్ ఎమోజీలు పెడుతూ.. చంపేశావ్.. అని కామెంట్ చేసింది. అంతేకాదు సైలెంట్‌గా ఉండండి.. పుష్ప 2 కోసం వెయిట్ చేయండి.. అని క్యాప్షన్ ఇచ్చింది.

# ఈ ఆర్ట్‌లో మాస్టరయితే, లీడర్‌గా మంచి స్థానంలో ఉంటారు: పూరి జగన్నాథ్

ఎప్పుడూ అన్నీ తెలిసినట్లు మాట్లాడవద్దని, అలా చేస్తే కొత్త విషయాలు తెలియకపోగా, ఎదుటి వ్యక్తి మిమ్మల్ని అహంకారి అనుకుంటాడని సినీ దర్శకుడు పూరి జగన్నాథ్ అన్నారు. 'పూరి మ్యూజింగ్స్' పేరుతో ఆయన వివిధ అంశాలపై తన అభిప్రాయాన్ని పంచుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా 'ప్లే ఫూలిష్' అనే దానిపై మాట్లాడారు."ఈ పోటీ ప్రపంచంలో సక్సెస్ కావడానికి చాలా మంది సైకాలజిస్ట్‌లు చెప్పే థీరి ప్లే ఫూలిష్. ప్రతి ఒక్కరికీ బిజినెస్, పని ప్రదేశంలో పోటీ ఉంటుంది. మీ సీనియర్స్.. అనుభవం ఉన్నవాళ్లు.. మీ కంటే మంచి విజయం సాధించిన వాళ్లతో జాగ్రత్తగా వ్యవహరించడమే ప్లే ఫూలిష్. అంటే దీనర్థం నిజంగా ఫూల్‌లా ఉండటం కాదు. వాళ్ల ముందు తక్కువ నాలెడ్జ్ ఉన్న వాడిలా కనిపించడం. ఈ స్ట్రాటజీ మీరు మరిన్ని కొత్త విషయాలు నేర్చుకోవడానికి ఉపయోగపడుతుంది. అవతలి వ్యక్తి చెప్పే మాటలు వినడం నేర్చుకుంటే మనం ఎంత వరకూ మాట్లాడాలి? ఎప్పుడు మాట్లాడాలి? అనే విషయాలు అర్థమవుతాయి. నీ పోటీదారులందనీ శత్రువుల్లా చూడటం మానేసి సీనియర్స్‌లా చూడాలి. వాళ్లతో స్నేహం చేయాలి. ఇద్దరూ ఒకే బిజినెస్ చేస్తున్నా, అవతలి వ్యక్తి కంటే నీకు తక్కువ తెలుసని అనుకోవాలి"
"జ్ఞానం ఉన్న వ్యక్తిలా నటించొద్దు. మీరు తక్కువ ప్రతిభావంతులుగా కనిపించినప్పుడు అవతలి వ్యక్తి మీపై పెద్దగా ఫోకస్ పెట్టడు. మీకు అన్ని విషయాలు తెలిసినా.. కొన్ని బేసిక్స్ చెప్పమని అడగండి. అప్పుడు అవతలి వ్యక్తి ఆనందంగా పంచుకుంటాడు. మీ వల్ల వాళ్లకు ఇబ్బంది కలగదని తెలిస్తే, ఒక్కోసారి వాళ్ల స్ట్రాటజీలు కూడా మీతో షేర్ చేసుకుంటారు. ఈ పోటీ ప్రపంచంలో చర్చలు జరపాలంటే నాలెడ్జ్ చాలా అవసరం.
నీ సీనియర్స్, పోటీదారుల నుంచి అది పొందితే అంతకుమించి కావాల్సింది ఏముంది?వాళ్ల నైపుణ్యాలు ఏంటో అర్థమవుతాయి. ఎవరైనా ఏదైనా చెబితే, నేర్చుకుంటాననేలా మీ డోర్స్ ఎప్పుడూ తెరిచి ఉండాలి. దీని వల్ల వాళ్లతో మంచి రిలేషన్ ఏర్పడుతుంది. నీకే అన్నీ తెలిసినట్లు మాట్లాడితే అవతలి వాడు ఏమీ పంచుకోడు. పైగా అహంకారిగా కనిపిస్తావు. అందరితో శత్రుత్వం ఎందుకు? మీరు ఏదైనా అనుకుంటే అందులో సూచనలు చేయమని అడుగుతూ ఉంటే మంచిది. వాళ్లు మీ జీవితంలో సపోర్టింగ్ పర్సన్ అవుతారు. సోక్రటీస్ ఒకమాట చెప్పాడు. 'నాకు తెలిసింది ఏంటంటే.. ఏమీ తెలియదని'. మనం కూడా అదే ఫాలో అవ్వాలి. ఎప్పుడూ బిగినర్స్ మైండ్ సెట్‌లో ఉండాలి. అబ్రహాం లింకన్ ఇలాగే ఉండేవాడట.



ఎదుటి వాడి జ్ఞానాన్ని తక్కువ అంచనా వేయొద్దు. మీకు ఎన్నో స్ట్రాటజీలు అర్థమవుతాయి. ప్లే ఫూలిష్ పవర్‌ఫుల్. ఈ ఆర్ట్‌లో మాస్టర్ అయితే, ఒక లీడర్‌గా మంచి స్థానంలో ఉంటారు" అని పూరి జగన్నాథ్ చెప్పుకొచ్చారు.

రిపోర్టర్స్ కావలెను V3 NEWS విశ్వంభర తెలుగు దినపత్రిక
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108